14-11Pg1exHMNWJQE.qxd:14-11Pg1exHMNWJQE.qxd 1/1/02 7:29 AM Page 1

సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 286 పేజీలు: 14 వెల: 6.50

జమ్ము కాశ్మీర్‌లో 119మంది విదేశీ ఉగ్రవాదులు

మస్క్, వివేక్ రామస్వామికి ట్రంప్ ప్రత్యేక బాధ్యతలు

5లో

# ఇక 3 నదుల అనుసంధానం



బుధవారం జలవనరులపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

## గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంపై భారీ కసరత్తు

## ప్రతి ఎకరాకు నీరు అందించడానికే ఈ భగీరథ ప్రయత్నం: సిఎం చంద్రబాబు

## ఆర్థిక సమస్యలు, సవాళ్లు ఉన్నా ప్రాజెక్టుపై ముందుకు వెళ్తామన్న సిఎం

### వివిధ ప్రతిపాదనలు సిఎంకు వివరించిన అధికారులు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్రంలో కొత్త సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅన్నారు. నదుల అనుసంధానం ద్వారా.. వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటితో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చని సిఎం అభిప్రాయ పడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పట్టిసీమ ద్వారా గోదావరికృష్ణా నదుల అను సంధానం పూర్తిచేసి లక్షల ఎకరాల సాగునీటి అవసరాలు తీర్చామని సిఎం అన్నారు. ఇప్పుడు దానికి కొనసాగింపుగా నదుల అనుసంధాన ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సిఎం చెప్పారు. ఇందులో భాగంగానే గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధానంపై దృష్టిపెట్టినట్లు సిఎం తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే గోదావరి జలాలను రాయలసీమకు తీసుకువెళ్లేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని.. ఇప్పుడు ఆ ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని ముందుకు తీసుకువెళ్లడంలో భాగంగా సిఎం సూచనల మేరకు ఇరిగేషన్ అధికారులు గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధానంపై వివిధ ప్రతిపాదనలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు.

గోదావరినీటిని పోలవరంనుంచి కృష్ణానదికి, అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, అక్కడి నుంచి బనకచర్లకు తరలించే ప్రాజెక్టు ప్రతిపాదనలపై చర్చించారు. రెండో ప్రతిపాదన కింద.... పోలవరంనుంచి కృష్ణానదికి,అక్కడి నుంచి >>2

# ఇళ్లు కూల్చేస్తే జీతాలనుంచి వసూలు



## బుల్‌డోజర్ చర్యలపై 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** దేశవ్యాప్తంగా బుల్డోజర్లతో ఇళ్లకూల్చివేతలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ప్రకటించింది. నిందితుల ఇళ్లను కూల్చే అధికారం సరికాదని వ్యాఖ్యానించింది. అలాగే వారి ఇళ్లను కూల్చే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టంచేసింది. కూల్చివేతలకు మతంతో సంబంధం ఉండకూడదని వివరించింది. దేశవ్యాప్తంగా బుల్డోజర్ చర్యలకు మార్గదర్శకాలు కూడా జారీచేసింది. యూపీ సహా పలు ప్రాంతాల్లో బుల్డోజర్ల కూల్చివేతల విషయంలో పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో విచారణజరిగింది. ధర్మాసనం న్యాయమూర్తులు విచారణలో అధికారులు జడ్జిలు కాదని, సరైన విధానం పాటించకుండా ఇళ్లకూల్చడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. దోషిగా శిక్షపడిన వ్యక్తిని ఇంటిని ఉన్నపళంగా కూల్చి వేయడం సరికాదని విచారణకు ముందే శిక్షలు విధించవద్దని, మున్సిపల్ చట్టాలుకూడా రాజ్యాంగానికి లోబడి ఉండాలని, ఇళ్లను కూల్చడం రాజ్యాంగ విరుద్ధమని ఇల్లుకూల్చివేత నోటీసులను సవాల్‌చేసేందుకు సరిపోయేంత సమయం ప్రజలకు ఇవ్వాల్సిందేనని స్పష్టంచేసింది. అలాగే మహిళలు, చిన్నారులను నిరాశ్రయులను చేయడం మంచిదికాదన్నారు. కూల్చివేతలకు ముందస్తు నోటీసులు 15 రోజుల ముందే ఇవ్వాలని, నోటీసులు విధిగా రిజిస్టరుపోస్టుద్వారా పంపించాలని, నోటీసులను ఆ ఇంటిపై అతికించాలని, నోటీసులను మూడు నెలల్లోపు డిజిటల్‌పోర్టల్‌లో ఉంచాలని, కూల్చివేతలు తప్పనిసరి అయితే అందుకు తగిన కారణాలు చెప్పాలి. మొత్తం కూలుస్తారా కొంతభాగం కూలుస్తారా అన్నది వివరించాలని న్యాయమూర్తులుచెప్పారు. అప్పీలుకు 15రోజులు సమయం >>2

# యురేనియం తవ్వకాలు ఆపేయండి: ముఖ్యమంత్రి

**విజయవాడ నవంబరు13 ప్రభాతవార్త ప్రతినిధి:** యురేనియం తవ్వకాలను అడ్డుకుంటామని, అందుకు అనుమతి లేదని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. కర్నూలు జిల్లా దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల అటవీ ప్రాంతంలో యురేనియం లభ్యత పరిశోధనల కోసం బోర్లు వేసే ప్రతిపాదనను నిలిపివేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారు. ఈ తవ్వకాలను వ్యతిరేకిస్తూ కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్న సమీప గ్రామాల ప్రజలకు ఉపశమనం లభించినట్లైంది. 2023 జూన్‌లో వైకాపా ప్రభుత్వ హయాంలోనే బోర్ల తవ్వకాల కోసం స్టేజ్-1 అనుమతులు మంజూరయ్యాయి. కప్పట్రాళ్ల అటవీ ప్రాంతంలో యురేనియం ఉందా, లేదా అన్నది నిర్ధారించడానికి గత ప్రభుత్వ హయాంలోనే కొన్నిచోట్ల తవ్వకాలు జరిపారు. నమూనాలు పరీక్షించగా , యురేనియం నిక్షేపాలున్నట్లు తేలింది. మరింత లోతైన పరిశోధన కోసం అటవీ ప్రాంతంలోని 468.25 హెక్టార్లలో 68 బోర్ హోల్స్ వేసి మట్టి నమూనాలను తీసి విశ్లేషించాలని కేంద్ర ప్రభుత్వ ఆటమిక్ మినరల్స్ డైరక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ నిర్ణయించింది. వారి తదుపరి కార్యాచరణను ఏఎండీ ఇటీవల విడుదల చేసింది. దీనిపై స్థానికుల్లో నిరసన వ్యక్తమైంది.. ఈ విషయాన్ని మంత్రి టీజీ భరత్ పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి వివరించారు.

సిఎం కప్పట్రాళ్లలో భవిష్యత్తులోనూ యురేనియం తవ్వకాలకు అనుమతులు ఇవ్వకూడదని ప్రకటించారు. వాస్తవానికి ఎఎండి కోరిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్టేజ్-2 అనుమతులు ఇవ్వాల్సి ఉండగా, తాజా నిర్ణయంతో తదుపరి తవ్వకాలకు ఆగిపోయినట్లయింది. బోర్‌హోల్స్ వేయడం నిలిచిపోనుంది. ఈ మేరకు కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మంగళవారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని కోరారు.

## చట్ట సభల గౌరవానికి ఎలాంటి భంగం కలిగించవద్దు: సిఎం చంద్రబాబు

2లో

# విశాఖకు రెండు దశల్లో 'మెట్రో'

## కేంద్రం నుంచి అనుమతి రాగానే ముందుకు : మంత్రి నారాయణ



**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు సంబంధించి సమగ్ర రవాణా ప్రణాళిక (సిఎంపి) సిద్ధం చేసినట్లు పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు...ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు.

కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్‌పై ముందుకెళ్తామన్నారు..అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నంకు చెందిన టిడిపి ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పిజివిఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణ బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు..

2014 విభజన చట్టంలోని 13వ షెడ్యూల్ ఐటం 12 ప్రకారం విజయవాడ,విశాఖకు మెట్రో రైలుపై ఫీజిబులిటీ రిపోర్ట్ ఇవ్వాలని పొందుపరిచారు.దీని ప్రకారం 2014లో డిపిఆర్ సిద్ధం చేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు నాటి టిడిపి ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఆ తర్వాత 2015లోనే డీఎంఆర్సీ ఏపీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. విశాఖపట్నంకు సంబంధించి 42.5 కిమీల నెట్ వర్క్‌తో మూడు కారిడార్లతో మీడియం మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చారు.2019 ఏప్రిల్‌లో టెండర్లు పిలవగా కొన్ని కంపెనీలు బిడ్లు కూడా దాఖలు చేసాయి.

అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసి ఉంటే విశాఖపట్నంతో పాటు విజయవాడకు మెట్రో రైలు వచ్చి ఉండేది..కానీ విశాఖపట్నంలో భోగాపురం వరకూ పొడిగింపు సాకుతో ప్రాజెక్ట్‌ను పెండింగ్‌లో పెట్టేసారని మంత్రి నారాయణ తెలిపారు.తిరిగి 2020 మార్చి 19 వ తేదీన గుర్గాంకు చెందిన వీఎంటీసీ అనే కంపెనీకి విశాఖ మెట్రో డిపిఆర్ బాధ్యతలు అప్పగించగా.. మొత్తం 76.9కిమీతో 14,300 కోట్ల ఖర్చుతో నాలుగు కారిడార్లలో ఏర్పాటుకు డిపిఆర్ ఇచ్చిందన్నారు...2021 ఏప్రిల్ లోనే డిపిఆర్ ఇచ్చినప్పటికీ 2023 డిసెంబర్ 15వ తేదీ వరకూ వైసీపీ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేద న్నారు నారాయణ.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలకత్తా మెట్రో రైల్ తరహాలో వందశాతం కేంద్రప్రభుత్వం భరించేలా రైల్వే శాఖకు అప్పగించేలా కేంద్రం ముందు ప్రతిపాదన ఉంచామన్నారు. దీనికి సంబంధించి స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రికి లేఖ ఇవ్వడంతో పాటు సిఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీకి లేఖ రాసారని చెప్పారు.

రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చామన్నారు.మొదటి దశలో 46.23 కిమీ మేర మూడు కారిడార్లలో నిర్మాణం చేస్తామన్నారు..మొదటి కారిడార్‌ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ 34.4 కిమీ మేర రెండో కారిడార్ లో గురుద్వార నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకూ 5.07 కిమీ మేర మూడో కారిడార్‌లో తాటిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకూ 6.75 కిమీ మేర ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. మొత్తంగా 46.23 కిమీ మేర 42 స్టేషన్లతో నిర్మించే ప్రాజెక్ట్ కు 11,498 కోట్లు ఖర్చవుతుందని అంచానా వేసామన్నారు.ఇక రెండో దశలో కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ వరకూ 30.67 కిమీ మేర 12 స్టేషన్లతో మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు మంత్రి నారాయణ.

అయితే విశాఖ మెట్రో కారిడార్ వెళ్లే మార్గంలో ఎక్కువ క్రాసింగ్స్ వస్తున్న అంశాన్ని కూటమి నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారన్నారు మంత్రి. ప్రతి క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా కార్ షెడ్, ఎండాడ, హనుమంతుని వాక, మద్దిలపాలెం, విప్రో జంక్షన్, గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, గాజువాక, స్టీల్ ప్లాంట్ జంక్షన్‌ల వద్ద టూ లెవల్ మెట్రో, ఫ్లై ఓవర్‌లు నిర్మించే ప్రతిపాదన కూడా చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక అరాచకత్వం

### • తూర్పారబట్టిన 'కాగ్' నివేదిక • అన్ని రంగాల్లో తప్పుల తడకలే..

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కాగ్( కంప్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా) నివేదిక గత ప్రభుత్వ హయంలోను ఆర్థిక అరాచకత్వం జరిగినట్లు స్పష్టీకరించింది 2023-24 ఆర్థిక సంవత్సరానికి కాగ్ సమర్పించిన నివేదికను కూటమి ప్రభుత్వం శాసనసభ ముందు ఉంచింది. 2023- 24లో రూపాయిలో 52 పైసలు పన్ను వసూళ్ల ద్వారా వచ్చాయని తెలిపింది. రూపాయిలో 30 పైసలు రుణాల ద్వారా తెచ్చారని వెల్లడించింది. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా 14 పైసలు, రుణాల రికవరీ ద్వారా పైసా ఆర్జించారని కాగ్ తెలిపింది. గత ప్రభుత్వంలో రూపాయిలో 15 పైసలు జీతాలకు వెచ్చించారని స్పష్టం చేసింది. డిబిటిలకు 13 పైసలు, వడ్డీలకు 12 పైసలు చెల్లించారని వివరించింది.

గత జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు రూపాయిలో కేవలం 9 పైసలే చెల్లించిందని నివేదికలో కాగ్ పేర్కొంది. మూలధన వ్యయంగా 9 పైసలే ఖర్చు చేశారని వెల్లడించింది. ప్రధానమైన పనులకు 9 పైసలే వెచ్చించారని పేర్కొంది. చెల్లించిన అప్పులు రూపాయిలో 7 పైసలే ఉందని నివేదికలో స్పష్టం చేసింది. 2023-24లో రాష్ట్ర సొంత పన్ను ఆదాయం రూ.922 కోట్లుగా ఉందన్న కాగ్ బడ్జెట్ అనుమతి కంటే ఇంధన శాఖకు రూ.217 కోట్లు ఎక్కువ ఖర్చు చేశారని తెలిపింది. అసెంబ్లీ అనుమతి లేకుండా విద్యాశాఖలో రూ.249 కోట్లు అదనంగా ఖర్చు చేశారని స్పష్టం చేసింది.

**సరస్వతి ఇండస్ట్రీస్ భూముల్లో అసైన్డ్ ల్యాండ్ నోటీసులు జారీ**

2023 ఏప్రిల్‌లో రిజర్వ్ బ్యాంక్ ఇండియా వద్ద రాష్ట్ర నిల్వ రూ.19 కోట్లు లోటు ఉందన్న కాగ్ 2024 మార్చిలో అది రూ.33 కోట్లు లోటుగా ఉందని వివరించింది.

ఏడాది చివరికి పెట్టుబడుల ఖాతాలో అసలు నగదు నిల్వ లేదని స్పష్టం చేసింది. 2023-24లో ప్రభుత్వ అప్పులు రూ.4,86,151 కోట్లుగా ఉన్నాయని కాగ్ పేర్కొంది. ప్రభుత్వ అప్పులు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 34 శాతంగా ఉన్నాయని వెల్లడించింది. 202324లో రూ.2,23,004 కోట్ల మేర ప్రభుత్వ గ్యారెంటీలు ఇచ్చారని తెలిపింది. రూ.69,626 కోట్లు కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి పీడీ ఖాతాలకు బదిలీ చేశారని కాగ్ వివరించింది. ట్రెజరీ బిల్లుల ద్వారా >>2



బుధవారం శ్రీకాళహస్తి ప్రాంతంలో జోరుగా కురుస్తున్న వాన

# తూర్పున మళ్లీ వర్షాలు

## బంగాళాఖాతంలో అల్ప పీడనం

**శ్రీకాళహస్తి, నవంబరు 13 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో వర్షాలు ముంచెత్తుతాయనే వార్తలతో ప్రజలు అధికారులు అప్రమత్తమయ్యారు. రెండు రోజుల నుంచి ఆకాశం మేఘావృతమైంది. వాతావరణం చల్ల బడింది.కానీ వర్షం చినుకులకే పరిమితమైంది. తూర్పు మండలాల్లో ఈశాన్య రుతుపవనాలతో సమృద్ధిగా వర్షాలు కురవటం ఆనవాయితీ. అన్నదాతలు ముందు జాగ్రత్తగా ఈ ఏడాది ఈ ప్రాంతాల్లో రైతాంగం నార్లు పోసుకొని నాట్లకు సిద్ధమయ్యారు. నెల నుంచి నాట్లు వేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈశాన్య రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. కానీ నవంబర్‌లో సగం రోజులు గడిచినా అన్నదాతలు ఆశించిన వర్షాలు కురవ లేదు.కానీ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో కురుస్తున్న వర్షాలతో తూర్పు రైతాంగం పులికించింది.

**తూర్పున చెరువుల సంఖ్య అత్యధికమే:** చిత్తూరుజిల్లాలో తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరిలలో అత్యధికంగా పంటలు పండిస్తారు. ఈ నేపధ్యంలో రబీ సీజన్‌ను పంటలపై ముందు జాగ్రత్తగా రైతులు >>2

# బడ్జెట్ అంతా అబద్ధాల పుట్ట -మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి :** చంద్రబాబుప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అబద్దాల పుట్టని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.బడ్జెట్‌కు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారంటూ ఆయన ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోందన్నారు.జగన్ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇది ప్రజలు మెచ్చే బడ్జెట్ కాదు.. ఇది వంచన బడ్జెట్. సూపర్ సిక్స్ హామీలకు నిధులు కేటాయింపులు లేవు. ఆద్యంతం అబద్ధాలు.. అవాస్తవాలు.. వక్రీకరణల సమాహారమే ఈ బడ్జెట్. ఎంతో గొప్ప బడ్జెట్ అని చెబుతున్న లను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాం. దమ్ముంటే వీటికి సమాధానం చెప్పండి?2024-25 వార్షిక బడ్జెట్ రూ.2,94,427 కోట్లు కాగా, గత ఏడాది >>2

# అల్లంతదూరంలోనే 'గోవిందుడు'!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు లక్షమంది వరకు తిరుమలకు చేరుకుంటున్న భక్తులు ఉన్న పరిస్థితుల్లో సరాసరి 80వేలమందికి మాత్రమే ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేయించ గలుగుతున్నారు. అదీ ఆలయంలోపల జయవిజయుల వరకే (మహాలఘు దర్శనం)భక్తులను పరిమితం చేసి అల్లంతదూరం నుండే ఇష్టదైవం తిరుమలేశుని దివ్య మంగళరూపాన్ని భక్తులు దర్శించుకోవాల్సి వస్తోంది. ఇక్కడా సామాన్యభక్తులను అటు టిటిడి సిబ్బంది ఇటు శ్రీవారిసేవకులు చేయిపట్టి లాగేస్తుండటం మరీ అసంతృప్తి కలిగిస్తోంది.

ఆలయంలోపల దర్శన విధానాలను, భక్తులను అనుమతినిస్తున్న తీరును స్వామివారి ప్రియభక్తుడు, ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు (బిఆర్ నాయుడు) అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. అంతేగాక గతంలో సామాన్యభక్తుడిగా తిరుమలకు వచ్చి అధికరద్దీ సమయంలో అఖిలాండం వద్దే కొబ్బరి కాయ కొట్టి ఆలయానికి ఎదురుగా 'దణ్ణం'పెట్టుకుని వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ నేపధ్యంలో ప్రతిరోజూ తిరుమలకు వస్తున్న అశేష సంఖ్య భక్తులకు వీలైనంత వరకు సంతోషకరమైన స్వామివారి దర్శనం చేయించాలనేది ప్రస్తుత ధర్మకర్తలమండలి ఆలోచన. సామాన్యభక్తులకు తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేయించడం, సౌకర్యాలు మెరుగుపరచడం వంటివాటికి ప్రాధాన్యతనిచ్చే దిశగా ఛైర్మన్ నాయుడు ఆలోచనతో ముందుకు సాగనున్నారు. ఇదే విషయంగా ప్రమాణస్వీకారం చేసిన తొలిరోజే (బుధవారం) టిటిడి ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించడం ఆయనకు భక్తుల పట్ల ఉన్న గౌరవం వెల్లడిస్తుంది. భక్తులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు నిర్దేశం చేయడం విశేషం. తొలిధర్మకర్తల మండలి సమావేశంలోనే కీలకమైన నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. దేవదేవుడు తిరుమలేశుని ఆలయ ప్రతిష్టను, పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడటంపై తొలి ప్రాధాన్యతగా >>2



**ఆలయంలో జయవిజయుల వరకే సామాన్యుడికి దర్శనం పరిమితం!**

**మార్పులకు శ్రీకారంపై కొత్త ఛైర్మన్ దృష్టి**

# ప్రశాంతంగా జార్ఖండ్ తొలివిడత

## బెంగాల్ 'ఉప' పోలింగ్ హింసాత్మకం

## కేరళలోని వయనాడ్‌లో 64.2% పోలింగ్

**రాంచి, నవంబరు 13:** జార్ఖండ్‌లోని 43స్థానాలకు జరిగిన మొదటి విడత ఎన్నికల్లో రికార్డుస్థాయి పోలింగ్ నమోదయింది. సాయంత్రం ఐదుగంటల సమయానికి తొలివిడత పోలింగ్‌జరిగిన స్థానాల్లో 64.86 శాతం పోలింగ్ నమోదయినట్లు ఎన్నికల అదికారులు ప్రకటించారు. మధ్యాహ్నం ఒంటింగట సమయానికే 46.25 శాతం నమోదయిన తర్వాత ఒంటిగంట సమయం తర్వాత క్రమేపీ ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు రాసాగారు. కుంతి జిల్లాలో అత్యధికంగా ఉదయం 11 గంటలకే 34.12శాతం గుమ్లా జిల్లాలో 33.86శాతం, లోహార్‌డాగాలో 33.18 శాతం సిమ్‌డేగాలో 33.18శాతం చొప్పున నమోదయ్యాయి. 43 నియోజకవర్గాల్లో 17 అన్‌రిజర్వుడు, 20 ఎస్టీ, ఆరు ఎస్సీ నియోజకవర్గాలు ఉండగా మిగిలిన 38 స్థానాలకు 20వ తేదీ ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 31 సమస్యాత్మక నియోజకవర్గాల్లో భద్రతా ఏర్పాట్లు >>2



బుధవారం బీహార్‌లోని దర్భంగాలో ఓ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోదీ

# తూర్పున మళ్లీ వర్షాలు

>> నార్లు పోసుకొని నాట్లుకు సిద్ధంగా ఉన్నారు. ఇక్కడ అక్టోబర్ నవంబర్, డిసెంబర్ మాసాల్లో వర్షాలు అత్యధికంగా కురుస్తాయి.. ఈ ప్రాంతంలో వ్యవసాయం చెరువుల మీద ఆధారపడి సాగేది. ఇటీవల కాలంలో తెలుగుగంగ పథకం వచ్చినా నీటిని చెరువులకు నింపి అక్కడ నుంచి వ్యవసాయం సాగిస్తున్నారు. సాధారణంగా ఈ ప్రాంతాల్లో 32వేల హెక్టార్లలో పంటలు పండిస్తారు. రబీసీజన్‌లో అత్యధికంగా వరిని పండిస్తారు. కొందరు స్వల్పకాలిక రకాల్ని, మరి కొందరు దీర్ఘకాలిక రకాల్ని పండించడం ఆనవాయితీ. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు నిండే పరిస్థితి ఉంది.

**విత్తు, విత్తనం కోసం పరుగులు:**

తూర్పు మండలాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వాణిజ్యపంటలపై దృష్టిసారించిన రైతులు చెరకు సాగుపై పడ్డారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోఏర్పాటు చేసిన ప్రైవేటు ఫ్యాక్టరీని మూసివేశారు.దాంతో రైతులు నేటికీ ఆర్థికంగా కోలుకోలేని స్థితి పోటు చేసుకుంది. దాంతో బ్యాంకర్లు కూడా రుణాలు ఇవ్వటానికి ముందుకు రావటం లేదు. బ్యాంకులు ప్రభుత్వ పథకాలపై చూపుతున్న శ్రద్ధ రైతాంగంపై చూపటం లేదు. ఇక ఇక్కడ ఖరీఫ్‌లో పండించిన పంటలు నెల్లూరు రకాల వరికి ధరలు పలకలేదు. ఇక సాగుచేయటానికి నాణ్యమైన విత్తనాల ప్రశ్నార్థకంగా మారింది.ఇక్కడ వాతావరణానికి తగ్గ విత్తనాలు దొరకటం లేదు. ఏ రకాలు పండించాలో తెలియని స్థితి పోటు చేసుకుంది.దాంతో రైతులు మంచి రకం విత్తనాల కోసం పరుగులు తీస్తున్నారు. నవంబర్ మాసంలో రుతుపవనాల ద్వారానే 332 మి.మీల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. గత ఏడాది కూడా నవంబర్ మాసంలో తగినంత వర్షం కురవలేదు.కాని డిసెంబర్ మొదటివారంలో కుంభవృష్టితో చెరువులు నిండాయి. వ్యవసాయం సాగింది.

## చట్ట సభల గౌరవానికి ఎలాంటి భంగం కలిగించవద్దు: సీఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు13 ప్రభాతవార్త ప్రతినిధి:** చట్ట సభల ప్రాధాన్యతకు ,గౌరవానికి ఎటువంటి భంగం కలిగించవద్దని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.అసెంబ్లీ నిర్వహణలో ఛీఫ్ విప్, విప్‌లు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఉభయ సభల్లోను విప్‌లు ప్రభుత్వ విధానాలపై ఎంఎల్ఎలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ప్రజా ప్రతినిధి విధిగా శాసనసభకు హాజరయ్యే విషయంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విప్ జారీ అంశంలోను,ఎందుకు విప్‌కు అనుగుణంగా శాసనసభ్యులు, మండలి వ్యవహరించాలనే అంశంపై అవగాహన అవసరమన్నారు.ఎక్కడా ప్రజాప్రతినిధులు విప్‌లకు సమన్వయ లోపించకూడదన్నారు.శాసనసభ, శాసన మండలికి ఛీఫ్ విప్, విప్ లుగా నియమితులైన సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వారినందరిని సీఎం చంద్రబాబు అభినందించారు.వారి బాధ్యతలను గుర్తు చేసారు.వారితో చలోక్తులు వేస్తూ మాట్లాడారు.

# 3 నదుల అనుసంధానం

>> బొల్లాపల్లికి, అక్కడి నుంచి సోమశిల ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రాజెక్టుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్చించారు. ఎక్కువ మొత్తంలో గోదావరి నీటిని తీసుకునేందుకు పోలవరం కుడి కాలువ సామర్థ్యం పెంచడం కోసం విస్తరణ చేపట్టాలా లేక కాలువకు సమాంతరంగా మరో కాలువ తవ్వాలా అనే అంశంపైనా చర్చించారు. రెండు ప్రతిపాదనల్లో దేని ద్వారా అయితే సత్వర ఫలితాలు వస్తాయి....దేనికి తక్కువ ఖర్చు అవుతుందనే అంశాలపైనా అధికారులు ప్రాథమిక వివరాలు తెలిపారు. మూడు నదుల అనుసంధానంతో పాటు....పోలవరం కాలువ సామర్థ్యం పెంపుపై మరింత కసరత్తు చేయాలని సిఎం సూచించారు. ఆర్థికంగా ఇదొక పెద్ద సవాల్ అయినా....రైతాంగ అవసరాలను, రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టు చేపట్టాలనే ఆలోచనలో తాను ఉన్నట్లు సిఎం తెలిపారు. అనంతరం....పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ పనులపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పునరావాసం కోసం ఇంకా 18,925 ఇళ్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2022 నుంచి పోలవరం పునరావాస కాలనీల్లో అన్ని నిర్మాణాలను కాంట్రాక్టర్లు నిలిపివేసినట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం ఆ కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులే రూ.155 కోట్లు వరకు ఉన్నాయని తెలిపారు. పాత రేట్లతో ఇప్పుడు పనులు చేయలేమని కాంట్రాక్టర్లు చెప్తున్నారని అధికారులు వివరించారు. దీనిపై చర్చించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని సిఎం సూచించారు. తిరిగి పోలవరం పనులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో.....భూసేకరణ, పునరావాసం పనులు కూడా సమాంతరంగా చేపట్టాలని సిఎం సూచించారు. వీటికి తక్షణ అవసరాల కింద రూ.2,600 కోట్లు అవసరమని అధికారులు తెలపగా...దీనిపై త్వరలో ఆదేశాలు ఇస్తానని సిఎం తెలిపారు. పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం, ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణంపై ప్రాజెక్టు వద్ద జరిగిన వర్క్ షాప్‌లో వచ్చిన అభిప్రాయాలు, నిర్ణయాలను అధికారులు సిఎంకు వివరించారు. పోలవరం పనుల షెడ్యూల్ పై పూర్తి స్థాయి స్పష్టత వచ్చిన తరువాత తాను పోలవరం ప్రాజెక్టును సందర్శించి....అక్కడే పనులపై షెడ్యూల్ ప్రకటిస్తానని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకురానున్న వాటర్ పాలసీపైనా సమీక్షలో చర్చ జరిగింది. మరికొంత కసరత్తు తర్వాత దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించనుంది. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్ అంతా అబద్ధాల పుట్ట

>> సవరించిన అంచనాల మేరకు బడ్జెట్ రూ.2,53,500 కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి రూ.41 వేల కోట్ల పెరుగుదల ఎలా సాధ్యం? అందులోనూ ఒక్క దీపం పథకంలో ఒక సిలిండర్ మినహా, సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలకు కేటాయింపులు చూపలేదు. అంటే సంక్షేమం లేకున్నా, రూ.41 వేల కోట్లు ఎక్కువ చూపిస్తున్నారు. ఇక అమరావతి పనుల కోసం చూపిన రూ.15 వేల కోట్లు.. గ్రాంటా? లేక అప్పా? అనేది ప్రశ్నార్థకం. తొలి ఆరు నెలల్లో రాబడి రూ.41,500 కోట్లు అయితే, మిగిలిన ఆరు నెలల్లో రూ.78 వేల కోట్ల ఆదాయం ఎలా సాధ్యం? యువనేస్తం కింద యువతకు ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతిగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ పథకానికి బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదు?తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. బడ్జెట్‌లో స్పష్టమైన కేటాయింపులు ఎందుకు లేవు? వాస్తవానికి తల్లికి వందనంలో 83 లక్షల మంది పిల్లలకు రూ.12,450 కోట్లు కావాలి. అలాంటప్పుడు ఇప్పుడు చెబుతున్నదానికి మొత్తం ఎంత మందికి సరిపోతుంది? అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయింపు కనిపిస్తోంది. వ్యవసాయ మంత్రి చెప్పిన ప్రకారం ఆ పథకానికి రూ.4,500 కోట్లు కేటాయించారు. మిగతా రూ.3500 కోట్లు పీఎం కిసాన్ నుంచి వచ్చేది. నిజానికి ఆ పథకంలో అర్హులైన రైతులు 53.53 లక్షల మందికి ఇవ్వాలంటే రూ.10,706 కోట్లు కావాలి. మరి రూ.1000 కోట్లు ఎలా సరిపోతుంది? దీపం పథకానికి రూ.895 కోట్లు కేటాయించారు. ఈ మొత్తంతో కేవలం 95 లక్షల కుటుంబాలకే ఇవ్వడం వీలవుతుంది. రాష్ట్రంలో 1.42 కోట్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఈ లెక్కన మిగతా వారందరికీ ఇవ్వరా? అని జగన్ ప్రశ్నించారు.

# ఆర్థిక అరాచకత్వం

>>కేవలం 14 రోజుల వ్యవధిలో 20,204 కోట్లు పెట్టినట్లుగా ప్రభుత్వం వాటిని 21,140 కోట్లతో రీడిస్కౌంట్ చేసిందని కాగ్ నివేదికలో తేలింది. ఏడాది చివరినాటికి పెట్టుబడుల కోసం ఎలాంటి నిధులు నిర్దేశం లేదని వెల్లడించింది. 202324 ఆర్థిక సంవత్సరంలో ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్‌గా 32,903 కోట్లుగా తెలిపింది. ఈ మొత్తంలో 10,037 కోట్లు వోచర్ల స్క్రూటినీ ద్వారా బయటపడిందని కాగ్ వివరించింది. అలాగే విద్యుత్ సంస్థలకు సంబంధించిన నాన్ రికవరీ కాస్ట్‌గా 14,014 కోట్లను ప్రభుత్వ లెక్కల్లో చూపించారని కాగ్ నివేదిక స్పష్టం చేసింది.



బుధవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి ఫరూక్

# గవర్నర్‌ను కలిసిన మంత్రి ఫరూక్

**విజయవాడ నవంబరు13..ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జస్టిస్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం రాజ్ భవన్‌లో గవర్నర్‌ను మంత్రి ఫరూక్‌కలిశారు. ఆయనతో పలు అంశాలను చర్చించారు.మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలన్నింటిని వివరించారు.గవర్నర్‌ను మంత్రి ఎన్ఎండి ఫరూక్ సత్కరించి,జ్ఞాపికను అందజేసారు.

# అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై కేసులు పెడితే తప్పేంటి?: హైకోర్టు

**విజయవాడ నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కేసులు పెడితే తప్పేముందని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. జడ్జిలను కూడా దూషిస్తూ పోస్టులు పెట్టారని వ్యాఖ్యానించింది. పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమన్నది. అభ్యంతరముంటే నేరుగా కోర్టును ఆశ్రయించాలని చెప్పింది. పిల్ వేయడానికి వీలు లేదని పేర్కొంది. సామాజిక మాధ్యమ కార్యకర్తలపై మూకుమ్మడిగా కేసులు పెడుతున్నారని విజయబాబు హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెడుతున్నవారిపై పోలీసులు కేసులు పెడుతున్నారంటూ పిల్ వేయడంపై హైకోర్ట్ అభ్యంతరం తెలిపింది. సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు నమోదు చేయడంపై జర్నలిస్టు న్యాయవాది విజయబాబు వేసిన పిల్‌పై హైకోర్ట్‌లో విచారణ సందర్భంగా ఈ కేసులకు సంబంధించి పిల్ వేయడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయమూర్తులపైన,కొందరు మహిళలపైన అంత నీచంగా పోస్టులు పెడితే మీకు అభ్యంతరం అనిపించలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేసింది. అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై పోలీసులు కేసులు పెడితే తప్పేముందని న్యాయస్థానం ప్రశ్నించింది.

## డిఎస్సీ నోటిఫికేషన్‌ను పకడ్బందీగా ఇస్తాం: లోకేష్

**విజయవాడ నవంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా డీఎస్సీపై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. తెలుగుదేశం ఆవిర్భావం తరువాత 11 డీఎస్సీలు వేశారని.. లక్షా 50 వేల మంది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. ఇందులో 9డీఎస్సీలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేసినవే అనిపిస్తున్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకివచ్చాక తొలిసంతకం మెగాడీఎస్సీ వేశారని.. దానిలో భాగంగా టెట్ తరువాత డీఎస్సీ వెయాలని నిర్ణయించామన్నారు. డీఎస్సీకి త్వరలోనే నోటిఫికేషన్ 16 వేల పైచిలుకు పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారు. నిరుద్యోగ యువత పోరాటం మూలంగానే 93 శాతం విజయాన్ని అందుకున్నామన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 742182
2nd Prize Rs.7000/- 24223
3rd Prize Rs.3500/-
02060 15523 17979 35421 38272
38370 46698 56713 63185 67197
4th Prize Rs.200/-
0061 0435 1156 4108 4258
6917 7609 7794 8408 9928
5th Prize Rs.100/-
0133 1348 2299 2461 4892
8500 8525 8830 9662 9699
6th Prize Rs.50/-
0005 1406 2542 4703 6665 8882
0068 1478 2587 4889 6946 8883
0236 1520 2853 4896 7000 8955
0258 1768 3142 5012 7037 8985
0266 1880 3163 5078 7112 9025
0387 1881 3325 5081 7218 9098
0535 1893 3422 5090 7317 9104
0595 2024 3440 5298 7441 9169
0613 2158 3959 5331 7638 9262
0654 2172 3991 5339 7708 9332
0851 2185 4066 5514 8047 9375
0881 2236 4237 5794 8110 9461
0996 2328 4301 5857 8393 9742
0998 2352 4568 6241 8412 9958
1000 2356 4592 6279 8589 9998
1200 2372 4619 6472 8601
1327 2423 4679 6554 8749

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 766827
2nd Prize Rs.7000/- 20114
3rd Prize Rs.3500/-
01234 05286 24879 28374 63147
73055 93713 94520 96517 96959
4th Prize Rs.200/-
0215 2306 3892 4711 5150
5312 7888 8235 9645 9794
5th Prize Rs.100/-
0707 2290 2802 3373 4466
5534 5923 6862 7964 9752
6th Prize Rs.50/-
0116 1767 3658 4708 6606 8470
0608 1891 3738 4968 6738 8551
0776 1963 3900 5193 6764 8652
0790 1990 3959 5291 6822 8846
0864 2193 4011 5349 6981 8888
0910 2370 4049 5416 6999 8953
0918 2516 4050 5477 7010 8991
0932 2541 4110 5486 7291 9077
1040 2585 4111 5598 7298 9139
1120 2664 4148 5632 7495 9181
1130 2682 4154 5742 7521 9194
1242 2752 4221 5753 7896 9395
1300 2955 4308 5880 7908 9409
1350 2987 4373 5941 8078 9728
1391 3052 4442 6123 8182 9966
1489 3179 4578 6262 8282
1743 3584 4682 6526 8291

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 252614
2nd Prize Rs.7000/- 80180
3rd Prize Rs.3500/-
05103 08851 14786 15261 28962
47053 48656 56103 62508 75996
4th Prize Rs.200/-
0151 1526 1925 3854 5969
7343 7599 7843 9287 9697
5th Prize Rs.100/-
0354 2216 2400 2940 5314
5447 6763 6972 7840 8398
6th Prize Rs.50/-
0072 2097 3997 5074 6760 8194
0182 2108 4111 5182 6944 8233
0237 2151 4163 5202 6950 8549
0307 2162 4175 5354 6958 8558
0317 2345 4193 5481 7039 8679
0348 2436 4268 5501 7070 8759
0380 2856 4323 5746 7112 8782
0586 2994 4395 5830 7140 9126
0765 3132 4399 6048 7181 9187
0923 3217 4710 6107 7255 9304
1073 3245 4767 6158 7259 9364
1077 3247 4904 6223 7281 9436
1238 3328 4916 6353 7315 9441
1613 3646 4935 6423 7396 9683
1776 3657 5028 6508 7611 9687
1841 3662 5040 6627 7625
1972 3927 5056 6641 7645

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 771896
2nd Prize Rs.7000/- 01722
3rd Prize Rs.3500/-
40941 47854 48086 49993 51037
66874 81737 85893 94852 98722
4th Prize Rs.200/-
0887 1446 4215 4629 4777
4807 5161 7288 8076 8181
5th Prize Rs.100/-
0984 1443 2344 4026 4030
4895 6639 6642 7610 9307
6th Prize Rs.50/-
0222 1837 2777 4951 6227 7565
0278 1894 2973 5214 6327 7602
0420 2006 3119 5221 6382 7847
0433 2150 3141 5593 6407 8046
0613 2217 3318 5618 6479 8245
0697 2238 3666 5686 6578 8600
0728 2319 3678 5759 6596 8616
0848 2323 3777 5872 6677 8969
0915 2340 3827 5882 6709 9050
0922 2566 4121 5898 6749 9130
1003 2574 4141 5919 6800 9446
1030 2583 4230 5997 6833 9702
1337 2600 4350 6013 6990 9768
1525 2644 4645 6080 7013 9849
1598 2706 4682 6116 7199 9904
1666 2709 4715 6155 7204
1671 2774 4909 6176 7362

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 682520
2nd Prize Rs.7000/- 33351
3rd Prize Rs.3500/-
03078 07601 16715 19139 24394
40379 70380 89109 92509 94330
4th Prize Rs.200/-
0830 1033 1650 1880 4634
4759 4965 6322 8513 9193
5th Prize Rs.100/-
0240 0611 3665 6200 6695
7285 7661 7778 9564 9671
6th Prize Rs.50/-
0034 1884 3465 5184 7012 8949
0061 2378 3545 5186 7024 9027
0192 2474 3554 5349 7063 9140
0304 2588 3915 5473 7088 9191
0439 2661 4099 5601 7206 9237
0453 2691 4297 5825 7299 9315
0477 2716 4306 5869 7418 9340
0659 2910 4318 6147 7428 9420
0663 3003 4468 6354 7598 9499
0679 3011 4490 6471 7776 9567
0777 3041 4822 6507 8227 9702
0794 3046 4865 6655 8473 9776
1026 3077 4890 6759 8820 9877
1102 3183 4925 6801 8862 9884
1209 3364 5107 6850 8900 9969
1546 3398 5142 6972 8903
1592 3435 5154 6979 8922

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 416699
2nd Prize Rs.7000/- 44346
3rd Prize Rs.3500/-
06149 07294 09556 15446 30416
54214 63407 64611 76896 90053
4th Prize Rs.200/-
2251 3522 4050 5030 5071
6734 6840 7647 8301 9074
5th Prize Rs.100/-
3343 3351 5096 6023 6285
7658 7730 8229 9618 9724
6th Prize Rs.50/-
0247 2682 3880 5792 7521 8679
0383 2745 4182 6014 7555 8754
0398 2782 4217 6047 7563 8871
0826 3004 4270 6064 7878 8925
1467 3092 4407 6498 7917 8932
1536 3118 4559 6528 7920 8994
1596 3140 4628 6688 8096 9036
1750 3210 4657 6709 8182 9082
1787 3365 4720 6752 8203 9220
1891 3419 4932 6775 8211 9277
1921 3498 4998 6916 8275 9395
1971 3504 5178 6971 8277 9514
2110 3615 5225 7052 8324 9526
2240 3660 5243 7144 8399 9543
2610 3725 5563 7396 8575 9711
2631 3735 5589 7456 8628
2679 3831 5625 7509 8630

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 192215
2nd Prize Rs.7000/- 33281
3rd Prize Rs.3500/-
03622 05812 07173 07930 70527
73145 73232 74857 81064 83590
4th Prize Rs.200/-
0423 1806 2021 2311 3658
5698 6208 6497 6628 8149
5th Prize Rs.100/-
0153 0439 0790 2632 3916
4904 5316 5710 6003 7394
6th Prize Rs.50/-
0132 2665 4576 5986 7708 8537
0375 2674 4644 6298 7824 8646
0461 2812 4710 6344 7882 8660
0802 2875 4873 6394 7896 8877
0863 2913 4948 6397 7950 8989
1209 2932 5001 6494 8018 9047
1308 3554 5033 6746 8138 9310
1447 3753 5070 6768 8185 9317
1548 3898 5154 6812 8231 9402
1645 3927 5199 6833 8248 9595
1856 3948 5256 6868 8334 9604
1965 3967 5293 6890 8368 9744
2040 4002 5421 7253 8387 9795
2179 4247 5488 7363 8447 9873
2192 4329 5790 7428 8456 9988
2220 4415 5806 7506 8507
2658 4565 5826 7622 8518

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 268158
2nd Prize Rs.7000/- 94795
3rd Prize Rs.3500/-
00330 11010 22475 25478 34288
42405 52706 56268 83936 87947
4th Prize Rs.200/-
0901 1655 3182 3766 4026
4139 5700 6558 8044 8518
5th Prize Rs.100/-
0476 0945 1669 2115 3361
4908 5524 7930 9799 9869
6th Prize Rs.50/-
0136 1976 3989 5344 7278 8557
0238 1980 4029 5479 7409 8560
0285 2294 4155 5573 7484 8569
0588 2366 4230 5748 7653 8735
0626 2557 4291 5860 7748 8826
0686 2579 4408 6035 7756 8869
0737 2731 4540 6057 7847 8967
0838 2923 4691 6081 8187 8983
0884 3172 4760 6139 8195 9108
1087 3464 4792 6168 8203 9154
1140 3548 4859 6230 8207 9496
1341 3564 4972 6276 8214 9524
1535 3582 4982 6288 8348 9569
1566 3641 5086 6762 8456 9662
1601 3661 5186 6865 8463 9834
1689 3699 5230 6970 8526
1870 3700 5293 6989 8554

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 963752
2nd Prize Rs.7000/- 48293
3rd Prize Rs.3500/-
03784 38733 48429 67286 68933
72300 77388 83253 89083 93562
4th Prize Rs.200/-
0113 2112 2791 4862 5415
7262 7484 8239 9746 9799
5th Prize Rs.100/-
0461 0852 2392 3204 3762
4376 5028 6919 7426 7638
6th Prize Rs.50/-
0084 1886 3993 5793 7320 8794
0212 1919 4019 6006 7352 8822
0214 1997 4048 6159 7398 8875
0242 2158 4257 6324 7429 8970
0425 2322 4358 6404 7558 9172
0448 2382 4536 6406 7581 9189
0471 2412 4918 6444 7773 9190
0633 2429 4952 6516 7786 9247
0890 2475 5052 6587 7848 9450
0999 2679 5125 6674 7860 9551
1169 2723 5160 6699 7898 9562
1212 3003 5164 6898 8132 9666
1245 3186 5248 6925 8153 9832
1304 3701 5272 7067 8212 9880
1547 3708 5547 7107 8356 9922
1713 3935 5598 7290 8601
1862 3971 5763 7318 8623

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 154523
2nd Prize Rs.7000/- 52641
3rd Prize Rs.3500/-
15589 15646 20803 30042 42255
51789 62029 72032 73696 82812
4th Prize Rs.200/-
0937 2212 2571 2667 4399
4408 5155 7710 8119 9413
5th Prize Rs.100/-
0321 2239 3723 4017 5115
6269 6384 6867 7034 9699
6th Prize Rs.50/-
0423 1956 3454 4322 6314 8554
0459 2045 3480 4404 6329 8597
0747 2077 3522 4505 6434 8868
0853 2105 3556 4531 6452 8919
0875 2341 3583 4544 6599 8953
0904 2383 3612 4599 6629 9046
0950 2491 3626 4844 7019 9067
1082 2520 3695 4983 7241 9104
1132 2822 3699 5307 7390 9127
1206 2884 3851 5532 7568 9151
1235 2890 3905 5574 7897 9341
1294 2947 3989 5623 7899 9536
1346 3076 4105 5819 7953 9683
1383 3136 4155 5980 8132 9844
1429 3336 4164 6026 8230 9932
1432 3341 4231 6027 8303
1786 3373 4244 6044 8500

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 574957
2nd Prize Rs.7000/- 96700
3rd Prize Rs.3500/-
17422 28230 39570 41617 52556
63463 74370 85426 85899 96222
4th Prize Rs.200/-
0111 0212 0648 3319 4635
6171 7308 7336 8012 9529
5th Prize Rs.100/-
1014 1168 1410 1508 1512
2007 3067 3765 4577 8432
6th Prize Rs.50/-
0161 1489 3314 4770 6501 7988
0468 1517 3522 4960 6543 8041
0563 1522 3546 5023 6583 8050
0678 1548 3610 5222 6704 8092
0727 1637 3635 5278 6814 8154
0737 1906 3762 5328 7007 8418
0757 2212 3804 5662 7172 8614
0820 2261 3972 5742 7187 9029
0961 2371 4022 5832 7293 9233
1004 2377 4038 5853 7431 9484
1093 2406 4222 5981 7486 9592
1133 2543 4248 6014 7528 9680
1158 2696 4360 6073 7684 9906
1278 2716 4408 6088 7703 9939
1306 2824 4415 6174 7748 9948
1430 2835 4555 6277 7790
1458 3215 4733 6448 7909

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 173746
2nd Prize Rs.7000/- 62366
3rd Prize Rs.3500/-
16397 27299 38490 38780 49382
51492 62257 73310 84575 95493
4th Prize Rs.200/-
0693 2040 2709 2809 2942
3001 3954 5929 7009 9456
5th Prize Rs.100/-
0193 2486 3007 3891 4158
7016 7141 7224 7437 8704
6th Prize Rs.50/-
0105 1681 3352 4753 6217 8082
0138 1764 3361 4870 6273 8083
0196 1795 3494 4961 6432 8256
0252 1796 3691 5021 6440 8355
0272 1855 3839 5140 6796 8357
0309 1997 3856 5187 6931 8388
0673 2236 3889 5234 7019 8406
0769 2244 3960 5239 7040 8422
0774 2517 3975 5259 7117 8437
0816 2568 3978 5344 7157 8654
0854 2625 3987 5418 7325 8745
0917 2772 3992 5495 7383 8767
0932 3053 4101 5563 7392 8915
0952 3152 4114 5845 7409 9087
1279 3219 4208 5963 7911 9812
1401 3289 4514 6073 8020
1596 3329 4614 6192 8059

# జార్ఖండ్ తొలివిడత

>> ముమ్మరంచేసారు. 950 పోలింగ్‌కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించారు. ఈ కేంద్రాల్లో పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకే ముగించారు. మొత్తం 638 మంది అభ్యర్థుల్లో 73 మంది మహిళలున్నారు. జెఎంఎం, ఆర్జేడి, సిపిఐఎంఎల్ కాంగ్రెస్‌పార్టీలతోపాటు బిజెపి, జెడియు, ఎల్జేడీ పాశ్వాన్ పార్టీలు పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఉద్రిక్తకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఉత్తర 24పరగణాలజిల్లా జగత్దాల్ ఏరియాలో గుర్తు తెలిని వ్యక్తులు టిఎంసి నాయకుడిని కాల్చిచంపారు. 12వ నెంబరు వార్డు టిఎంసి మాజీ అధ్యక్షుడుగా పోలీసులు గుర్తించారు. అలాగే భట్‌పోరాలో జరిగిన నాటుబాంబు దాడుల్లో టిఎంసి కార్యకర్త కూడా ఒకరు మరణించారు. టిఎంసి నేత అశోక్‌సాహును టీస్టాల్‌వద్ద నిలుచుని ఉండగా ఆగంతకులు పలురౌండ్లు కాల్పులు జరిపారు. తొలిరెండు బటన్లకు టేపు చుట్టి ఉన్నట్లు బిజెపి అభ్యర్థి దీపక్‌రాయ్ ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ ఉల్లంఘించారని ఆరోపించారు. ఉప ఎన్నికలపరంగా రాజస్థాన్‌లో 64శాతం నమోదయింది. కర్ణాటకలో 70శాతం, బెంగాల్, అస్సాంలలోకూడా 70శాతం పోలింగ్ నమోదయిందని ఎన్నికల సంఘం ప్రకటించింది. సాయంత్రం ఆరు గంటల సమయానికి కేరళలోని వాయనాడుస్థానంలో 64.27శాతంపోలింగ్‌నమోదయింది. గత ఎన్నికల్లో ఇక్కడ 72.92శాతం నమోదయింది. ఇక కాల్‌పెట్ట అసెంబ్లీ నియోజకవర్గంలో 65.01శాతం నమోదయింది. సుల్తాన్ బథేరిలో 62.10శాతం, మననతవాడిలో 63.48, తిరువంబాడిలో 66.5శాతం, ఎర్నాడులో 68.97శాతం, నీలంబూరులో61.46శాతం వండూరులో 64.01శాతంచొప్పున వాయనాడు పార్లమెంటు నియోజకవర్గంలో పోలింగ్‌నమోదయిందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఇక మధ్యప్రదేశ్‌లోని రెండు నియోజక్వర్గాల్లో శివరాజ్‌సింగ్‌చౌహాన్ నియోజకవర్గంబుధ్నిలో 72.37శాతం నమోదుకాగా విజయ్‌పూర్ నియోజకవర్గంలో 75.27శాతం నమోదయిందని మధ్యప్రదేశ్ అధికారులు వెల్లడించారు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో అయితే రాయ్‌పూర్ పోలింగ్‌లో సాయంత్రం ఐదుగంటల సమయానికి 46.43శాతం మాత్రమే నమోదయింది. రాజస్థాన్‌లోని ఆరు నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లోసగటున 65శాతం నమోదయింది.

# అల్లంతదూరంలోనే 'గోవిందుడు'!

>> వెల్లడించారు.

**అల్లంతదూరంనుండే భక్తులకు అనుమతి:**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు తమకు ఏదేని కష్టం వచ్చినా...ఆపద కలిగినా వెంటనే కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మొక్కుకుని ముడుపు కడతారు. తమకు తోచిన రీతిలో మొక్కులు చెల్లించుకుంటామని వేడుకుంటారు. ఆపదనుండి రక్షించి భక్తులకు ఊరటకలుగుతుంది. అంతటి మహిమాన్వితమైన ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రతి భక్తుడు 'ఆపదమొక్కులవాడ అనాధరక్షకా...వడ్డీకాసులవాడా గోవిందా' అంటూ రోడ్డుమార్గాన,కాలినడకన తిరుమల కొండకు చేరుకుంటున్నారు. ఈ సంఖ్య రోజురోజుకూ అనూహ్యంగా రెట్టింపవుతోంది. దశాబ్ధకాలం క్రిందట రోజుకు 50వేలనుండి 60వేలమంది వరకువచ్చే భక్తులసంఖ్య ఇటీవల కాలంలో లక్షకు చేరింది. సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు మాత్రమే దేవుని దర్శనం మహాలఘులోనే చేసుకునేలా చూస్తున్నారు. అయితే ఈ సంఖ్యను మరింత పెంచి రోజుకు 90వేలమందిపైచిలుకు నుండి లక్షమంది వరకు భక్తులకు దర్శనం చేయించాలనే ఆలోచనఉంది. ఇదే విషయాన్ని ప్రస్తుత ఛైర్మన్ బిఆర్‌నాయుడు కూడా అధికారులతో చర్చించారు. ఆనందనిలయంలో ఎక్కడో కులశేఖరపడి సమీపంలో విశేష ఆభరణాలతో అలంకృతుడై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళ విగ్రహరూపాన్ని దగ్గరగా దర్శించుకోవాలని ప్రతి భక్తుడు ఉవ్విళ్లూరుతుంటారు. అయితే ఈ అవకాశం ప్రస్తుతం విఐపి బ్రేక్ దర్శనాలు భక్తులకు, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల భక్తులకు మాత్రమే వీలుపడుతుంది. ఆర్జితసేవలు, ఆన్‌లైన్ దర్శనాలు, టైమ్‌స్లాట్‌సర్వదర్శనం, దివ్యదర్శనం ఇలా రకరకాల దర్శనాల భక్తులు కిలోమీటర్లు క్యూలైన్లలో గంటల తరబడి పడిగాపులు కాచి వస్తున్నా కేవలం ఆలయంలోపల జయవిజయుల వరకే అనుమతించి అల్లంతదూరంనుండే ఇష్టదైవాన్ని దర్శించుకునేలా చేస్తున్నారు. దీనివల్ల చిన్నపిల్లలు, వృద్ధులు మరింత అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సందర్భాలు అనేకం. తమను కులశేఖరపడివరకుగానీ, వీలుకాకుంటే రాములవారిమేడవరకు గానీ అనుమతించాలని విజ్ఞప్తులు చేస్తుంటారు. ఇవన్నీ అధికారులు మాత్రం పెరుగుతున్న భక్తుల రద్దీతో కొన్ని నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి ఉంది.

**నూతన బోర్డు నిర్ణయాలపైనే ఆశలు!:**

ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆదాయం పూర్తిగా తిరుమలకు వస్తున్న భక్తులు కానుకలుగా సమర్పిస్తున్న హుండీ ఆదాయంపైనే ఆధారపడుతుంది. ఇందుకు అనుగుణంగానే ఏటా వార్షిక బడ్జెట్‌ను కూడా టిటిడి అధికారులు రూపొందిస్తారు. ఈ ఏడాది 5,100కోట్ల రూపాయలుపైమాటనేగా బడ్జెట్‌ను రూపొందించారు. ఇందులో భక్తులు తమ మొక్కుబడులు కానుకల రూపంలో ఆదాయం సరాసరి 1,500కోట్లరూపాయలుపైగానే చేకూరుతుందని అంచనా. ఇక ప్రసాదాలు,ఇతరత్రా ఆదాయం కూడా భారీగానే చేకూరుతుంది. ప్రతినెలా 23లక్షల మంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. మరీ భక్తులకోసం తీసుకోనున్న నిర్ణయాలు కొంతవరకు సంతోషం కలిగించేలా ఉంటాయనేది అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆలయ పవిత్రతను కాపాడుతూ భక్తులకు ఆనందమైన దర్శనం కల్పించడంపై ప్రణాళికలు ఎలా ఉంటాయనేది చూడాల్సిందే.

## జీతాలనుంచివసూలు

>> ఇవ్వాలని, తమకుతాము అక్రమనిర్మాణాలు కూల్చివేసుకునే అవకాశం ఇవ్వాలని, కూల్చివేతలను తప్పనిసరిగా విడియోగ్రఫీచేయాలని, ఈనిబంధనలు ఉల్లంఘిస్తే కోర్టుధిక్కారంగా భావిస్తామని, కూల్చివేస్తే ఆకార్యక్రమంలో పాల్గొన్న అధికారుల జీతాలనుంచి జరిమానాలు అందుకు పరిహారం వసూలుచేస్తామని న్యాయమూర్తులు స్పష్టంచేసారు. కూల్చివేత ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘించినట్లురుజువు అయితే ఆ ఆస్తిపునరుద్ధరణకు అయ్యే మొత్తం పరిహారాన్ని అధికారుల జీతంనుంచి వసూలుచేయాలని కూడా సుప్రీంబెంచ్ స్పష్టంచేసింది.

## వారం - వర్జ్యం

తేది : 14-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
త్రయోదశి ఉ.9.44
అశ్వని రా.12.32
వర్జ్యం : రా.8.59-10.24
దు.ఉ.10.07-10.52, 2) మ.2.39-3.24
శుభసమయం: ఉ.7.50-8.15, సా.6.00-7.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** సంతానానికి నూతన అవకాశాలు పొందుతారు. తండ్రి నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృషభం:**కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. అకారణంగా వివాదాలు ఏర్పడతాయి.

**మిథునం:** రుణబాధలు ఎక్కువై చికాకులు పెడతాయి. వాహనాలు, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు.

**కర్కాటకం:**ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యసమస్యల నుండి బయటపడతారు.

**సింహం:**స్థిరాస్తి వివాదాలు సోదరుల సాయంతో పరిష్కరించుకొంటారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**కన్య :** దూరప్రాంతాలనుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. ప్రముఖులతో పరిచయాలు.

**తుల :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** కీలక నిర్ణయాలలో జాప్యం జరుగుతుంది. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మకరం:**మీ మాటకు తిరుగుఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు.

**కుంభం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**మీనం :** సిరిసంపదలు అనుకూలిస్తాయి. రాజకీయ, పారిశ్రామిక రంగాలవారికి ప్రోత్సాహకరంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నూతన టిటిడి బోర్డు ప్రాధాన్యతలపైనే భక్తుల్లో ఆసక్తి !

## -18న తిరుమలలో తొలిసమావేశం



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడిచిత్తూరుజిల్లా వాసిగా....ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రియభక్తుడైన నూతన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్నాయుడు నేతృత్వంలో తొలిసమావేశం 18వతేదీ సోమవారం జరగనుంది. ఈ తొలిసమావేశంలో సామాన్యభక్తులకు సౌకర్యాలు, దర్శనం మరింత సులభతరం చేసే ప్రాధాన్యత అంశాలపై చర్చ ఉంటుందనేది భక్తుల్లో జోరుగా సాగుతున్న చర్చ. ఇదే విషయంపై టిటిడి వర్గాల్లోనూ ఆసక్తికరంగా మారింది. అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల మూడునామాల స్వామి దర్శనానికి ఇప్పుడు లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. సాధారణరోజుల్లోనే ఈ సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఇక వారాంతం ,ప్రత్యేక పర్వదినాల్లో అంతకంతకూ భక్తుల సంఖ్య రెట్టింపవుతుంది. ఆన్లైన్లో ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రోజుకు 25వేల వరకు జారీచేస్తుండగా తిరుపతిలో ఆఫ్లైన్లో టైమ్స్లాట్ సర్వదర్శనం టోకెన్లు 25వేలు, కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు 15వేలు, ఇదేగాక అన్ని ఆర్జితసేవలు కలిపి మరో 5వేలమంది వరకు భక్తులు తిరుమలేశుని దర్శనం చేసుకుంటున్నారు. ఇక సామాన్యభక్తులు ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లులేని వాళ్ళు 30వేలమంది వరకు నేరుగా తిరుమలకు చేరుకుని వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తుంటారు. ఇప్పుడు పెరిగిన భక్తుల సంఖ్యకు తగ్గట్లు ఏడుకొండలస్వామి దర్శనం సులభతరం చేయాలనేది ప్రస్తుత తాజా కొలువుదీరిన ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్నాయుడు మదిలోని ఆశయం. ఇప్పటికే ఆయన తనదైన శైలిలో ప్రమాణస్వీకారం తొలిరోజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సామాన్యభక్తులు గంటల తరబడి వేచివుండటమేగాక ఆలయంలోనికి చేరుకుంటే క్షణకాలంపాటు దర్శనంతో అసహనం చెందుతున్నారని, ఈ దర్శనం కనీసం 20సెకండ్ల నుండి 30సెకండ్లవరకు అయితే మహాలఘువిదానంలో సామాన్యభక్తుడు కొంత సంతృప్తి చెందుతారని అభిప్రాయం వెల్లడించారు. దేవుడ్ని మనసునిండా దర్శనం చేసుకోకుండా వెళ్తున్న భక్తులు అసంతృప్తి చెందకూడదని ఆయన తన భావాన్ని వెల్లడించారు. విఐపి దర్శనాలను గంటన్నరలోపే ఉండేలా చూస్తామని అన్నారు. మరీ సామాన్యభక్తుల దర్శనాలపై 18వతేదీ తొలిసమావేశంలోనే కీలకంగా చర్చించి మంచి విషయం వెల్లడిస్తారనేది సామాన్యభక్తులు ఆసక్తిగా ఉన్నారు. జీవితంలో ఒకసారైనా టిటిడి బోర్డు ఛైర్మన్గా సేవచేయాలనే రెండు దశాబ్ధాల కోరిక ఇప్పుడు నెరవేరిందని, సామాన్యభక్తుల సేవకే ప్రాధాన్యతనిస్తానని,దేవుని డబ్బు రూపాయి కూడా వాడుకోనని ఆయన ఇప్పటికే వెల్లడించిన విషయం విదితమే. మరీ రానున్న రోజుల్లో తిరుమలలో ఎలాంటి మార్పులు తీసుకువస్తారనేది మాత్రం భక్తులు చర్చించుకుంటున్నారు. ఇంకా డిసెంబర్ 31వతేదీ అర్ధరాత్రి 2025 నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభం దర్శనాలు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. గత ఐదేళ్ళ టిటిడి ధర్మకర్తలమండలిలో కల్తీనెయ్యిఘటన, ఇంజనీరింగ్ నిధులు పక్కదారిపట్టించడం, దుబారా చేయడం వంటి వాటిపై ప్రభుత్వ విజిలెన్స్ సోదాలు, విచారణ, నివేదికల ఆధారంగా దృష్టి సారించి చర్చించే అవకాశం ఉంది.

## ఆపదమొక్కుల వాడి చెంత ఆప్ అధినేత కేజ్రీవాల్

**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సుదీర్ఘ విరామం తరువాత తొలిసారిగా బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం పద్మావతి విశ్రాంతి గృహం చేరుకున్న కేజ్రీవాల్కు టిటిడి రిసెప్షన్ ఓఎస్డి సత్రానాయక్ పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. గురువారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ కేజ్రీవాల్ తిరుమలకు రాలేదు. అయితే ఇప్పుడు ఆయన శ్రీవారి దర్శనార్థం రావడంతో కొంత ప్రత్యేకత సంతరించుకుంది.



కంగుంది గ్రామంలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

# కుప్పంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యం

### - కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్
### - ఘనంగా మొదలైన ప్రజాదర్బార్
### - సమస్యలపై ఏకరువు పెట్టిన జనం!

**కుప్పం, నవంబర్ 13 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా చేయడమే తమ లక్ష్యమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. బుధవారం కంగుంది గ్రామంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ప్రజాదర్బార్ కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పిడి వికాస్ మర్మత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను నేరుగా కలసి వారి సమస్యలు అడిగి తెలుసుకుని గ్రామంలో క్షేత్రస్థాయిలో సమస్యలు చూసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమంను మన పంచాయతీ వద్దకే మన ప్రభుత్వం నినాదంతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రజలు నేరుగా తమ సమస్యలు తెలియజేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. డిసెంబర్ 2025నాటికి నియోజకవర్గంలోని 89 పంచాయతీల్లోను ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ది కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ యువ ఐఎఎస్ అధికారి అయిన ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ గ్రామీణస్థాయిలోనే సమస్యల పరిష్కారంకు చర్యలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో గ్రామాల అభివృద్ధికి గ్రామ వికాస పత్రాలు రూపొందించామని వాటి ద్వారా గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా ప్రజలు మంచినీటి సమస్య, రేషన్ కార్డులు, రెవెన్యూ సమస్యలపై ఏకరువు పెట్టారు. 117 వినతిపత్రాలు అందించారు. వీటి పరిష్కారానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కంగుంది దుర్గంను పరిశీలించారు. కార్యక్రమంలో కుప్పం ఆర్డీఒ శ్రీనివాసులు రాజు, తహాశీల్దార్ చిట్టిబాబు, ఎంపిడిఒ సాయిలహరి, తెదేపా రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్బాబు, రాజశేఖర్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్కుమార్, సర్పంచ్ ధనశేఖర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు విసి మంజునాథ్,దివాకర్, తిరుపతి, మునాఫ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి ఐఐటి నుంచి లాంకో ఫ్యాక్టరీ వరకు 60అడుగుల రోడ్డు

### రెండు సబ్స్టేషన్ల ఏర్పాటుకు కలెక్టర్ పరిశీలన



సబ్స్టేషన్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వరన్ తదితరులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో ఏర్పాటు చేసిన ఐఐటి విద్యాసంస్థల నుంచి భారీ పరిశ్రమ లాంకో వరకు 60అడుగుల రోడ్డును నిర్మించుటకు బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ పరిశీలించారు. శ్రీకాళహస్తిలో కేంద్ర విద్యాసంస్థలు,భారీ పరిశ్రమలు వస్తున్నాయి. వీటికి మంచినీటి సరఫరా అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందిం చుటకు ప్రభుత్వం ఆదేశం చింది. దాంతో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ ఇతర శాఖల అధికారులతో పరుగులు తీస్తున్నారు.ఏర్పేడు మండల కేంద్రం నుంచి వెంకటగిరి రోడ్డు నుంచి మరో రోడ్డు శ్రీకాళహస్తి-తిరుపతి జాతీయ రహదారి సమీ పంలోని లాంకో ఫ్యాక్టరీ వరకు సుమారు 60అడుగుల రోడ్డును నిర్మించుటకు పరిశీ లించారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ఐఐటికి సుమారు 10కిలో మీటర్ల ప్రయాణం దారి తగ్గిపోతుంది.ఐఐటి నుంచి లాంకో ఫ్యాక్టరీ వరకు ఒక ప్రతిపాదన, చిందేపల్లి నుంచి రాచగున్నేరి వరకు మరో ప్రతిపాదన తయారు చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.

**రెండు సబ్స్టేషన్లు ఏర్పాటు:** క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ వెంకటేశ్వరన్ మీడియాతో మాట్లాడుతూ లాంకో ఫ్యాక్టరీ వారు ప్రభుత్వానికి విన్నవిస్తూ వెంకటగిరి రోడ్డు నుంచి లాంకో ఫ్యాక్టరీ వరకు 60అడుగుల వెడల్పు రోడ్డును ఏర్పాటు చేయాలని కోరినట్లు వివరించారు.ఈ మేరకు పరిశీలించామన్నారు. సబ్స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి విద్యుత్శాఖ అధికారులు విద్యుత్ సబ్స్టేషన్ వరకు రోడ్డు ఏర్పాటుకు భూమిని కేటాయించాలని ట్రాన్స్కో కోరినట్లు వివరించారు.అందుకు వివిధ శాఖల అధికారులతో పరిశీలించామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేయుటకు అవసరసరమైన భూమిని పరిశీలించామన్నారు. చిందేపల్లి నుంచి లాంకో వరకు ఉన్న రోడ్డు సక్రమంగా లేదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రాత్రి వేళల్లో వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బంది ఉందని రైతులు జిల్లా క లెక్టర్కు వివరించారు. అయితే విద్యుత్శాఖ వారు ఇక్కడ దారి వెంబడి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాచగున్నేరి వద్ద ఎస్ఇ,డిఇ,ఏఇఇలతో కలసి రాచగున్నేరి వద్ద ఉన్న 400-200-132 కెవి సబ్స్టేషన్ను పరిశీలించినట్లు కలెక్టర్ వివరించారు.ఈ పరిశీలనల్లో ఆర్డిఓ భాను ప్రకాష్రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసులురావ్, లాంకోఫ్యాక్టరీ ఎక్టార్ దొరైరాజ్, ఏర్పేడు తహశీల్దార్ భార్గవి,పంచాయతీరాజ్, ఆర్అండ్బి, విద్యుత్ శాఖ ఎడి డిఇలు,ఎఇఇలు పాల్గొన్నారు.

## సజ్జల భార్గవ్రెడ్డి టీం డైరెక్షన్లోనే సోషల్ మీడియాలో పోస్టులు

### - సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**సచివాలయం,నవంబర్ 13,ప్రభాతవార్త :** గత ఐదేళ్ళపాటు ఇలాంటి వారంతా ఏపి డిజిటల్ కార్పొరేషన్లో ఉద్యోగులుగా చెలామణి అయ్యారు.ఐ డ్రీమ్ యూట్యూబ్ ఛానల్కు చెందిన వాసుదేవరెడ్డిని దీనికి చైర్మన్ చేసి రూ.3.50లక్షల జీతంగా ప్రభుత్వ సొమ్మును చెల్లించారు.సోషల్ మీడియాలో పనిచేసిన 12మందికి దీని నుంచే జీతాలు ఇచా ్చరు. వీరంతా చంద్రబాబు, పవన్, లోకేష్. విజ యమ్మ, షర్మిల,సునీతలపై వ్యక్తిత్వ హనన పోస్టులు చేశారు.ఇలా చేయాలని రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా? కేంద్ర ఎన్నికల కమీషన్ ఇలా చేయొచ్చా అని ఎక్కడైనా చెప్పిందా?ఇంత దారుణానికి పాల్పడిన గత ప్రభుత్వ రాజకీయ పార్టీ గుర్తింపు రద్దుచేయాలని కేంద్ర ఎన్నికల కమీషన్ను కోరుతున్నాను.ఏపి సైబర్ నెట్లో కూడా 600మంది పనిచేశారని చెబు తున్నారు.అసలు వీళ్ళంతా ఎక్కడ పని చేశారు.ఎక్కడ అటెండెన్స్ వేశారో చెప్పాలి.నేను దీనిపై లీగల్ అడ్వైజ్ కూడా తీసుకుంటున్నాను. దీనిపై కేంద్ర ఎన్నికల కమీషన్ కు పిటిషన్ కూడా వేయబోతున్నాను.తన ఐడితో సజ్జల భార్గవ్ పోస్టులు చేశాడని వర్రా రవీందర్రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు.ఇప్పటికే దీనిపై విచారణ జరుగుతోంది.ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేసే నాయకుడు చంద్రబాబు కాదు...తప్పుచేసినవారిపై చట్టబద్ధంగా, న్యాయబద్దంగా చర్యలు తీసుకోవడం జరుగు తుంది. గత ఐదేళ్ళలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. తప్పుచేసిన గత ప్రభుత్వ ఎంపిలు,మంత్రులు,ఎమ్మెల్యేలపై ఖచ్చితంగా చర్యలు ఉంటాయి.గత ప్రభుత్వ శాఖను ప్రక్షాళన చేయడం జరుగుతుంది,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సమాధానాలు బాధ కలిగించాయి.

## జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చరీలో ఎపికి బంగారు పతకాలు




జాతీయస్థాయి ఆర్చరీ పోటీలు ఓవరాల్ చాంఫియన్స్గా నిలిచిన బాలికలు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చర్థీ లో ఆంధ్రప్రదేశ్ కు బంగారు పతకాలు బాలికల విభాగం లో ఆంధ్రప్రదేశ్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ను గెలుచుకుంది.ఇందుకు కారణమైన విజేతలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామ్ రాజు అభినందించారు. జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చర్థీలో ఆంధ్రప్రదేశ్ అండర్ - 17 బాలురు మరియు బాలికల విభాగంలో బంగారు పతకాలు సాధించినట్లు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ జి.భానుమూర్తి రాజు గారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ ఈ నెల 11 నుండి 12 వరకు గుజరాత్ రాష్ట్రం"నడియాడ్"లో జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను మరియు టీం కోచ్, మేనేజర్లను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ విజయ్ రామ రాజు ,తెలీ , గారు, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆర్చర్థీ కాంపౌండ్ రౌండ్ బాలికల టీం విభాగం లో బంగారు పతక విజేతలు: 1) మాదల సూర్య హాంసిని, 11 వ తరగతి భారతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా. 2) కర్రీ సుష్మిత, వెస్ట్ బెర్రి హై స్కూల్, 12 వ తరగతి పెదఅమిరమం, కాళ్ళ మండలం,పశ్చిమ గోదావరి జిల్లా. 3) రిషి కీర్తన కామినేని, 10 వ తరగతి నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెన్సీ నగర్ విజయవాడ. 4) స్ఫూర్తి వేగేసిన, 10 వ తరగతి వెస్ట్ బెర్రి హై స్కూల్,

12 వ తరగతి పెదఅమిరమం, కాళ్ళ మండలం ,పశ్చిమ గోదావరి జిల్లా.ఆర్చర్థీ కాంపౌండ్ రౌండ్ బాలికల 1 వ మరియు 2 వ 50 మీటర్ల విభాగం మరియు వ్యక్తిగత ఓవరాల్ విభాగం లో బంగారు పతక విజేత: మాదల సూర్య హాంసిని, 11 వ తరగతి భారతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రం, భీమవరం పశ్చిమగోదావరి జిల్లా. ఆర్చర్థీ రికర్వ్ రౌండ్ బాలుర 2వ 60 మీటర్ల విభాగం మరియు ఓవరాల్ వ్యక్తిగత విభాగం లో బంగారు పతక విజేతగా కోదండపాణి ధర్మేష్ జత్య , 11 వ తరగతి డాక్టర్ సి ఆర్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కాలేజ్ సైదాపురం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా నిలిచారు.

## నేటి నుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 13,ప్రభాతవార్త** కేరళలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి పుణ్యక్షేత్రాన్ని సందర్శనార్థం వెళ్లే భక్తాదుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి కొట్టయాం వెళ్లే నెంబర్ 07133ప్రత్యేక రైలు ఈ నెల 14,21,28వ తేదీల్లో ప్రతి గురువారం మధ్యాహ్నం 3.40గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి శుక్రవారం సాయంత్రం 6.50గంటలకు కొట్టాయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07134ప్రత్యేక రైలు ఈ నెల 15,22,29వ తేదీల్లో శుక్రవారం రాత్రి 8.30గంటలకు కొట్టయాం నుండి బయలుదేరి శనివారం రాత్రి 11.40గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు జడ్చర్ల,షాద్నగర్, మహబూబ్నగర్,వనపర్తి రోడ్,గద్వాల,

కర్నూలు,డోన్, గుత్తి,తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట,రేణిగుంట, కాట్పాడి,జోలార్,పేట్,సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్, పొదనూరు,పాల్ఘాట్,త్రిశూర్,అలువ, ఎర్నాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

# తిరుమల సమాచారం

## వేకువ జామునే ఆగమోక్తంగా ఉగ్ర శ్రీనివాసమూర్తి ఊరేగింపు



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం కైశికద్వాదశి పర్వ దినాన బుధవారం వేకువజామున ఆనంద నిలయంలో పంచబేరాలలో ఒకరైన ఉగ్రశ్రీని వాసమూర్తి, శ్రీదేవిభూదేవులతో కలసి ఆలయం వెలుపకు వచ్చారు. కైశికద్వాదశి పర్వదినంరోజు మాత్రమే సన్నిధిలో ఉండే ఈ ఉత్సవమూర్తులను ఆలయం వెలుపలకు తీసుకువచ్చి సాంప్రదాయంగా కైంకర్యాలు పూర్తిచేశారు. అనంతరం స్వామిఅమ్మవార్లను పల్లకీలో ఆలయ మాఢవీధుల్లో ఊరేగించారు. ఏడాదిలో ఒకరోజు మాత్రమే సూర్యోదయానికి ముందే స్వామివారి ఊరేగింపు జరుగుతుంది. ఆలయం వెలుపల నుండి మాఢవీధుల్లో ఊరేగింపుగా వచ్చిన ఉగ్రశ్రీనివాసమూర్తికి భక్తులు కర్పూర హారతులిచ్చి గోవిందనామస్మరణలతో వేడుకున్నారు. అనంతరం ఉదయం ఆలయంలో బంగారువాకిలిలో ఉత్సవమూర్తులు ఉగ్రశ్రీనివాసమూర్తి, అమ్మవార్లను వేంచేపు చేసి అర్చకులు పురాణపఠనంతో కైశికద్వాదశి ఆస్థానం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, సివిఎస్ఒ శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయపేష్కార్రామకృష్ణ, అర్చకులు,విజిఒలుఎస్టీవిరామ్కుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

## సౌకర్యవంతంగా నూతన కౌంటర్లు

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని డబ్బున్న భక్తులు మరింత దగ్గరగా దేవదేవుడి దర్శనం చేసుకునేందుకు వెసలుబాటు కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేస్తున్న శ్రీవాణిట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లను భక్తులు మరింతసులభంగా అందుకునే సౌకర్యం కల్పించారు. ఇదివరకు భక్తులు ఆఫ్లైన్లో ఈ టిక్కెట్లు ప్రతిరోజూ అందుకునేందుకు గోక ులం విశ్రాంతి భవనంలోని అదనపు ఇఒ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ల వద్దకు చేరుకోవడానికి అసౌకర్యంగా ఉండేది వర్షం వస్తే భక్తులు తడుస్తూ రావాల్సి వస్తోంది. దీన్ని గమనించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి గోకులం విశ్రాంతి బవనం ఆవరణలోని సమావేశమందిరం వెనుకవైపు ప్రత్యేక విశాలభవనాన్ని నిర్మించారు. ఇందులో శ్రీవాణి దర్శన టిక్కెట్లు జారీచేసేందుకు ఐదు నూతన కౌంటర్లను బుధవారం ఉదయం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. ఇక్కడ ప్రతిరోజూ 900 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు ఆఫ్లైన్లో జారీచేస్తున్నారు. నూతన కౌంటర్లు ప్రారంభంతో భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిక్కెట్లు పొందవచ్చని ఆయన తెలిపారు. ఇదివరకు ఒక్కోటిక్కెట్ కేటాయింపుకు నాలుగునిమిషాలు సమయంపట్టేదని, ఇకపై నిమిషంలోనే ఒక్కోటిక్కెట్ జారీచేయడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, విజిఒ సురేంద్ర, ఎఇఒ కృష్ణయ్య, అదనపు ఇఒ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అదనపు ఇఒనే టిక్కెట్ జారీచేశారు.

## తిరుమలలో భారీ వర్షం



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మంగళవారం అర్ధరాత్రి నుండి తిరుమలలో భారీ వర్షం కురిసింది. గత రెండురోజులుగా చిరుజల్లులు కురిసినా మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. ఆలయం ముందుభాగం పూర్తిగా జలమయంగా మారింది. బుధవారం వేకువజామున జరిగిన ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపులో కూడా వర్షం కురవడం విశేషం. బలమైన చలిగాలులు వీస్తున్నాయి.

## రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి పదవికి ఉండి శాసన సభ్యుడు రఘురామ కృష్ణరాజు పేరు ప్రతిపాదిస్తూ నామినేషన్లు



రఘురామ కృష్ణంరాజు తరపున ఉపసభాపతి పదవికి నామినేషన్లు దాఖలు చేస్తున్న దృశ్యం

**విజయవాడ,, నవంబరు 13,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి పదవికి ఉండి శాసన సభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు పేరును ప్రతిపాదిస్తూ బుధవారం మూడు నామినేషన్ దాఖలు అయ్యాయి. ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఉప సభాపతి పదవికి వీరి పేరు ఖరారు కావడంతో ఎన్డీఏ కూటమి మూడు పార్టీలకు చెందిన పలువురు మంత్రుల నేతృత్వంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర కు ఆయన తరపున నామినేషన్ పత్రాలను అందజేశారు. శాసన సభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు పేరుని ప్రతిపాదిస్తూ ఎన్డీఏ కూటమిలోని మూడు పార్టీల తరపున మూడు నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. టి.డి.పి. తరపున రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్, జనసేన తరపున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ మరియు బి.జె.పి. తరపున శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు వేరు వేరుగా సంతకాలు పెట్టి ఉప సభాపతి పదవికి ఉండి శాసన సభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు పేరును ప్రతిపాదిస్తూ మూడు సెట్ల నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. ఉప సభాపతి పదవికి నేటి ఉదయం జారీచేసిన నోటిఫికేషన్ లో నేటి ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల్లోపు నామినేషన్ పత్రాలు దాఖలు చేయాలనే నిబంధల మేరకు సాయంత్రం 4.30 గంటల సమయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగింది. నేటి సాయంత్రం 5.00 గంటల కల్లా నామినేషన్లు దాఖలు చేసే గడువు ముగియడంతో, ఎవరూ ఈ పదవికి నామినేషన్ దాఖలు చేయలేదు.

## ఎపి సహా తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే మరికొన్ని రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 13,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు ఎక్స్ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి న్యూఢిల్లీ వెళ్లే నెంబర్ 20805 ఆంధ్రప్రదేశ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్కు ఈ నెల 15 నుంచి 30వరకు,న్యూఢిల్లీ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20806 ఆంధ్రప్రదేశ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్కు ఈ నెల 17నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు అదనంగా మరో సెకెండ్ ఏసి బోగీ నుంచి ఏర్పాటు చేశారు. భువనేశ్వర్ నుంచి

బెంగళూరు వెళ్లే నెంబర్ 18463 ప్రశాంతి ఎక్స్ప్రెస్కు నేటి నుంచి(ఈ నెల 14నుంచి) 21వ తేదీ వరకు బెంగళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 18646ప్రశాంతి ఎక్స్ప్రెస్కు ఈ నెల 15 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు అదనంగా మరో రెండు ఏసి 3వ తరగతి బోగీలను ఏర్పాటు చేశామన్నారు.

# రేషన్ మాఫియాపై ఉక్కుపాదం

## - కూటమి అధికారంలోకి వచ్చాక 1010 కేసులు నమోదు
## - శాసనమండలిలో మంత్రి నాదెండ్ల మనోహార్



**అమరావతి, నవంబర్ 13, ప్రభాత'వార్త' :** బియ్యం అక్రమ రవాణా చేస్తున్న రేషన్ మాఫియాపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ వెల్లడించారు. శాసనమండలి సమావేశాల్లో బుధవారం ఆయన ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకోసం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమరవాణా చేస్తున్న వారిపై కూటమి అధికారంలోకి వచ్చాక 1010 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. విచారణ అనంతరం అక్రమార్కుల అరెస్టులు చేస్తామని హెచ్చరించారు. ఈ అక్రమరవాణాలో ఎండియూ ఆపరేటర్ ప్రమేయం వుందన్నారు. కాకినాడలో 13 రైస్‌మిల్లులపై గతంలో తనికీలునిర్వహించి క్రిమినల్ కేసులు నమోదు చేశామని, అక్రమ రవాణా అడ్డుకోటానికి చెక్‌పోస్టులు కూడా ఏర్పాటు చేశామన్నారు. సంస్కరణలో భాగంగా జాయింట్‌కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ, సివిల్‌సప్లై అధికారులను కలిసి ఎన్‌ఓసి సర్టిఫికెట్ వుంటేనే పోర్ట్ అధికారులు బియ్యం ఎగుమతికి అనుతిస్తారన్నారు. రాష్ట్రంలో ఒకకోటి 48 లక్షల మంది రేషన్ కార్డుదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రతికుటుంబాన్ని ఆదుకోవాలనే ఆలోచనతో ఉచిత బియ్యాన్ని అందిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం రు.43ల 40 పైసలకు కొనుగోలుచేసి పేద ప్రజలకందిస్తున్న బియ్యాన్ని అక్రమ రవాణా చేయకుండా ప్రజలు కూడా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రైస్‌మిల్లులన్నింటిపై జరుగుతున్న తనిఖీల్లో భాగంగా ఇటీవల కృష్ణా, గుంటూరు గోదావరి, పల్నాడుజిల్లాల్లో తానే స్వయంగా తనిఖీలు చేశామన్నారు. కాకినాడలో ఈసి చట్టం 1955 సెక్షన్ 67ఎ కింద మొత్తం 13కేసులు నమోదుచేశామన్నారు. అలాగే 51427110 మెట్రిక్ టన్నుల బియ్యంనిల్వలను స్వాధీనం చేసుకున్నామన్నారు. కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో, హైకోర్టు ఆదేశాల మేరకు నాన్‌పిడిఎస్ రైస్ 26488 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని 83కోట్ల 77లక్షల రూపాయల బ్యాంక్ గ్యారంటీతో విడుదల చేశామన్నారు. పిడిఎస్ రైస్ అక్రమ మళ్లింపులో కొంతమంది ఎండియు ఆపరేటర్ల ప్రమేయముందని, స్పష్టం చేశారు. అందులో భాగంగా కాకినాడు జాయింట్ కలెక్టర్ ఎనిమిదిమంది ఎండియు ఆపరేటర్లకు జరిమానా విధించారని, ఒక ఎండియు ఆపరేటర్‌ను తొలగించారన్నారు.

# రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రితో తాడిపత్రి ఎమ్మెల్యే భేటి

## - పెండేకల్లు కింద కాల్వలు పూర్తి చేయాలని మంత్రికి వినతి



మంత్రి రామానాయుడుని సచివాలయంలో కలిసిన ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి బుధవారం సచివాలయంలో రాష్ట్ర నీటి పాదరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిను ప్రత్యేకంగా కలసి తాడిపత్రి నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోమని కోరారు. ఈ మేర కు పూర్తి వివరాలతో మంత్రికి లేఖలు అందజేశారు. అదేవిధంగా పెండేకల్లు రిజర్వాయర్ దిగువ ఉన్నటి వంటి పూర్తి కానీ సాగునీటి కాలువలను త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చూడాలని కోరారు. ఈ కాలువలు పూర్తి అయితే పెండేకల్లు మొదలుకొని తాడిపత్రి మండలం బోడాయి పల్లి గ్రామం వరకు సాగునీరు అందించవచ్చునని మంత్రికి ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి వివరించారు. ఇందుకు మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందిస్తూ వాటికి ఉన్న అడ్డంకులు తొలిగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే తాడిపత్రి మున్సిపల్ జెసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం సౌత్ కెనాల్‌కి నీరు వచ్చే తుంపెర సెట్టర్లు వద్ద టిడిపి నాయకులు, అనుచరులతో కలిసి పర్యటించి అక్కడ నీటి ప్రవాహానికి అడ్డుగా ఉ న్నటి వంటి ముళ్ల పొదలు పరిశీలించి పూడిక తీత తీసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సౌత్ కెనాల్ వల్ల పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతల పల్లి బొప్పేపల్లి, చెరువులకు సాగునీరు అందించ వచ్చని జెసి ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు.

# జోలెపట్టి హెచ్‌ఎంసి కాలువ మరమ్మతు పనులు చేపడతా

## టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** జోల బట్టి రైతుల వద్దకు వెళ్లి నిధులు సమీకరించి హెచ్‌ఎంసి కాలువ మరమ్మత్తు పనులు చేపడుతానని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. చిన్నచిన్న పనులకు కూడా ప్రభుత్వంపై ఆధారపడకుండా రైతులు, గ్రామ ప్రజలు ఎక్కడికి అక్కడ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మరమ్మత్తు పనులు చేసుకోవాల్సిన అవసరం ఎ ంతైనా ఉందని అందరూ ప్రభుత్వం అంటే ఎలా అని ఆయన రైతులను ప్రశ్నించారు. అనంతపురంజిల్లా నార్పల మండలం తుంపెర గ్రామం వద్ద హెచ్‌ఎల్‌సి కాలువ డీప్ కట్‌ను బుధవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. సెట్టర్స్ సరిగా లేకపోవడం, కాలువలు గండి పడటాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సాగు,తాగునీరు లేకుంటే జీవనాధారం కష్టం అవుతుందన్నారు. రాబోవు కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువతకు ప్రధానంగా వ్యవసాయంమే ఆధారం అవుతుంది. భూములను అభివృద్ధి చేసుకుని సాగు కాలువలను మరమ్మత్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన రైతులకు సూచించారు. పుట్లూరు నుంచి తుంపెర గ్రామం వరకు ప్రతి రైతు వద్దకు వెళ్లి జోలపట్టి నిధులు సమీకరించి హెచ్‌ఎల్‌సి కాలువ మరమ్మత్తులు చేపడుతాం అన్నారు. మరమ్మత్తులు చేసి చివరి ఆయకట్టు వరకు హెచ్‌ఎల్‌సి నీరు తీసుకెళ్తాం అన్నారు. ఇందుకోసం ప్రతి రైతు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పంజాబ్ రాష్ట్రంలో రైతులు కాలువ మరమ్మత్తులు ఎలా చేపడుతారో రైతులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిల్ల నరసాయమ్మ కన్నుమూత



రాంపిల్ల నరసాయమ్మ

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** బ్రిటిష్ వారి పరిపాలనకు వ్యతిరేకంగా వారిని దేశం నుంచి తరిమికొట్టాలనే దృఢ సంకల్పంతో బాంబులు సైతం తయారుచేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు రాంపిల్ల నరసాయమ్మ బుధవారం ఉదయం కన్నుమూశారు. ఆమె వయసు 95 సంవత్సరాలు. ఆమె భర్త స్వర్గీయ రాంపిళ్ళ సూర్య నారాయణ కూడా ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు. నరసాయమ్మకి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె పెద్ద కుమారులు హనుమత్ పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ. రెండవ కుమారులైన రాంపిల్ల జయ ప్రకాష్ స్వాతంత్ర సమర యోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు .ఇక మూడవ కుమారుడు గౌరీ శివశంకర్ కొత్తపేటలోని ప్రముఖ దేవాలయమైన పంచముఖ ఆంజనేయ స్వామి వంశపారంపర్య ధర్మకర్తగా ఉన్నారు. కుమార్తె తమ్మిన గౌరీ బాయి వ్యాపార రంగంలో సేవలు అందిస్తున్నారు. స్వాతంత్ర పోరాట సమయంలో సాయుధ పోరాటం ద్వారా తెల్లదొరలను ఎదుర్కోవాలనే లక్ష్యంతో తన భర్త సర్దార్ రాంపిళ్ళ సూర్యనారాయణ తో కలిసి ఆయన అర్ధాంగిగా విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఎదురుగా ఉన్న కొండపై నరసాయమ్మ బాంబులు తయారు చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం నరసాయమ్మ సూర్యనారాయణ దంపతులపై బెజవాడ బాంబు కుట్ర కేసు పెట్టి అరెస్టు చేయడం జరిగింది. కొన్ని నెలలపాటు బ్రిటిష్ వారు నరసాయమ్మను జైలులో నిర్బంధించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో నాటి సమరయోధులతో కలిసి పెద్ద ఎత్తున పండుగ చేసుకున్న ఉదంతంలో నరసాయమ్మ పాల్గొన్నారు. అలాగే స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా గోవా దీవుల విముక్తి పోరాటంలో తన భర్త సూర్యనారాయణ తో కలిపి నరసాయమ్మ కూడా జైలు జీవితం గడిపారు. అప్పుడు జైలులో ఉన్న సమయంలో ఆమె రాంపిళ్ళ జయప్రకాష్ కు జన్మనిచ్చారు. అటుపై దేశ అభ్యున్నతికి గాంధీ మార్గమే ఉత్తమమని తలంచి గాంధీ దేవాలయాన్ని స్థాపించారు. గాంధీ దీక్షలను ప్రచారం చేశారు.

# శబరికి వచ్చే అయ్యప్ప భక్తులు మార్గదర్శకాలు పాటించాలి

## ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పి.ఎస్. ప్రశాంత్

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైనపంబా నదిని కలుషితం చేయకుండా శబరికి వచ్చే అయ్యప్ప భక్తులు కొన్ని మార్గదర్శకాలను పాటించాలని, సన్నిధానంలో స్వామి దర్శనానికి ఆన్ లైన్ లో టైమ్ స్లాట్ కేటాయించే సదుపాయాన్ని వినియోగించుకోవాలని ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు ఒక ప్రకటనలో వివరించింది. మండల మకరవిళక్కు 202425 సందర్భంగా దేవస్థానం ప్రధాన తంత్రీ జారీ చేసిన నియమ నిబంధనలను బోర్డు అన్ని రాష్ట్రాలకు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని అయ్యప్ప భక్తులకు ఒక ప్రకటన ద్వారా తెలియచేసింది. ప్రతిరోజూ సన్నిధానం చేరే భక్తుల సంఖ్య దాదాపు 70 వేల నుంచి 80 వేల వరకు ఉంటుందని అయితే, ఎంట్రీ పాయింట్ (ప్రవేశ ద్వారం) నుంచి కేవలం పది వేల మందికి మాత్రమే సన్నిధానం చేరే అవకాశం ఉన్నందున, భక్తులు ఆన్ లైన్ ద్వారా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని దేవస్థానం పేర్కొంది. భక్తులు ఆన్ లైన్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయాన్ని ఎంచుకోవచ్చని దేవస్థానం తెలిపింది. పంబ ఎంట్రీ పాయింట్ వద్ద బుకింగ్ సౌకర్యాన్ని వినియోగించుకునే భక్తులు ఆధార్ కార్డు తీసుకుని రావాలని, విదేశీ భక్తులైతే తమ పాస్ పోర్టు కాపీలను వెంట తీసుకుని రావాల్సి ందిగా పేర్కొంది. పవిత్రమైన పంబా జలాల్లో పర్యావరణాన్ని కాపాడటం కోసం ప్లాస్టిక్ ఇరుముడు కట్లను వినియోగించవద్దని దేవస్థానం తంత్రీ పేర్కొన్నారు. సన్నిధానం పవిత్రతను కాపాడుతూ ప్లాస్టిక్ వినియోగ రహిత వాతావరణాన్ని భక్తులు పాటించాలని తంత్రీ కోరారు. భక్తులు తమ దీక్షా వస్త్రాలను పంబా నదిలోకి విసిరి వేయరాదని, పంబా పవిత్రతను కాపాడుతూ, నదీ జలాలను పరిశుద్ధంగా ఉంచాలని దేవస్థానం కోరింది. భక్తుల సంఖ్య అధికంగా ఉండే దృష్ట్యా అందరికీ అయ్యప్ప దర్శనం జరిగేలా, ఏ ఒక్క భక్తుడు అయ్యప్ప దర్శనం చేసుకోలేకపోయాననే మాట రాకూడదనే దిశలో చర్యలు తీసుకుంటున్నామని, సహకరించాలని బోర్డు అధ్యక్షుడు పి.ఎస్. ప్రశాంత్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



వర్మకు నోటీసులు ఇస్తున్న పోలీసులు

# చంద్రబాబు, పవన్, లోకేశ్ పై సోషల్ మీడియా పోస్టులు పెట్టిన రాంగోపాల్ వర్మ

## వర్మకు స్వయంగా నోటీసులు అందించిన పోలీసులు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాత వార్తప్రతినిధి:** సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ప్రకాశం జిల్లా పోలీసులు నోటీసులు జారీ చేశారు. నేడు హైదరాబాద్ వెళ్లిన ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు... హైదరాబాదులోని రామ్ గోపాల్ వర్మ నివాసంలో నోటీసులు అందించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ పై అభ్యంతరకర పోస్టులు పెట్టారంటూ వర్మపై టీడీపీ మద్దిపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రామలింగం ఫిర్యాదు చేశారు. దాంతో ఆయనపై మూడ్రోజుల కింద మద్దిపాడు పోలీస్ స్టేషన్ లో ఐటీ చట్టం కింద కేసు నమోదైంది. ఈ క్రమంలో, నవంబరు 19న మద్దిపాడు పీఎస్ లో విచారణకు రావాలంటూ పోలీసులు ఇవాళ నోటీసులు అందించారు. వర్మ స్వయంగా నోటీసులు అందుకున్నారు.



# అమర రాజాకు 12 బంగారు పతకాలు

**రేణిగుంట, నవంబరు 13 ప్రభాతవార్త:** రేణిగుంట మండలం కరకంబాడి అమర రాజా సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో శ్రీలంక దేశం కొలంబోలో క్వాలిటీ కంట్రోల్ పోటీల్లో 12 బంగారు పతకాలు లభించాయి. దాదాపు ప్రపంచ వ్యాప్తంగా 14 దేశాల నుంచి 800 టీములు 5 వేల మంది సభ్యులు పోటీల్లో పాల్గొన్నాయి. పోటీల్లో పాల్గొన్న అమర రాజా టీం సభ్యులు అమరరాజా సంస్థ ఉద్యోగుల భద్రత కోసం చేపడుతున్న చర్యలు, ఉత్పత్తుల సమయంలో ఉద్యోగులకు కల్పిస్తున్న భద్రత తదితర అంశాలను చక్కగా వివరించారు. కాలుష్య రహిత విధానంతో ఉత్పత్తులు ఎలా దిగుమతి చేయాలో అద్భుతంగా ప్రసంగించారు. పతకాలు రావడానికి కృషి చేసిన అమర రాజా సంస్థ సభ్యులకు, ఉద్యోగులకు, కార్మికులకు, అమర రాజా సంస్థల పౌండర్ చైర్మన్ గల్లా రామచంద్రనాయుడు, చైర్మన్ గల్లా జయదేవ్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ హార్షవర్ధన్ గౌరినేని, చీఫ్ ఆపరేషన్ మేనేజర్ నరసింహానాయుడు, అమర రాజా సంస్థల యాజమాన్య ప్రతినిధులు, వివిధ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీలు అభినందిస్తూ ప్రతి విజయం తమ సంస్థ పని సంస్కృతి అయిందని అమర రాజాకే నిదర్శనమని తెలిపారు.

# టిడిపి హాయాంలో 1.5లక్షల టీచర్ పోస్టులు భర్తీ

## మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబర్ 13,ప్రభాతవార్త :** ప్రజాదర్బార్‌లో డిఎస్సీ 1998క్వాలిఫైడ్ అభ్యర్థులు నన్ను కలిశారు.1998డిఎస్సీ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న 4,534పోస్టుల్లో 3939పోస్టులు భర్తీచేశారు. ఇంకా 595పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది,ఇంకా ఎక్కువ ఉన్నాయని సభ్యులు చెబుతున్నారు.పరిశీలించి న్యాయం చేస్తామని రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు.1998డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు పోస్టింగ్స్ విషయమై బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ ఎంటిఎస్ కింద నియమితులైన అభ్యర్థులకు నిబంధల ప్రకారం ఎటువంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఉండవు,వారికి రిటైర్‌మెంట్ వయస్సు 60సంవత్సరాలు సభ్యులు లేవనెత్తిన సమస్యపై ముఖ్యమంత్రితో చర్చించి ని ర్ణయం తీసుకుంటాం.గతంలో టిడిపి ఎప్పుడు అధికారంలో ఉన్నా విద్యను బాధ్యతగానే చేపట్టింది.గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 11డిఎస్సీలు, నిర్వహించి 1.5లక్షల టీచర్ పోస్టులు భర్తీచేశం.అందులో 9డిఎస్సీలు చంద్రబాబు హాయాంలోనే నిర్వహించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం మెగా డిఎస్సీ ఫైలుపైనే పెట్టారు.అభ్యర్థుల విన్నపాల మేర తొలుత టెట్ నిర్వహించారు.త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళలో ఒక్కటీచర్ పోస్టు కూడా భర్తీచేయలేదు.గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి కి ప్రజలు 93శాతం సీట్లు ఇచ్చారు.నిరుద్యోగులంతా మనవైపు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ముఖ్యమంత్రి నన్ను ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా నియమించారు.ఇచ్చిన హామీ మేరకు ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళతాం. గతంలో డిఎస్సీపై పడిన కేసులను స్టడీ చేసి,లీగల్ లిటిగేషన్ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించాం,. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరలో బెస్ట్ డిఎస్సీ నోటిపికేషన్ ఇస్తాం.వచ్చే ఏడాదికి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీచేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# రాష్ట్ర డిప్యూటీ స్పీకర్‌ను అభినందించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు



రఘురామకృష్ణమరాజును సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా నియమితులై ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజును బుధవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లా శాసనసభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంపై గతంలో రఘురామకృష్ణమరాజు ఎంపిగా పలు విమర్శలు గుప్పించి ఫైర్ రబాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. ఎన్నికల ముందే వైసీపీ నుంచి టిడిపిలోకి చేరి ఉ ండి నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మంత్రి సత్యకుమార్ యాదవ్, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడైన మడకశిర ఎ మ్మెల్యే ఎంఎస్.రాజు, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం తదితరులు డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన రఘురామకృష్ణంరాజుకు పట్టు శాలువా, బొకేతో అభినందించారు.

# ఉద్యోగ భద్రత కల్పించండి ఔట్‌సోర్సింగ్ గురుకుల టీచర్ల వేడుకోలు

**విజయవాడ, నవంబర్ 13, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. బుధవారం విజయవాడ ధర్నా చౌక్‌లో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు నిర్వహించిన కార్యక్రమంలో ఏపిటిడబు ్యఆర్‌ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ నేత జె మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు.

ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్‌సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

# వేదమంత్ర పఠనంతో ప్రత్యేక పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 13, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు బుధవారం నిర్వహించారు. కైశిక ద్వాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. సహస్ర దీపాలంకరణ సేవలో విజయవాడ డిసిపి గౌతమి శాలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఇక బిల్వార్చన సేవను ఈనెల 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

# ప్రశ్నోత్తర సమావేశం నిర్దిష్ట వ్యవధికి పరిమితమైంది, దీర్ఘ ప్రసంగాలకు కాదు :అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ నవంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశ్నోత్తర సమావేశం నిర్దిష్ట వ్యవధికి పరిమితమైందని ఏపీ అసెంబ్లీ స్పీకరు అయ్యన్న పాత్రుడు స్పష్టం చేసారు.ముందు రాసిచ్చిన ప్రశ్నలకు మంత్రులు క్లుప్తంగా సూటిగా బదులిస్తారన్నారు.ఒన అంశంపై ప్రశ్నించడమంటే ప్రసంగాలు చేయడం కాదని,విషయాన్ని మరిచి మరో దిశకు పోవడం సరికాదన్నారు.ఎంఎల్‌ఏలు అడిగిన ప్రతి ప్రశ్నకు అవునయితే అవును,కాదంటే కాదు,సమస్యల పరిష్కారంపై మంత్రులు లిఖిత పూర్వకంగా బదులిస్తారన్నారు.ఈ విషయాన్ని ఎంఎల్‌ఏలు గ్రహించాలన్నారు.జీరో అవర్ సమయం ఇవ్వాలన్నారు.ఇక ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం రెండవ రోజున ఉదయం 9 గంటలకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి,.ప్రభుత్వం అసెంబ్లీలో మూడు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఏపీ పంచాయితీ రాజ్ బిల్లు-2024ను అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తరపున మంత్రి పొంగూరు నారాయణ ప్రవేశపెట్టారు. ఏపీ మున్సిపల్ బిల్లు-2024 ను మంత్రి నారాయణనే అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల బిల్లు -2024ను అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు.అవర్‌తో అసెంబ్లీ ప్రారంభం అయింది. ఇవాళ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు సమయం జరిగింది.. చింతలపూడి ఎత్తిపోతల పథకం, వీధికుక్కల బెడద గ్రామవార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు ,విశాఖలో మెట్రోరైల్ నిర్మాణం ఇరిగేషన్ కాలువల



ఆధునీకరణ రాష్ట్రంలో జాతీయ విద్యాసంస్థలు ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీల భర్తీ గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, డీఎస్సీ -1998 అంశాలపై ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి.వీధి కుక్కల బెడదపై శాసనసభ్యులు మందరపు విజయ్‌కుమార్,బత్తుల బలరాయకృష్ణ ప్రశ్నించారు.శాసనసభ్యులు కూనరవికుమార్, మిరియాల శిరీషాదేవి,రెడ్డప్పగారి మాధవి,తంగిరాల సౌమ్య, నీలవాల విజయశ్రీ, గౌరు చరితా రెడ్డిలు మహిళా రక్షణ కార్యదర్శుల సేవలను సరిగ్గా వినియోగించడానికి ప్రభుత్వం చేపట్టే చర్యల గురించి ప్రశ్నించారు.సచివాలయాల్లోని మహిళా పోలీస్ జాబ్ చార్ట్ పై అసెంబ్లీలో చర్చకు వచ్చింది. మహిళా పోలీసులకు పోలీసు శాఖతో సంబంధం ఉందా అని ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రశ్నించారు. వారు పనిచేసేది ఎంపీడీవో కానీ సెలవు ఇవ్వాల్సింది లోకల్ సీఐ అని ఆ గందరగోళాన్ని నివారించాలని కోరారు. సరైన శిక్షణ కూడా లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా పోలీసులను ఉమెన్ వెల్ఫేర్ శాఖలో కొనసాగించాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. సభ సూచనలను తీసుకుని పోలీసు శాఖతో చర్చించి మహిళా పోలీసుల కొత్త జాబ్ చార్ట్ ఇస్తామని హోం మంత్రి అనిత వివరించారు. రాష్ట్రంలో మహిళ,పిల్లలపై మానభంగాలు, హత్యలు, దాడులు పెరిగిన విషయం వాస్తవమా అని ఎంఎల్‌ఏలె దాసరి సుధ, తాటిపర్తి చంద్రశేఖర్, బి,విరుపాక్షి ప్రశ్నించారు. కాంప్రమెబిలి ప్లాన్, విశాఖ మెట్రో రైలు గురించి పల్లా శ్రీనివాసరావు,పీజీవీఆర్ నాయుడు,వెలగపూడి రామకృష్ణ ప్రశ్నించారు ఎర్రకాలువకు వరదల్లో కలిగిన నష్టంపై తాడేపల్లి గూడెం ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రశ్నించారు.

14-11Pg5.qxd:14-11Pg5.qxd 1/1/02 6:06 AM Page 1





# మస్క్, వివేక్ రామస్వామిలకు ప్రత్యేక బాధ్యతలు

## 'డోజ్' ప్రభుత్వ శాఖలో వీరికి కీలక విధులు

**వాషింగ్టన్, నవంబరు 13:** అమెరికా కొత్త అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికయిన డొనాల్డ్ ట్రంప్ తనకు ఎన్నికల్లో సంపూర్ణ మద్దతునిచ్చి పనిచేసిన టెస్లా అధినేత ఎలాన్‌మస్క్, మాజీ అధ్యక్ష అభ్యర్థి వివేక్‌రామస్వామిలు తాను కొత్తగా ఏర్పాటుచేయబోయే ప్రభుత్వ సామర్థ్యం పెంపుశాఖను పర్యవేక్షిస్తారని అన్నారు. ఇందుకు ప్రభుత్వం 'డోజ్' అనే కొత్తపేరును కూడా పెట్టారు. మస్క్ ఫేవరేట్ క్రిప్టోకరెన్సీ డోజి కాయిన్ నుంచి ఈ పేరును తీసుకున్నట్లుగా ఉంది. ప్రభుత్వం బయటనుంచి వీరిద్దరూ కూడా తనకు సలహాలు, మార్గనిర్దేశనంచేస్తారన్నారు. ఆఫీస్ ఆఫ్‌మేనేజ్‌మెంట్ బడ్జెట్ నిర్వహణ వంటి అంశాలతోపాటు భారీ ఎత్తున నిర్మాణాత్మక సంస్కరణల్లో కూడా తనకు సహకరిస్తారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూడా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ప్రక్రియను కూడా వీరే చూస్తారన్నారు. తన ఈ నిర్ణయం ప్రభుత్వ వ్యవస్థలకు షాక్ తగలవచ్చని కూడా ఆయన అన్నారు. ఫెడరల్ ఎడ్వయిజరీ చట్టం పరిధిలో వీరుపర్యవేక్షించే శాఖ ఏర్పాటవుతుందని ఈ చట్టంలోని నిబంధనలు డోజ్ ఎలా పనిచేయాలని, ఎలా సలహాలివ్వాలన్నదికూడా చెపుతుందన్నారు. ప్రస్తుతం ట్రంప్ అంచనాల ప్రకారం బిలియనీర్ మస్క్, వివేక్‌రామస్వామిలు అధికార యంత్రాంగం ప్రక్షాళన, మితిమీరిన నిబంధనల కోత, అనవసర ఖర్చుతగ్గింపు, ఫెడరల్ ఏజెన్సీల పునర్నిర్మాణం వంటి వాటిని పర్యవేక్షిస్తారు. వీరిద్దరూ నాపాలనకు మార్గం సులువుచేస్తారని ట్రంప్ అన్నారు. అలాగే నేషనల్ ఇంటెలిజెన్స్ మాజీ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్‌నున సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అమెరికన్ల అందరి రాజ్యాంగ హక్కులకోసం నిర్భయమైన పోరాటయోధుడిగా రాట్‌క్లిఫ్ నిలుస్తారని భావిస్తున్నట్లుట్రంప్ వ్యాఖ్యానించారు.

ఆర్కన్సాస్ మాజీ గవర్నర్ మైక్ హుక్ అబీని ఇజ్రాయెల్ రాయబారిగా ఎంపికచేసారు. రక్షణ శాఖ కార్యదర్శి బాధ్యతలను ఫాక్స్ న్యూస్‌లో హోస్ట్‌గా కొనసాగుతున్న పీట్ హెగ్సెత్‌కు అప్పగించామన్నారు. వివేక్‌రామస్వామి తన ఎన్నికలప్రచారాన్ని జనవరిలోనే నిలిపివేసి ట్రంప్‌కు మద్దతుగా నిలిచారు. అలాగే బిలియనీర్ మస్క్‌సైతం ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారంచేసి ట్రంప్‌కు మద్దతుగా నిలిచారు. అమెరికాలోప్రభుత్వ ఉద్యోగులు సహజంగానే వారి ఆస్తులు, ఆదాయవనరులనున ముందుగానే ప్రకటించాల్సి ఉంటుంది.

అలాగే వారికి ఉన్న వివిధ ఖాతాలు కూడా ప్రభుత్వానికి తెలియజేయాల్సి ఉంటుంది. అయితేమస్క్ రామస్వామిలను ఫెడరల్ వర్కర్లుగా పరిగణించనందున వారు వీటిని బహిర్గతంచేయాల్సిన అవసరం కూడా లేదు. నైతిక పరిమితులపరిధిలోని వీరు రారని రిపబ్లికన్లు చెపుతున్నారు.



# వయనాడ్‌ను పర్యాటకకేంద్రంగా మారుస్తాం

## కరపూ్పజవద్ద పొడవైన జిప్‌లైన్ సవారీచేసిన రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, నవంబరు 13:** వయనాడ్ ఉప ఎన్నికలో సోదరిని గెలిపించేందుకు విస్తృత ప్రచారానికి వచ్చిన ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ కేరళలోని అత్యంత పొడవైన జిప్‌లైన్‌పై సవారీచేసారు. కొండచరియలు విరిగిపడి ప్రకృతి విలయానికి గురయిన వయనాడ్‌లో పర్యాటకరంగం వృద్ధికి తనవంతు కృషిచేస్తానంటూ ఈజిప్‌లైన్‌ను రైడ్‌చేసారు. ఈ జిప్‌లైన్ కరపూజా డ్యామ్ ప్రాంతం వద్ద ఉంది. ఇక్కడ కొందరు స్థానికులతో తాను మరింత చేరువయ్యాయనని, ఇటీవలి సవాళ్లలో వారు తమను ఎప్పుడూ కూడా వారు వీడి వెళ్లలేదన్నారు. అతిపెద్ద జైంట్ స్వింగ్‌ను కూడా అక్కడ ఏర్పాటుచేసారని, డ్రాప్ టవర్, థ్రిల్లింగ్ జిప్‌లైన్ వంటివి ఈప్రాంతంలో పర్యాటకులను ఎక్కువ ఆకర్షిస్తాయని రాహుల్‌అన్నారు.తాను స్వయంగా జిప్‌లైన్ సవారిచేసానని, ఈ జిప్‌లైన్‌రైడ్ ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తుందని ఆయన అన్నారు. ప్రకృతి భీభత్సం జరిగినా వయనాడ్‌లో పర్యాటకరంగం అభివృద్ధికి ఎన్నో వనరులున్నాయని ఎట్టి పరిస్థితుల్లోను పర్యాటకానికి విఘాతం కలుగనీయబోమని ఆయన అన్నారు. జిప్‌లైన్ ఛాలెంజ్‌చేస్తూ ఆయన తన సోదరి ప్రియాంకను కూడా ఆహ్వానించారు. ఇప్పటికే తన ఎన్నికల ప్రచారంలో వయనాడ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని తన సోదరిని సవాల్‌చేసారు. వయనాడ్ ఉప ఎన్నికలో అనేక చోట్ల ఈ ప్రకృతివిలయం బాధితుల కుటుంబాలు ఎందరో క్యూల్లో నిలుచుని ఓట్లువేసేందుకు రావడం కనిపించింది.

వారి ఇరుగు పొరుగువారు, సన్నిహిత మిత్రులుఎందరో స్వచ్ఛందంగా పోలింగ్‌కు వచ్చారని, ఈ ప్రకృతి విలయం బాధితులకోసం ప్రత్యేక వాహనాలను కూడా ఏర్పాటుచేసారు. వారు తాత్కాలికంగా నివసిస్తున్న ప్రాంతాల నుంచి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటువేసి మళ్లీ తిరిగి వెళ్లేందుకు ఈవాహనాలను ఏర్పాటు చేసారు.



# లంచాలకు వాయిదాలే!

## యుపిలో విజిలెన్స్‌కు చిక్కిన మైనార్టీశాఖ ఉద్యోగి

**బరేలి, నవంబరు 13:** ప్రభుత్వ అధికారులు లంచం తీసుకోవడం షరామామూలుగానే ఉత్తరాదిలో పరిగణిస్తారు. అడిగినంత ఇవ్వక పోతే పనులు జరగవంటూ ఖరాఖండిగా చెపుతారు. ఒక ప్రభుత్వ అధికారిఅయితే వాయిదాల పద్ధతిలో లంచాలు వసూలు చేస్తున్నట్లు అవినీతినిరోధక శాఖ అధికారుల దృష్టికి వచ్చింది. అడిగినంత ఇచ్చుకోలేనని వ్యక్తి చెప్పడంతో వాయిదాలపద్ధతిలో ఇవ్వాలని ఐడియా ఇచ్చాడు. దీనితో మొదటివిడత వాయిదా సొమ్ము తీసుకుంటుండగా విజిలెన్స్ అధికారులకు అడ్డంగా బుక్కయ్యాడు. ఉత్తర ప్రదేశ్‌లోని బరేలిలో ఈ సంఘటన జరిగింది. బరేలిలోని మదర్సా మంజురియా అక్తరుల్ ఉలూమ్‌కు చెందిన ఆరిఫ్ రాజ్‌పురానుంచి వసుంధర గ్రామానికి మదర్సాను తరలించేందుకు మైనార్టీ సంక్షేమశాఖకు దరఖాస్తుచేసాడు. వక్ఫ్‌సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ ఆసిఫ్ ఆఫైల్‌ను ఆరునెలలు పెండింగ్‌లోపెట్టాడు. ఫైల్ ఉన్నతాధికారులకు పంపించాలంటే తనకు లక్ష రూపాయలు లంచం కావాలన్నాడు. ఒకేసారి అంత సొమ్ము ఇచ్చుకోలేనని ఆరిఫ్ చెప్పడంతో ఆ ఉద్యోగి ఆసిఫ్ వాయిదాల్లో ఇవ్వాలని డిమాండ్‌చేసాడు. ఆరిఫ్ ఇక గత్యంతరంలేక విజిలెన్స్ అధికారులను ఆశ్రయించి తన గోడును వెళ్లగక్కాడు. ఈనేపథ్యంలో అధికారి ఆసిఫ్‌ను బరేలిలోని వికాస్‌భవన్‌లో ఉన్న మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో ట్రాప్‌చేసేందుకు ప్లాన్‌చేసారు. తొలివాయిదా లంచంకింద 18వేలు తీసుకుంటుండగా ఆ అధికారిని నేరుగా పట్టుకున్నారు. ఆతడిని అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిస్తే కోర్టు రిమాండ్ విధించింది.

# జమ్ముకాశ్మీర్‌లో 119 మంది విదేశీ ఉగ్రవాదులు



## నిఘా ఏజెన్సీల నివేదికలు

**శ్రీనగర్, నవంబరు 13:** జమ్ముకాశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నాయి. సరిహద్దుల్లోకి చొరబడటంమాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కుని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థానికంగా తక్కువమంది మాత్రమే సహకరిస్తున్నట్లుసైన్యం అంచనావేస్తోంది. ప్రస్తుతం జమ్ముకాశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు క్రియాశీలకంగా ఉన్నారని నిఘా ఏజెన్సీలు వెల్లడించాయి. ఇందులో 79 మంది పీర్‌పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులున్నట్లు అంచనా. పీర్‌పంజాల్‌కు దక్షిణాన 40మంది ఉగ్రవాదులు చురుకుగా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా ఆరుగురు స్థానిక ఉగ్రవాదులున్నారు. నిఘా ఏజెన్సీల సమాచారం మేరకు ప్రస్తుత ఏడాది ఇప్పటివరకూ 25 ఉగ్రవాద సంఘటనలు రికార్డు అయ్యాయి. ఈ ఘటనలో24 మంది జవాన్లు అమరులయ్యారు. గత ఏడాది కూడా 27 మంది జవాన్లు అమరులయ్యారు. ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతం కాగా వీరిలో అంటీరియల్‌లో 45 మందినియంత్రణ రేఖవద్ద 16 మంది మృతిచెందినట్లు నిఘా ఏజెన్సీలు వెల్లడించాయి. వాస్తవాధీన రేఖవద్ద కూడా మరో 16మంది మృతిచెందితే మొత్తంగా వీరిలో 21 మంది పాక్ ఉగ్రవాదులున్నట్లు నిఘా వేగులు చెపుతున్నారు. ఇక ఉత్తరకమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవి సుచీంద్రకుమార్ వైట్‌నైట్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతను సమీక్షించారు.

అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదులకోసం ఆపరేషన్ ముమ్మరంచేయాలనిభద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదులాచూకీకోసం సైన్యం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. యాంటీటెర్రర్ కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని ఉత్తర మాండ్ చీఫ్ ఆర్మీని కోరారు.

# పోలింగ్‌కేంద్రంలో ఎస్డీఎంను కొట్టిన స్వతంత్ర అభ్యర్థి



**జైపూర్, నవంబరు 13:** ఎన్నికల వేళ రాజస్థాన్‌లోని పోలింగ్ కేంద్రంలో స్వతంత్ర అభ్యర్థి నరేష్‌మీనా ఒక సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్‌పై చేయిచేసుకోవడం సంచలనం కలిగించింది. డియోలి ఉనియారా నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న నరేష్‌మీనా పోలింగ్‌కేంద్రంవద్దనే ఎస్‌డిఎంను బయటికి తీసుకుని వచ్చి ఆతడిని పట్టుకుని మరి కొడుతుండటం విడియోలు వైరల్ అయ్యాయి. సమ్రవత పోలింగ్‌కేంద్రం వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. మీనా పోలింగ్‌కేంద్రంలోనికి వెళుతుండగా పోలీసులు ఆయన్ను అడ్డుకునేలోపే ఎస్‌డిఎం అమిత్‌చౌదరి ఆయనకు ప్రోటోకాల్ నిబంధనలు వివరిస్తున్న సమయంలోనే మీనా ఆయనపై చేయిచేసుకున్నారు. మాజీ కాంగ్రెస్ నాయకుడయిన మీనా ఇటీవలే రెబెల్‌గా పోటీచేస్తుండటంతో పార్టీ సస్పెండ్‌చేసింది. అదే నియోజకవర్గానికి పోటీగా కాంగ్రెస్ అభ్యర్థి కస్తోర్‌చంద్‌మీనాను పోటీకి దించింది. అయితే నరేష్‌మీనా భారత్ ఆదివాసిపార్టీ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకిదిగారు. ఆ కేంద్రంలో పోలింగ్ విధులకు నియమితుడయిన ఎస్డీఎం ముగ్గురిని ఓటుహక్కుకను అనుమతించాడు. అక్కడినుంచే వివాదానికి దారితీసింది. మొత్తం పోలీస్ ఫోర్స్ మమ్మల్ని చుట్టుముట్టిందని ఇలాంటి ఓటింగ్‌ను ప్రజలు తనకు అనుకూలంగా ఓట్లువేసి వారికి బుద్ధిచెప్పాలంటే ఎక్స్‌లో పోస్టులుపెట్టారు.

డియోలి ఉనియారా స్థానానికి ఉప ఎన్నిక పోలింగ్ అనివార్యం అయింది. కాంగ్రెస్ నాయకుడు హరీష్ చంద్రమీనా 2018,2023 ఎన్నికల్లో గెలిచి లోక్‌సభకు వెళ్లడంతో ఆయన స్థానం భర్తీకి ఉప ఎన్నికను నిర్వహిస్తున్నారు. రాజస్థాన్‌లో ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలజరుగుతున్నాయి.

డియోలి ఉనియారా స్థానంలో అత్యంతభద్రత మధ్య పోలింగ్ ప్రారంభం అయింది. తొమ్మిదివేలమంది సిబ్బందిని నియమించారు. 1914 పోలింగ్‌కేంద్రాల్లో క్యూలు కట్టిన ఓటర్లు ఓటుహక్కువినియోగించుకున్నారు. 69 మంది అభ్యర్థులు నియోజకవర్గంలో ఒకరికి ఒకరు గట్టిపోటీ ఇచ్చుకుంటున్నారు. ఈనెల 23వ తేదీ ఓట్లలెక్కింపు జరిగి అదే రోజు ఫలితాలు వెల్లడి అవుతాయి.

# శరద్‌పవార్ ఫొటోలు, వీడియోలు ఎన్నికల ప్రచారంలో వినియోగించొద్దు

## ఎన్సీపి చీఫ్ అజిత్ పవార్‌ను ఆదేశించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 13:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఎన్సీపి చీఫ్ అజిత్ పవార్‌కు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. ఎన్సీపి వ్యవస్థాపకుడైన శరద్‌పవార్ ఫొటోలు, వీడియోలు ఎన్నికల ప్రచారంలో వినియోగించవద్దని ఆదేశించింది. అలాగే సొంతకాళ్లపై నిల్చోవడం నేర్చుకోవాలని చురకలు వేసింది. గతేడాది ఎన్సీపి నుంచి చీలిపోయి మెజారిటీ ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి, షిండే సర్కార్‌కు మద్దతు పలికిన అజిత్ పవార్ డిప్యూటీ సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆయన వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు మంత్రులయ్యారు. దాంతో పార్టీ రెండుగా చీలిపోగా అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా ఎన్నికల సంఘం గుర్తించిన సంగతి తెలిసిందే. అసెంబ్లీలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు కలిగిన అజిత్ వర్గమే పార్టీ చిహ్నాం. ఎన్నికల గుర్తును దక్కించుకుంది. అయితే ప్రస్తుతం జరుగుతోన్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీనియర్‌పవార్ దృశ్యాలను వాడుతున్నారని ఆరోపిస్తూ ఆయన మద్దతుదారులు సుప్రీంను ఆశ్రయించారు. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది.

# ముఖ్యమంత్రి షిండే బ్యాగేజి తనిఖీచేసిన ఎన్నికల అధికారులు



**ముంబయి, నవంబరు 13:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో మొత్తం బ్యాగేజిని ఎన్నికల అధికారులు తనిఖీలుచేసారు. మా లగేజితోపాటు హెలికాప్టర్, ప్రైవేటు జెట్ కార్లు అన్నింటినీ తనిఖీచేసారని, నిష్పాక్షికంగా జరిపితే మాకు అభ్యంతరం లేదని, సీఎం షిండే, డిప్యూటి సిఎంలను కూడా అలాగే తనిఖీలుచేయాలని థాకరే విమర్శల దాడిచేసిన సంగతి తెలిసిందే. అజిత్‌పవార్;దేవేంద్ర ఫడ్నవిస్‌లు ఇప్పటికే 25 కోట్లు చేరవేసారని సేన యుబిటినేత సంజయ్ రౌత్ ఆరోపణలుతో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఈ తనిఖీలు నిర్వహిస్తామని చెప్పిన కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు మహారాష్ట్రముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే బ్యాగేజిని కూడా తనిఖీలుచేసారు. అలాగే మహారాష్ట్ర బిజెపి ఎక్స్‌లో ఫోటోలు పోస్టుచేసింది. వీటిలో డిప్యూటి సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ బ్యాగ్‌లను కూడా తనిఖీచేస్తున్నట్లు కనిపించింది. అలాగే హెలికాప్టర్ ఎక్కుతున్న సమయంలో డిప్యూటి సిఎం అజిత్‌పవార్ బ్యాగేజిని కూడా ఎన్నికల అధికారులు తనిఖీలుచేసారు. ఇక తాజాగా బుధవారం మధ్యాహ్నం పాల్‌ఘర్ జిల్లాలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే బ్యాగేజిని కూడా తనిఖీలచేసారు.



# హిందీ సహా భారతీయ భాషల్లో అందుబాటులోకి వైద్య విద్య

**లక్నో, నవంబరు 13:** త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని రాబోయే అయిదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకుపైగా ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు బడుగు బలహీన వర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. బీహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగాదర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బీహార్‌లో నితీష్‌కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు.

# 'కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకూడదు'

**న్యూఢిల్లీ, నవంబరు 13:** వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చే కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకూడదని కేంద్రం హెచ్చరించింది. కోచింగ్ కేంద్రాలు చేసే 100 శాతం జాబ్ గ్యారెంటీ, 100 శాతం సెలెక్షన్ వంటి తప్పుడు ప్రకటనలను నియంత్రించేందుకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ విషయంలో కేంద్ర వినియోగదారుల భద్రత సంస్థకు అనేక ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తమ సక్సెస్ రేటు, సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తీసుకున్న కోర్సులు మొదలైన విషయాల గురించి కోచింగ్ సెంటర్లు ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల నుంచి కొంత సమాచారాన్ని దాస్తుండడం మేము గమనించాము. అందువల్ల వాటి నిర్వాహకుల కోసం పలు మార్గదర్శకాలు రూపొందించాము అని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే వెల్లడించారు.



కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ప్రకటనలనేవి వినియోగదారుల హక్కులను దెబ్బతీయకూడదని ఆమె అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటికి ఇప్పటికే జరిమానాలు విధించామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారికి వినియోగదారుల రక్షణ చట్టం కింద పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తామని అధికారులు పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లు అందించే కోర్సులు, వాటి వ్యవధికి సంబంధించి తప్పుడు ప్రకటనలు చేయకూడదు. అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనతర్వాత వారిరాత పూర్వక అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్‌లు అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉపయోగించ కూడదు. కోర్సుల గురించి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలి. చాలా మంది యూపిఎస్సీ అభ్యర్థులు సొంతంగా చదువుకొని ప్రిలిమ్స్, మెయిన్స్ క్లియర్‌చేసి, కేవలం ఇంటర్వ్యూలకు మాత్రమే కోచింగ్ తీసుకుంటారు. అటువంటి విషయాలను కోచింగ్ సెంటర్లు బహిరంగంగా తెలియజేయాలి. ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులు తమ వద్ద ఏ కోర్సులో శిక్షణ తీసుకున్నారో తెలియజేయాలి. చట్టబద్ధంగా అనుమతి తీసుకున్న భవనాల్లో మాత్రమే కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, భద్రత కల్పించాలి.

# రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రమాదకర కుట్రలు

## జార్ఖండ్‌ప్రచారంలో ప్రధానిమోడీ

**దేవ్‌ఘర్, నవంబరు 13:** రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ప్రమాదకర ఉద్దేశ్యాలు బయటపడుతున్నాయని ప్రధాని మోడీ ఆరోపించారు. జార్ఖండ్ ఎన్నికలప్రచారంలో ప్రసంగించిన ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లపై కాంగ్రెస్‌పార్టీ కుట్రలుచేస్తోందన్నారు. ఎస్సీ,ఎస్టీ, ఒబిసి కులాల రిజర్వేషన్లను లాగేసుకోవాలని కాంగ్రెస్ పార్టీచూస్తోందని ఆరోపించారు. సారత్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో పదేపదే రిజర్వేషన్ విధానాలను వ్యతిరేకిస్తోందని కాంగ్రెస్ యువరాజయితే ఇప్పటికే రాజర్వేషన్లు ఎత్తివేస్తామని ప్రకటించేసారని గుర్తుచేసారు.

కాంగ్రెస్ పార్టీ సుప్రీం లీడర్ తండ్రి రాజీవ్‌గాంధీ సైతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారని అందువల్లనే ఆయన ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చవిచూసారన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకూ కూడా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో సరైనమెజార్టీ సాధించ లేకపోయిందని రిజర్వేషన్ల రద్దు అంశంపై ఇప్ప టికీ ఆ పార్టీ మేలుకోలేక పోతోందని జాలి పడ్డారు. ఇప్పటికీ రాష్ట్రాల్లోకూడా ఎస్సీఎస్టీ ఒబిసి జనాభాయే ఎక్కువ అనికాంగ్రెస్ అందువల్లనే అక్కడ తుడిచిపెట్టుకుపోతున్నదని అన్నారు. ఎస్సీ,ఎస్టీ ఒబిసి కులాలను విభజిం చేందుకు కాంగ్రెస్‌కుట్రచేస్తోందని ఎన్నికలపై వారి ప్రభావాన్ని తుడిచిపెట్టేందుకు ప్రణాళికలు రచిస్తోందని అన్నారు. మీకళ్లల్లో దుమ్ముకొట్టేం దుకు ప్రయత్నిస్తోందని, మీ సమిష్టిశక్తిని నిర్వీర్యం చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోందని అన్నారు. ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని, మేలుకోవాలని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రాంతీయ పార్టీలపై మోడీ మరింతగా ధ్వజమెత్తారు. జార్ఖండ్ ముక్తిమోర్చా, కాంగ్రెస్, రాష్ట్రీయజనతాదళ్ పార్టీలు కేవలం వారి సొంత కుటుంబాల శ్రేయస్సుకోసం మాత్రమే పనిచేసాయని రాష్ట్రంపై శ్రద్ధలేదని అన్నారు. జెఎంఎం అయినా, కాంగ్రెస్ అయినా,ఆర్జేడి అయినా కూడా వారి కుటుంబశ్రేయస్సే వారికి ముఖ్యమన్నారు. అయితే బిజెపి అయినా తానయినా కూడా మీ కుటుంబశ్రేయస్సే ముఖ్యమని భావిస్తామని అన్నారు. జార్ఖండ్‌లో ఉన్న వనరులను ఈ రెండుపార్టీలు దోపిడీచేస్తున్నాయన్నారు.

జెఎంఎం కాంగ్రెస్ మీజలాలను తరలించాయని, మీ అడవులను దోచేసాయని, మీ భూమిని తసనకరించాయని, మీ ఇసుక, మట్టి, మీ బొగ్గును సైతం చోరీచేసేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిజన పుత్రికలను అవమానిస్తున్నారని, ఒక గిరిజన పుత్రికను రాష్ట్రపతిని చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తే కాంగ్రెస్ పార్టీఆమెను ఓడించాలని శతవిధాలా ప్రయత్నించిందని, ఇప్పటికీ కూడా వారు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానిస్తూనే ఉన్నారని గుర్తుచేసారు. జార్ఖండ్‌లోని విదేశీయుల చొరబాట్లను పూర్తిగా కట్టడిచేస్తామన్నారు. సంతాల్ వంటిప్రాంతాల్లో ఈచొరబాట్లు మరింతగా పెరిగాయని, జెఎంఎం నేతలు వాటిని ప్రోతనసహిస్తున్నారన్నారు. రోటీ, బేటీ, మాటిల పరిరక్షణ బిజెపి కర్తవ్యం అని అన్నారు.

# కేన్సర్ వైద్యునిపై రోగి సహాయకుడి దాడి

**చెన్నై, నవంబరు 13:** తమిళనాడుప్రభుత్వ డాక్టర్‌పై ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన ఒక మహిళకుమారుడు కత్తితో దాడిచేసాడు. ఈ దాడిలో డాక్టరుకు ఏడు కత్తిపోట్లు తగిలాయి. యువకుడి తల్లికి ఇదే డాక్టర్ కేన్సర్ చికిత్సను అందిస్తున్నారు. తల్లితరపున సహాయకుడిగా ఆసుపత్రికి వచ్చిన ఈ యువకుడు ఆంకాలజిస్టు అయిన వైద్యునిపై దాడిచేసాడు.

వైద్యుడు కూడా గుండెజబ్బు ఉన్న మనిషి కావడంతో ఛాతి ఎగువ భాగంలో తీవ్ర గాయాలకు లోనయ్యాడు. ప్రస్తుతం ఆతడు ఐసియులో చికిత్సపొందుతున్నాడు. ఆయన పరిస్థితి ప్రస్తుతం స్థిరంగానే ఉందని ఆరోగ్యమంత్రి మా సుబ్రహ్మణియన్ చెప్పారు. సీనియర్ డాక్టర్ ఒకరు మాట్లాడుతూ తన సహచరునికి పేస్‌మేకర్ అమర్చారని ఆయన తలవెనుకవైపున ఇపుడు కత్తిగాటుపడిందని పొత్తికడుపులో కూడా కత్తిపోట్లు ఉన్నట్లు తెలిపారు. ఔట్‌పేషెంట్ విభాగంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు వెంటనే అప్రమత్తం అయి ఆతడిని అరెస్టు చేసారు.

కలైనార్ సెంటెనరీ ఆసుపత్రిలోని ఒపిడి విభాగంలోజరిగిన సంఘటనపై వైద్యులందరూ తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. చికిత్సలో వైద్యుడు తన తల్లికి సరైన మందులు ఇవ్వలేదన్న అనుమానంతో ఆ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. 26 ఏళ్ల ఈయువకుడుదాడి తర్వాత తప్పించుకోడానికి ప్రయత్నించాడు. అయితే అక్కడే ఉన్న సిబ్బంది ఆతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ వెంటనే విచారణకు ఆదేశించారు. వైద్యునికి తక్షణ సాయం అందిస్తామని చెప్పారు. మరోసారి ఈ దాడులు జరక్కుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యులసేవలు కొనియాడదగినవని వారి భద్రత కూడా మా కర్తవ్యమని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసంఘటనతో ఆసుపత్రిలోని వైద్యులు నిరసన ప్రదర్శనను ప్రారంభించారు.

నాన్ ఎమెర్జన్సీ సేవలన్నింటినీ సస్పెండ్‌చేసారు. భద్రతా లోపాలవల్లనే ఈ దాడి జరిగిందని, పోలీసులన్నా, చట్టాలన్న భయం లేకపోవడంవల్లనే వైద్యులపై దాడులు జరుగుతున్నాయని, ఆసుపత్రుల్లో భద్రతను మరింత పటిష్టంచేయాలని తమిళనాడు ప్రభుత్వ వైద్యుల సంఘం సభ్యుడు డా.ఆంటో ఉరేష్ అన్నారు.

vsp vaarttha edition 14.11.2024_vsp vaarttha edition 14.11.2024.qxd 11/13/2024 10:39 PM Page 1



## సభ్యత్వం నమోదులో గాజువాక బీజేపీ శ్రేణుల పనితీరు బేష్

### బీజేపీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి



**గాజువాక, నవంబర్, 13, ప్రభాతవార్త**

క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసిన పుస్తకాలను జిల్లా బీజేపీ అధ్యక్షులు రవీంద్ర మేడపాటికి గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఉక్కునగరం మండల అధ్యక్షులు పి నాగేశ్వరరావులు బుధవారం అందజేశారు. నవంబరు 15వ తారీఖు నాటికి మిగతా పుస్తకాలను అందజేయాలని రవీంద్ర మేడపాటి సూచించారు. సభ్యత్వం నమోదు గాజువాకలో 36 వేల సభ్యత్వం పూర్తి చేసినందుకు నరసింగరావు నియోజకవర్గంలో గల నాయకులకు అభినందనలు తెలిపారు. గాజువాక నియోజకవర్గం సభ్యత్వంలో బేష్ అని కితాబిచ్చారు.

## 68వ వార్డు పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ

**గాజువాక, నవంబర్, 13, ప్రభాతవార్త**



జీవీఎంసీ 68వ వార్డ్ లో పారిశుద్ధ్య సిబ్బందికి బుధవారం నూతన వస్త్రాలను అందజేసారు. వరదలతో అతలాకుతలమైన విజయవాడలో చేపట్టిన పునరుద్ధరణ కార్యక్రమాల్లో పాల్గొని తమ సేవలను అందించి, తిరిగివచ్చిన 68వ వార్డ్ శానిటరీ సిబ్బందికి నూతన వస్త్రాలను వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్,వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ లు అందజేశారు. ఈ సందర్భంగా వీరిరువురు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపాలు పారిశుధ్య సిబ్బంది అని కొనియాడారు. ఎంతో సేవా దృక్పథంతో పలు సందర్భాల్లో వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ కరోనా లాంటి పలు విపత్తుల సమయంలో వారు అందించిన సేవలు ఎన్నటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతం కళాశాలలో అలేఖస్ వారిచే పూల్ క్యాంపస్ డ్రైవ్

**మాధవధార, నవంబర్, 13, ప్రభాతవార్త**



సీతం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం అలేఖస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఎం. బి.ఏ మరియు బి.బి. ఏ విద్యార్థులు లకు పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు.దీనికి విజయనగరం జిల్లా నుంచి పలు కాలేజీ ల విద్యార్థిని విద్యార్థులు హాజరు అయ్యారు. వీరికి ఎగ్జామ్స్ మరియు గ్రూప్ డిస్కషన్ నిర్వహించి 40 విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఈ ఎంపిక ప్రక్రియను అలేఖస్ డైరెక్టర్ ఆపరేషన్స్ పి వినీల మరియు హెచ్ ఆర్ మేనేజర్ ఎస్ లక్ష్మి రేణుక నిర్వహించారు.సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఎం.బి. ఏ మరియు బి.బి. ఏ విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి అని దానికి వారు ఎప్పుడూ తయారు అయ్యి ఉండాలని విద్యార్థులకు తెలిపారు.అలేఖస్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.సీతం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వి రామ మూర్తి మాట్లాడుతూ ఎం.బి. ఏ మరియు బి.బి. ఏ విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలియజేసారు.కార్యక్రమాన్ని డీన్ ప్లేస్మెంట్స్ మరియు మానేజ్మెంట్ హెచ్ ఓ డి పర్యవేక్షణలో నిర్వహించారు.

## మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



**గాజువాక, నవంబర్, 13, ప్రభాతవార్త**

మల్కాపురం శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ నెల 14వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయని ఈ వారోత్సవాలలో పలు సంస్కృతిక కార్యక్రమాలు,పుస్తక ప్రదర్శనను డ్రాయింగ్ పోటీలను పలు అంశాలు పై వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. 20వ తేదీ బుధవారం వారోత్సవాల ముగింపు సమావేశం, బహుమతి ప్రదానోత్సవం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బుధవారం కార్యక్రమాలను తెలిపే కర పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాధికారులు త్రినాధ్ ,వెంకట్రావ్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవి,ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, స్థానిక మల్కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు, చిన్నారులు తదితరులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

## టిఎన్‌టియుసిలో కార్మిక ఆణిముత్యం 'విళ్లా'

### ఎన్. టి.ఆర్ హయం నుండి ఒకే జెండా... ఒకే అజెండా?

### టీడీపీ నామినేటెడ్ పదవుల్లో విళ్ల రామ్ మోహన్ కుమార్‌కు స్థానంపై కేడర్‌లో చర్చ!

### 42 ఏళ్లుగా టీడీపీ కి సేవలు



**గాజువాక, నవంబర్, 13, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అంకుటిత దీక్షతో ఏనాడూ మడమ తిప్పకుండా భుజాలు అరిగిపోయేలా జెండా మోసిన సీనియర్ కార్మిక నాయకుడు విళ్ళ రామ మోహన్ కుమార్ డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి చెందిన ఆయన విశాఖ పట్నంలో ఉద్యోగ రీత్యా గాజువాక నియోజకవర్గంలో సెటిలైయ్యారు. 42 ఏళ్ల తెలుగుదేశం చరిత్రలో టీఎన్ టీయుసీ తెలుగుదేశంట్రేడ్ యూనియన్ లో 34 సంవత్సరాల నుండి సేవలు అందిస్తూనే వున్న కార్మిక ఆణిముత్యం విళ్ల రామమోహన్ కుమార్. టీఎన్ టియుసీ లో 1987 జులై నెలలో విశాఖ స్టీల్ ప్లాంట్ (సెంట్రల్ గవర్నమెంట్ )టెక్నీషియన్ గా ఉద్యోగం లో జాయిన్ అయ్యారు. 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి 2023 ఆగష్టు నెలలో రిటైర్ అయ్యారు. తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్ టి రామారావు నుండి చంద్రబాబు నాయుడు వరకూ తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న విల్లా రామ మోహన్ కుమార్ టిఎన్ టియుసీ లో క్రమశిక్షణ కలిగిన నాయకుడు. స్వర్గీయ జి ఎం సీ బాలయోగి, కేంద్ర మాజీ మంత్రి యర్రం నాయుడు, ఎనిమినేటి మాధవరెడ్డి,మాజీ పార్లమెంటు సభ్యుడు ఎం.వి.వి ఎస్ మూర్తి,మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ల తో ఆయన గుర్తింపు పొంది ఉన్నారు.ఆతరం నుండి ఈ తరం కేడర్ కలిసి తెలుగుదేశం పార్టీ నియ మించిన ఎన్నో కమిటీల్లో పనిచేసిన సీనియర్ నాయకుడు పార్టీ కోసం ఎన్నో కమిటీ లో పనిచేసి అధిష్ఠానం మెప్పు పొందిన విళ్ల రామ్ మోహన్ కుమార్. రాష్ట్ర టీఎన్ టీయుసీ ఉపాధ్యక్షునిగా రాష్ట్ర పార్టీ పరిసీలకునిగా, విశాఖ స్టీల్ ప్లాంట్ టి ఎన్ టీ యు సీ ప్రధాన కార్యదర్శిగా విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ సభ్యునిగా పనిచేస్తున్న విళ్ల రామ్ మోహన్ కుమార్ తెలుగుదేశం పార్టీ కోసం టి ఎన్ టి యు సీ కోసం తన జీవిత కాలాన్ని దార బోసిన ఆయన ఏ నాడు ఏ పదవి ఆశించలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈలాంటి కరుడు గట్టిన తెలుగు తమ్ముళ్ళ నూ గుర్తించి నామి నేటెడ్ పదవులు కట్టబెడుతున్న తరుణంలో విళ్ళ రామ్ మోహన్ కుమార్ పేరు పదవుల జాబితాలో చేర్చాలని ఆయన అభిమానులు,టి ఎన్ టి టీ యు సి కార్మిక సంఘాలు కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మూడవ విడత నామినేటెడ్ రాష్ట్ర స్థాయి ప్రభుత్వ పదవులలో సముచిత స్థానం, పదవుల జాబితాలో అవకాశం దక్కాలని పలువురు విశ్రాంత ఉద్యోగులు,కార్మికులు,పార్టీ నేతలు ఆయనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు.

### రేపు మర్రిపాలెం ప్రాంతంలో

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవదార, నవంబర్, 13, ప్రభాతవార్త**

నవంబర్ 15వతేది నాడు శుక్రవారం ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో గల 11 కేవి ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ లో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మర్రిపాలెం ఉడా లే అవుట్,గాంధీ నగర్,నేతాజీ నగర్,రైతు బజార్ వీధి,గురజాడ నగర్,జర్నలిస్ట్ కాలనీ,పాస్ పోర్ట్ ఆఫీస్ రోడ్డు,రిలైన్స్ పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## మధుమేహాన్ని అదుపులో పెట్టుకోవాలి

**విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త**



డయాబెటిస్ వ్యాధి చికిత్స లో అత్యంత కీలకమైన ఇన్సులిన్ ఇంజెక్షన్ ను కనుక్కున్న వారిలో ఒకరైన ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టిన తేది నవంబర్ 14 న ప్రతీ సంవత్సరం ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీ గా వస్తుంది. ఈ సంవత్సరం "బ్యారియర్స్ బ్రేకింగ్, గ్యాప్స్ బ్రిడ్జింగ్" అనే నేపథ్యం తో జరుపుకుంటున్నాం. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 53.7 కోట్ల మంది ప్రజలు డయాబెటిస్ మెల్లిటస్ ( మధుమేహం) తో బాధ పడుతున్నారు. 50 శాతం మంది లో వ్యాధి ఉన్నా నిర్ధారణ జరగట్లేదు . దీనికి గల ప్రధాన కారణం వ్యాధి లక్షణాల పై అవగాహన లేకపోవడం, అశ్రద్ధ వహించడం. మధుమేహం లో చాలా రకాలు ఉన్నా ప్రధానంగా టైప్ 1 రకం, టైప్ 2 రకం, జెస్టేషనల్ అంటే గర్భిణీ స్త్రీలలో వచ్చే మధుమేహం ఎక్కువగా చూస్తాం. మధుమేహం తో ఉన్న వారిలో దాదాపు గా 90 శాతం కన్నా ఎక్కువగా టైప్ 2 మధుమేహం వ్యాధి ఉన్నవారు . మధుమేహం (డయాబెటిస్ మెల్లిటస్) ఉన్న వారిలో ఎక్కువగా కనిపించే లక్షణాలు తరచూ మూత్రం రావడం, ఆకలి ఎక్కువగా ఉండటం, దాహం ఎక్కువగా ఉండటం, ఆకస్మికంగా బరువు తగ్గడం, ఎక్కువగా అలసట, కంటి చూపు మందగించటం/ మసక బారడం, అరికాళ్ళ మంటలు, తిమ్మిర్లు, చర్మం మీద ఫంగల్ ఇన్ఫెక్షన్లు రావడం, తరచూ మూత్ర నాళ ఇన్ఫెక్షన్లు రావడం,గాయాలు తొందరగా మానకపోవడం. చాలా సార్లు ఇందులో ఎటువంటి లక్షణాలు కనిపించక పోవడం తో అశ్రద్ధ వహిస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో ఈ మధుమేహ వ్యాధి ప్రభావం తీవ్రమై గుండెపోటు, పక్షవాతం వంటి బారిన పడి, అప్పుడు చేసే రక్త పరీక్షల్లో మధుమేహం బయట పడుతుండటం చాలా సార్లు చూస్తున్నాం. ఎటువంటి వ్యాధి లక్షణాలు లేకున్నా సరే అధిక బరువు తో ఉన్నవారు, అధిక రక్తపోటు (బిపి )తో ఉన్నవాళ్లు, గుండె జబ్బులు ఉన్నవారు, మన తల్లిదండ్రులు మధుమేహం ఉన్నప్పుడు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్న వారు, శారీరక శ్రమ ఎక్కువగా లేనివారు, హెచ్ఐవి వ్యాధితో ఉన్నవారు మధుమేహం (షుగర్ వ్యాధి)కి సంబంధించిన రక్త పరీక్షలు చేయించుకోవడం వలన, దీనిని తొందరగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. టైప్ 2 మధుమేహానికి ముఖ్యమైన కారణాలు: అధిక బరువు, పరిమితికి మించి కేలరీలు తో కూడిన ఆహారాన్ని తీసుకోవడం, శారీరక వ్యాయామం లేకపోవడం,పని ఒత్తిడి/మానసిక ఒత్తిడికి గురవ్వడం, వంశ పారంపర్యంగా రావడం. ఈ కారణాలలో వంశ పారంపర్యంగా కాకుండా మిగిలిన అన్ని కారణాలు మనం అదుపు లో చేసుకోదగ్గవే! చక్కెర తో చేసిన ఆహార పదార్థాలు, మైదా తో చేసిన బిస్కెట్లు, కేక్స్, ఐస్ క్రీమ్స్, శీతల పానీయాలు (కూల్ డ్రింక్స్), ఇతర ప్రాసెసెడ్ ఫుడ్ నీ ఎంత తక్కువగా తీసుకుంటే అంత ఆరోగ్యం. క్రమబద్ధంగా రక్త పరీక్షలు చేయించుకుంటూ, మధుమేహ స్థాయిలు తెలుసుకోవాలి. సరైన ఆహార నియమాలు పాటిస్తూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, నిపుణులైన వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ, మధుమేహాన్ని అదుపు లో ఉంచుకోవచ్చు.

## పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

**ఆనందపురం, నవంబర్, 13, ప్రభాతవార్త**



ఆనందపురం మండల పరిషత్ హాలులో బుధవారం పంచాయితి అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో వి.జానకి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, డ్వాక్రా వివోఏ లు ,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ లకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీలలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిధులు సమీకరణ, ప్రణాళికలు తయారు, గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు సుస్థిర అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుట పై శిక్షణను అందించారు. ఎంపీడీవో డాక్టర్ వి.జానకి, తర్లువాడ, వెల్లంకి పంచాయితి కార్యదర్శులు ధనుంజయ, జి ఏవి శ్రీరామ మూర్తి, మండల కంప్యూటర్ ఆపరేటర్ మూర్తి శిక్షణను అందించారు.

## రామవరం గ్రామానికి 24 గంటలు త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం



**ఆనందపురం, నవంబర్, 13, ప్రభాతవార్త**

మండలంలోని రామవరం గ్రామానికి అధికారులు 24 గంటలు త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ మేరకు స్థానిక సర్పంచ్ యర్ర రాజు బుధవారం సౌకర్యాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితి పరిధిలో విద్యుత్ సబ్ స్టేషన్ నూనేర్పాటు చేయడంతో అధికారులు త్రీ ఫేజ్ సౌకర్యం వెసులుబాటుని కల్పించారని చెప్పారు. దాని వలన గ్రామాల్లో గల వ్యవసాయ మోటార్లకు 24 గంటలు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి వెసులుబాటుగా ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 5 ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గొలగాని కృష్ణ, లైన్ ఇన్స్పెక్టర్ మధు, ఎనర్జీ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్యంశాలు

**జగదాంబ, నవంబర్, 13, ప్రభాతవార్త**



ఆర్కే బీచ్ దరి పాండురంగపురం దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి వారి దేవాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఆలయ వార్షికోత్సవాలు ఈరోజుతో ఘనంగా ముగిశాయి . ఆలయ అర్చకులు వి శ్రీరామూర్తి ముగింపుని పురస్కరించుకుని సాంప్రదాయ రీతిలో మంగళ ధ్వని వేద మంత్రముల మధ్య దివ్య మంగళ మూర్తులకు అఖండ పంచామృత అభిషేకం , లక్ష తులసి పూజ , అర్చనలు , ప్రత్యేక పూజలు , మహా మంగళ హారతి అనంతరం తిరువీధి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నృత్య భారతి డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు కుమారి వి మౌనిక నృత్య దర్శకత్వంలో వివిధ భక్తి సంకీర్తనలకు వారి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది . ప్రముఖ ఆధ్యాత్మిక ఎం వి రాజశేఖర్ చేసిన వ్యాఖ్యానం ప్రత్యేకతను సంతరించుకుంది . కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఏ దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు .

## శ్రీశ్రీ యోగి నాగేంద్ర స్వామి ఆలయంలో ఉన్న జ్యోతిర్లింగాలను దర్శించుకున్న వివేకానంద ఆశ్రమ వాసులు...



**జగదాంబ, నవంబర్, 13, ప్రభాతవార్త**

కైలాసగిరి, విశాలాక్షి నగర్ దగ్గర ఉన్న శ్రీ యోగి నాగేంద్ర స్వామి ఆలయంలో ద్వాదశి సందర్భంగా, జ్యోతిర్లింగాలను దర్శించుకున్న శ్రీ స్వామి వివేకానంద ఆశ్రమ వాసులు, అనంతరం యోగి ప్రభాకర్ వర్ధన్ స్వామీజీని దర్శించుకుని స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, హిమాలయాల్లో తపస్సు చేసుకొని హిమాలయాల నుంచి వచ్చిన యోగి ప్రభాకర్ వర్ధన్ స్వామిని దర్శించుకుని, ఆయన ఆశీస్సులు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని, మా ఆశ్రమ వాసులకు ఆయన ఆశీస్సులు ఉండాలని, వారికి ఆయన దర్శన భాగ్యం కలిగినందుకు, సంతోషం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మికంగా భక్తి భావనలతో పూజలు నిర్వహించుకుని, అనంతరం బీచ్ లో ఆశ్రమ వాసులు అల్పాహారం సేవించి ఆనందంగా కాసేపు గడిపారు. ఈ పూజా కార్యక్రమంలో సంస్థ ఆశ్రమ వాసులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## రేపు పెందుర్తి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**మధురవాడ, నవంబర్, 13, ప్రభాతవార్త**

పెందుర్తి సబ్‌స్టేషన్ పరిధికి సంబంధించి 11కేవి సుజాత నగర్ ఫీడర్, నిర్వహణ 33/11కేవి నిర్వహణ, చెట్ల కొమ్మల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాధించబడిరది. క్రింద ప్రాంతాల్కెన పెందుర్తి గవర్నమెంట్ హాస్పిటల్ పెందుర్తి పోలీసు స్టేషన్ క్రాంతి నగర్, చాణుక్యనగర్ ఇంద్రాణి ఫంక్షన్ హాల్ రోడ్, చిన్నముసిడివాడ మెయిన్‌రోడ్ 80ఫీట్ రోడ్డు బిసి కాలనీ శివగాయిత్రినగర్ ఏరియాలలో శుక్రవారం విద్యాత్ సరఫరా ఉండదు అని కావున ఈ అంతరాయానికి సహకరించాలని ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్ 3 విశాఖ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు

## సీఎం చంద్రబాబుపై దుర్బాషలాడిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఐకు వినతి

**జగదాంబ, నవంబర్, 13, ప్రభాతవార్త**



టిడిపి జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, టిడిపి ప్రధాన కార్యధర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర హెూంశాఖా మంత్రి వంగలపూడి అనిత గార్లను అసభ్యకరంగా దుర్బాషలాడుతూ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసిన శ్రీరెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని 4 మరియు 5వ పట్టణ పోలీష్ స్టేషన్ లలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా"ఈతలపాక సుజాత ఉత్తర నియోజకవర్గం తెలుగు మహిళలు పి.శ్రీదేవి, జి.సౌజన్య, ఎన్.పద్మ, వై. ఆధిలక్ష్మి పిర్యాదు చేసారు

## బాలల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**ఆనందపురం, నవంబర్, 13, ప్రభాతవార్త**

బాలల దినోత్సవం సందర్బంగా బుధవారం గంభీరం ఆర్టీవో కార్యాలయం రోడ్డు ఎదురుగా జాతీయ రహదారి పక్కన గల స్థలంలో రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్టు ఓఎస్ జి ఫౌండేషన్ అధ్యక్షుడు దళాయి శివ ఓ ప్రకటనలో తెలిపారు. తలసేమియా వ్యాధి బారిన పడిన పిల్లల కోసం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని అన్ని వర్గాలు వారు పాల్గొని రక్తదానం చేయాలని శివ ఈ సందర్భంగా కోరారు. ఆసక్తి గల వారు 9000728120 నంబర్ లో నిర్వాహకులను సంప్రదించ వచ్చున్నారు.

## అభివృద్ధి పనులపై సర్పంచులకు అవగాహన



**అగనంపూడి, నవంబర్, 13, ప్రభాతవార్త**

పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరవాడ మండల ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక జి ఆర్ డి పి తయారీపై ఎం పి టి సి లకు సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఈఓపిఆర్ ఆర్ డి ధర్మారావు సభ్యులకు గ్రామ అభివృద్ధి ప్రణాళికలు ఏ విధంగా తయారు చేయాలని అదే విధంగా ఖర్చు చేయాలో అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీపీ పైలా వెంకటపద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు సంబందించి 2025%×%26 కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అత్యవసర పనులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయితీల కు విడుదల చేస్తున్న నిధులను సద్వినియెూగం చేసి పంచాయితీలలో అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో పరవాడ జడ్పిటిసి పి ఎస్ రాజు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు పరవాడ మండలం సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఓరల్, బ్రెస్ట్ ,సర్వైకల్ క్యాన్సర్ల స్క్రీనింగ్ సర్వే ప్రారంభం

**మధురవాడ, నవంబర్, 13, ప్రభాతవార్త**



ఎన్‌సిడి 3.0 సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం ఆయుస్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా సాధారణ ఎన్‌సిడి నివారణ నియంత్రణ , స్క్రీనింగ్ ప్రోగ్రామ్ అంటే మధుమేహం, అధిక రక్తపోటు ,సాధారణ క్యాన్సర్‌లు స్క్రీనింగ్ సర్వే గురువారం ఉపారంభమవుతుంది. కమిషనర్ సూచనలు ప్రకారంఆంధ్ర మెడికల్ కాలేజీలో ఉన్న స్పెషలిస్ట్ వైద్యులు కమ్యూనిటి మెడిసిన్, ఆంకాలజీ రేడియెూలజీ సర్జికల్ గైనకాలజీ డెంటల్ డిస్ట్రిక్ట్ హెూమీ బాబా క్యాన్సర్ హిస్పిటల్ లో శిక్షణ పొందిన శిక్షణ కార్యక్రమంలో అగనంపూడి విశాఖ ఫీల్డ్&హెల్త్‌వర్కర్స్ మెడికల్ ఆఫీసర్లు, సిహెచ్ ఓ లు అర్బన్ ఏఎన్‌ఎంలు అందరూ స్క్రీనింగ్ శిక్షణ పొందియున్నారు. రూరల్ లో ఆరోగ్య సిబ్బంది సిహెచ్‌ఓలు ఎన్‌ఎన్‌ఎంలు అర్బన్లో ఏఎన్‌ఎంలు బిఎస్‌సి నర్సింగ్ స్టూడెంట్స్ ఆశ వర్కర్‌లో ఇంటి ఇంటికి వెళ్లి 18ప్లస్ సంవత్సరాల జనాబా అందరికీ ఎన్‌సిడి ల కోసం పరీక్షలు నిర్వహించేదరు 30సంవత్సరాల జనాబా నోటి క్యాన్సర్ కోసం పరీక్షించబడును మహిళలు రొమ్ము గర్భాశయ క్యాన్సర్ ల కోసం పరీక్షించబడతారు. మంగళవారాలు గురువారాలు ఫాస్ట్&ట్రాక్ ఛానెల్‌తో ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ కేజీహెచ్ కి సూచిస్తారు. ఎన్‌సిడి లు సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ఎన్‌సిడి 3.0 జిల్లాలో ఉన్న ప్రతి పౌరులుఈ అవకాశం ను వినియెూగించికోవాలి అని అలాగే ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయుంచుకోవడంతో ముందుగా గుర్తించి కాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యంను కాపాడు కోవాలసినిదిగా కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు ఆరోగ్య సిబ్బంది కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రోగ్రాం అధికారులు సాన్స్ గోడపత్రిక ఆవిష్కరణ

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి జగదీశ్వరరావు

**మధురవాడ, నవంబర్, 13, ప్రభాతవార్త**



జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డా. పి జగదీశ్వరరావు సమక్షంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు సాన్స్ గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సాన్స్ ప్రోగ్రాం పిల్లలలో న్యుమెఆనియా లక్షణాలు తీవ్రమైనటువంటి న్యుమెఆనియా లక్షణములు దగ్గు, జలుబు ఎక్కువ రావటం అధిక జర్వంతో ఉండటం శ్వాస తీసుకొనే సమయంలో డొక్కలు ఎగురవేయటం మెఉదలగు లక్షణములు గుర్తించి వెంటనే దగ్గరలో ఆరోగ్య కేంద్రమునకు తీసుకురావాలని డా. సలహాలు పొందాలని తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ పి జగదీశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వకు ప్రతీ ఆరోగ్య కేంద్రములోను నిర్వహించడం జరుగుతుందని ఈ న్యుమెఆనియా లక్షణములు ఎక్కువ సార్లు శ్వాస తీసుకోవడం నీరు త్రాగలేకపోవడం ఆహారం తిలనలేకపోవడం శ్వాస తీసుకొనే సమయంలో గురకరావడం, నీరసంగా మత్తుగా ఉండడం మెఉదలగు లక్షణములు పిల్లలో కనిపించిన వెంటనే ఆరోగ్యకేంద్రానికి తీసుకుని వచ్చి చికిత్స పొందాలి. అనంతరం డా. ఎస్ జీవనరాణి,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వారు మాట్లాడుతూ న్యుమెఆనియా నుంచి రక్షించుకొనుటకు ముఖ్యంగా చంటి పిల్లలకు పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు పట్టించవలెను. తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని తెలిపారు. చలి కాలంలో పిల్లలకు పూర్తిగా బట్టలతో కప్పి ఉన్ని దుస్తులను ధరించాలి, పిల్లలకు సంపూర్ణ సమయానుకూలంగా టీకాలు ఇప్పించడండి తెలిపారు. ఈసమావేశంలో డా. పూర్ణేంద్రబాబు, డిఎల్‌టిఓ డా.ఎస్‌జీవనరాణి, డా.ఎన్ వి సమత, ఆర్‌బిఎస్‌కె జిల్లా సమన్వయకర్త బి నాగేశ్వరరావు, డెమెఆ తులసి, డిఎంఓ డా.జగదీష్‌ప్రసాద్, డిఎస్‌ఓ డా. నళిని, మెడికల్ ఆఫీసర్ మనోరమ, డిపిహెచ్‌ఎన్‌ఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర్‌ఫౌండేషన్‌లో స్కూల్ విద్యార్థులకు కంటి ఆరోగ్య పోటీలపై బహుమతులు ప్రదానం




**మధురవాడ, నవంబర్, 13, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జిల్లాలో నాణ్యమైన కంటి వైద్య సేవల్లో పేరుగాంచిన శంకర్‌ఫౌండేషన్ ఐ హస్పిటల్ నాయుడతోట విశాఖ సృజనాతమ్మ పద్ధతులతో కంటి వైద్యం కంటి ఆరోగ్యముపై పాఠశాల విద్యార్థులకు బృహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ప్రస్తుత విద్యార్థులు సెల్ ఫోన్ కంప్యూటర్ డిజిటల్ గాడ్జెట్ల తెర మీద ఎక్కువ సమయము గడుపుతున్న సందర్భంగా విద్యార్థులో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి శంకర్‌ఫౌండేషన్ నిర్వహించింది. ముగింపు కార్యక్రమానికి శంకర్‌ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్ ముఖ్య అతిధిగా, జనరల్ మేనేజర్ కె రాధాకృష్ణన్ అతిధిగా పాల్గొని ఈ పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు సర్టిఫికేట్ల ప్రధానం చేశారు. డిజిఎం విరమేష్ కుమార్ ఈకార్యక్రమానికి నాయకత్వం వహించారు. విశాఖ నుంచి 86పాఠశాలల నుంచి 415విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా కంటి సమస్యలు కంటి ఆరోగ్యంపై అనేక పోటీల్లో పాల్గొన్నారు. నవంబర్ ఆరవతేదీ వరకు బాలల దినోత్సవం, ప్రపంచ దృష్టి దినోత్సవాల్లో భాగంగా ఆసుపత్రి శిక్షణ విభాగం ఉద్యోగులు కె వినోద్‌కుమార్, భువన కళ్యాణి, అలేఖ్య జయ, దేవి, మంజుల ఈ అవగాహన కార్యక్రమం పోటీలను దిగ్విజయముగా నిర్వహించారు.



భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో గోపూజ మహోత్సవం

వివరాలు 8లో..



స్పీకర్ అయ్యన్న, పల్లా శ్రీనివాస్‌కు టీడీపీ నాయకుల కృతజ్ఞతలు

వివరాలు 8లో..




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

# వార్త

గురువారం 14 నవంబర్ 2024

7




## విశాఖపట్నంలో రెండు దశల్లో నాలుగు కారిడార్లలో

# మెట్రో రైల్ ప్రాజెక్ట్..

- కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్‌పై ముందుకెళ్తాం
- గత ప్రభుత్వం విశాఖ, విజయవాడకు మెట్రో రైల్ రాకుండా కక్షపూరితంగా వ్యవహరించింది

- వార్త 8లో..

## విశాఖలో మెట్రో రైలు ఏర్పాటు

# ఎంతో అవసరం

**గత వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో విశాఖను సర్వనాశనం చేసింది**

**అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్**

గాజువాక, నవంబర్, 13, ప్రభాతవార్త



జన సాంద్రత పెరగడం వలన ఆర్థిక రాజధానిగా శరవేగంగా ఎదుగుతున్న విశాఖ కు ట్రాఫిక్ సమస్య వెంటాడుతుందని దీనికి చెక్ పెట్టేందుకు మెట్రో రైలు నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం అమరావతిలో జరిగిన ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు న పల్లా శ్రీనివాసరావు గళమెత్తారు. ఒక గ్రామంగా,మున్సిపల్

- తరువాయి 8లో..

## ఏపీలో అడిషనల్ ఎస్పీల బదిలీలు

విశాఖ నగర స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపిగా శ్రీనివాసరావు



- మిగతా 2లో..

## ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు

# మరింత కృషి చేయాలి

**పద్మనాభం మండలం నర్సాపురం లేఅవుట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్**



విశాఖపట్నం(పద్మనాభం), నవంబర్, 13, ప్రభాతవార్త

పీఎం ఆవాస్ యోజన - ఎన్టీఆర్ నగరాల లేఅవుట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.

- తరువాయి 8లో..

## రాజమహేంద్రవరం - అనకాపల్లి, రాయచోటి - కడప జాతీయ రహదారుల విస్తరణకు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్"

**అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం.రమేష్**



అనకాపల్లి, నవంబర్, 13, ప్రభాతవార్త

జాతీయ రహదారి 16వ నెంబర్ లోని రాజమహేంద్రవరం నుంచి అనకాపల్లి వరకు ఉన్న నాలుగు వరుసల రహదారిని ఆరు వరసల రహదారిగా, జాతీయ రహదారి 40 లోని రాయచోటి-కడప రహదారిలో నాలుగు వరసలుగా టన్నెల్ తో కూడిన రహదారి నిర్మాణానికి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు

- తరువాయి 8లో..



# ఇదెలా సాధ్యం..?

ప్లాన్ రాకుండానే 'కమర్షియల్' నిర్మాణం 'కూటమి' నేతల ఒత్తిళ్లు..!

- మిగతా 11 లో..

# చర్చలతో ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం




విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త

ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఈరోజు రిపబ్లిక్ ఆఫ్ కొరియా (చెన్నై) కాన్సుల్ జనరల్ శ్రీ చాంగ్ న్యున్ కిమ్‌తో ఇంటరాక్టివ్ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. Seo-యంగ్ మూన్ డైరెక్టర్ జనరల్, కొరియన్ ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ కూడా కాన్సుల్ జనరల్‌తో ఉమ్మడిగా ఉన్నారు. చర్చలు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, రాష్ట్రం, దక్షిణ కొరియా మధ్య మరింత

- తరువాయి 8లో..

## విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి, టీటీడీ బోర్డు మెంబర్ ఆనంద్ సాయికి సత్కారం

ఘనంగా సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు



వివరాలు 8లో..



## విశాఖలో మరో మహిళ బలవన్మరణం

**నవ వధువుకు అత్తింటి వేధింపులు భర్త, అత్తమామల అరెస్టు, రిమాండ్**

వార్త 8లో..

## ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...





8 లో..



- అనకాపల్లి జిల్లాపై భీమిలి నాయకుని పెత్తనం ?
- రగిలిపోతున్న అనకాపల్లి కూటమి నాయకులు
- ఆగిన వైసీపీ అధికారుల బదిలీలు

# ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న పచ్చ నాయకులు

ప్రభుత్వం మారినా ఇంకా వైసీపీ వాసనలు పోలేదు. ఇంకా కొందరు వైసీపీ నాయకుల పెత్తనం కొనసాగుతూనే ఉంది. కాకుంటే తెలుగు దేశం పార్టీ నాయకులను ముందు పెట్టి వారి ద్వారా పనులు చక్కబెట్టుకుంటున్నారు. అనకాపల్లి నియోజకవర్గం నాయకుడుగా చెలామణి అవుతున్న ఒక దేశం నాయకుడు వైసీపీ నాయకులకు అండగా ఉన్నాడు. వారి పనులన్నీ ఈయన చక్కబెడుతున్నారు. ఈ నాయకుడే ఇపుడు వైసీపీ హయాంలో విచ్చలవిడిగా రెచ్చిపోయిన అధికారులకు అండగా ఉంటున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి.




అనకాపల్లి, నవంబర్, 13, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు గమనిస్తే ఒక జిల్లా అధికారిణి కి బదిలీ జరిగింది. వైసీపీ హయాంలో ఈమె ఒక అధికారిణి లా కాకుండా ఆ పార్టీ కార్యకర్తగా వ్యవహరిస్తుండటం తో దేశం పార్టీ వర్గాలు రగిలిపోయేవి. కట్ చేస్తే

8 లో..

vsp vaarttha edition 14.11.2024_vsp vaarttha edition 14.11.2024.qxd 11/13/2024 10:41 PM Page 3



# ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న 'పచ్చ' నాయకులు

(మొదటి పేజీ నుంచి)

ప్రభుత్వం మారింది ఈమెకు బదిలీ కూడా జరిగింది. ఈ నేపథ్యంలో భీమిలి తెలుగు దేశం పార్టీ కి చెందిన కీలక నాయకుడొకరు (ఎమ్మెల్యే గంటా కాదు) చక్రం తిప్పారు. అనకాపల్లి దేశం నాయకునితో కలిసి ఈమె బదిలీని ఆపారు. వైసీపీ నాయకులకు కొమ్ము కాసి పలు అక్రమాలకు పాల్పడిన ఈమెపై చర్యలు లేకపోగా బదిలీని ఆపి తిరిగి ఇక్కడే అధికార బాధ్యతలు అప్పగించడం చూసి తెలుగు దేశం పార్టీ శ్రేణులు రగిలిపోతున్నారు. అలాగే అనకాపల్లి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కు కూడా బదిలీ జరిగింది. ఈయన కూడా వైసీపీ ఏజెంట్ గా వ్యవహరించారని, అందుకే బదిలీ జరిగిందని దేశం వర్గాలు సంబరపడ్డాయి. వీళ్ల ఆనందం మూడు రోజులే. ఈయన బదిలీ కూడా ఆగింది. దీని వెనుక దేశం నాయకుని హస్తం ఉందన్నది బహిరంగ విషయమే. ఇటీవల జరిగిన అనకాపల్లి నియోజకవర్గం సమావేశంలో మాజీమంత్రి దాడి వీరభద్రరావు ఈ అంశాలపై గట్టిగానే మాట్లాడారు. అవినీతి అధికారులకు మనం కొమ్ము కాయడం ఏంటి అంటూ బాహాటంగా మండిపడ్డారు. కాని సదరు నాయకుడు మాత్రం సిగ్గూ ఎగ్గూ లేకుండా సంపాదనే పరమావధిగా తన పని తాను చేసుకుపోతున్నాడు. కూటమి ప్రభుత్వం వైసీపీ కి సానుకూలంగా వ్యవహరిస్తున్న అధికారుల భరతం పడుతుంటే ఇక్కడ మాత్రం దేశం నాయకులు వారి బదిలీలు ఆపుతూ అండగా ఉండడం విశేషం. కాగా నియోజకవర్గ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు కూడా తెలియకుండా వ్యవహారాలు జరుగుతుండడం పట్ల జనసేన వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అనకాపల్లిలో చక్రం తిప్పుతున్న భీమిలి నాయకుడు..**

జిల్లా లో పంచాయతీ రాజ్ విభాగంలో బదిలీల విషయం లో భీమిలి కి చెందిన ఒక దేశం నాయకుడు చక్రం తిప్పుతుండడం విశేషం. ఎంపీ, ఎమ్మెల్యేల వద్దకు వెళ్లనవసరం లేదు. ఈయన దగ్గరకు వెడితే క్షణాల్లో పనులు అయిపోతాయి. ఇటీవల దీర్ఘకాలంగా ఏజెన్సీలో పని చేసి ఎలమంచిలి నియోజకవర్గంకు బదిలీపై వచ్చిన ఒక కార్యదర్శికి మళ్లీ వేరొక చోటుకి బదిలీ జరిగింది. అసలు కారణం ఏమిటంటే ఒక వైసీపీ మాజీ ఎమ్మెల్యే తన మనిషికి ఫలానా పంచాయతీలో కార్యదర్శి పోస్టింగ్ కావాలని భీమిలి లో ఉన్న నాయకున్ని అడగడం, ఆయన ఆఘమేఘాలపై బదిలీ ప్రక్రియను నిబంధనలకు విరుద్ధంగా చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పాపం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు తెలియకుండానే ఈ తంతు జరిగిందట. ఇందులో మరో ట్విస్ట్ ఏమిటంటే అన్యాయంగా బదిలీ జరిగిన సదరు కార్యదర్శి అదే నియోజకవర్గం కు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకునికి అల్లుడు కావడం కొసమెరుపు. అంటే తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులకు అన్యాయం జరుగుతుంటే వైసీపీ నాయకుల హవా కొనసాగుతుండడం గమనార్హం. మరి అనకాపల్లి జిల్లాతోహా ఎటువంటి సంబంధం లేని భీమిలి నాయకుడు పెత్తనం చేస్తుంటే మరి ఇక్కడ నాయకులు ఏం చేస్తున్నట్లు ? ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, నారా లోకేష్ దృష్టికి పచ్చ ముసుగులో భీమిలి, అనకాపల్లి నాయకులు చేస్తున్న అక్రమాలను తీసుకువెళ్లేందుకు కొందరు నాయకులు సమాయత్తం అవుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో గోపూజ మహోత్సవం



విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త

క్షీరాబ్ది ద్వాదశి శుభ సందర్భంగా శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో గోపూజ మహోత్సవం ఆలయ అర్చకులు పేరూరి చిన్ని స్వామి , సాత్విక్ శర్మ , శేషు కుమార్ శర్మ వేద పండితులు గోపూజ భక్తులచే ఘనంగా నిర్వహించారు ఈ క్షీరాబ్ది ద్వాదశి నాడు గోమాతకు పూజ చేసినట్లయితే పాడిపంటలు సమృద్ధిగా పండుతాయి .సకలజనుల శ్రేయస్సు కొరకు ఈ పూజా కార్యక్రమం నిర్వహించబడినదని చిన్ని స్వామి తెలిపారు .ఈ కార్యక్రమంలో స్త్రీలు గోమాతకు పసుపు కుంకుమలతో పుష్పములతో నీరాజన మంత్ర పుష్పములు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మురళీకృష్ణ ఆలయ సిబ్బంది రామ గణేష్ మరియు భక్తులు పాల్గొన్నారు...

## స్పీకర్ అయ్యన్న, పల్లా శ్రీనివాస్‌కు టీడీపీ నాయకుల కృతజ్ఞతలు

విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త

అమరావతి అసెంబ్లీ హాల్లో ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని బుధవారం పలువురు టీడీపీ నాయకులు కలుసుకున్నారు నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకొని రాష్ట్రస్థాయిలో పదవి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ నాగేశ్వరరావు...



ఎలమంచిలి, నవంబర్, 13, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నీ మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు. రెండో తప్ప నామినేటెడ్ పోస్టులు భర్తీలో ప్రగడ నాగేశ్వరరావు రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కు అవకాశం కల్పించడం ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

ఎలమంచిలి, నవంబర్, 13, ప్రభాతవార్త

అమరావతి సచివాలయంలో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం పరిధిలో గల ఇరిగేషన్ పనులను పూర్తిస్థాయిలో జరిగేటట్లు చూడాల నీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇరిగేషన్ సమస్యలను త్వరలోనే పరిష్కారం చర్యలు చేపడతానని మంత్రి ఎమ్మెల్యే తెలియజేశారు

## ఏపీలో అడిషనల్ ఎస్పీల బదిలీలు

### విశాఖ నగర స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపిగా బి.శ్రీనివాసరావు

విశాఖ క్రైం, నవంబర్, 13, ప్రభాతవార్త

ఏపీలో పలువురు అడిషనల్ ఎస్పీలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. బి. శ్రీనివాసరవను విశాఖ నగర స్పెషల్ బ్రాంచ్ కు, ఎంబీహెచ్ మురళీకృష్ణను ఈస్ట్ గోదావరి కి, ఏటీవీ రవికుమార్ ను గుంటూరు లాండ్ ఆర్డర్ కు, జి హుస్సేన్ పీరా ను కర్నూలు అడ్మినిస్ట్రేషన్ కు, కే జనార్ధన్ నాయుడు ను తిరుపతి ట్రాన్స్కో కు, ఎం చందన రెడ్డిని గ్రేహౌండ్స్ కు, వివి నాయుడు ను కృష్ణాజిల్లా అడ్మినిస్ట్రేషన్ కు, ఎం వెంకటగిరిని అన్నమయ్య జిల్లా అడ్మినిస్ట్రేషన్ కు, కె.వి రమణను శ్రీకాకుళం అడ్మినిస్ట్రేషన్ కు, టీటీ ప్రభాకర్ బాబును హెడ్ కోటర్స్ కు రిపోర్ట్ చేయమని ఆ దేశాలు జారీ చేశారు.. అలాగే ఎస్సార్ రాజశేఖర్ రాజును చిత్తూరు ఆపరేషన్స్ కు, లంక అర్జున్ ను ఈస్ట్ గోదావరి క్రైమ్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

## విశాఖలో మెట్రో రైలు ఏర్పాటు ఎంతో అవసరం

(మొదటి పేజీ నుంచి)

కార్పొరేషన్,(జీవీఎంసీ)గా మెట్రోరీజియన్ (విఎంఆర్డీఏ) గా విశాఖ పట్నం రూపాంతరం చెందిన విశాఖలో సుమారు 22లక్షల మంది జనాభా నివసిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు చుట్టుప్రక్కల గ్రామాల వాసులు నగరానికి చేరాలంటే 10లేక 15నిముషాలాల్లో చేరుకునేవారని ఇప్పుడు గంటల కొద్ది సమయం కేటాయించవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఈ కష్టాల నుంచి నగర వాసులను గట్టెంకించాలంటే మెట్రో రైలు అవసరం ఏంతో ఉందని అన్నారు. 2014లో ఏర్పడ్డ తెదేపా ప్రభుత్వం నగర వాసుల అవసరార్థం విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్ట్ కు పచ్చ జెండా ఊపిందని, అయితే అది కార్యరూపం దాల్చే సమయానికి వైకాపా ప్రభుత్వం రావడంతో ఆ ప్రాజెక్ట్ అటకెక్కిందని అన్నారు. వైకాపా ప్రభుత్వం మూడురాజధానులు పేరుతో విశాఖను సర్వనాశనం చేసిందని, 20ఏళ్ళు వెనక్కి నెట్టేసారని అన్నారు. మాస్టర్ ప్లాన్ సైతం వాళ్లకు నచ్చినట్లు డిజైన్ చేసుకున్నారని వైకాపా ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాకతో విశాఖ ప్రజలకు మెట్రో రైలు నిర్మాణం పై ఆశలు చిగురించాయని అన్నారు. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభిస్తారో,ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియజేయాలని సభకు దృష్టి కి తీసుకొచ్చానని, ప్రభుత్వానికి తమ ద్వారా విశాఖ ప్రజల తరుపున అడుగుతున్నామని స్పీకర్ అయ్యన్న పాత్రుడుకు పల్లా శ్రీనివాసరావు తెలియజేసారు.

## విశాఖపట్నంలో రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో రైల్ ప్రాజెక్ట్

విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త

విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు సంబంధించి సమగ్ర రవాణా ప్రణాళిక(సీఎంపి)సిద్ధం చేసినట్లు పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు...ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు..కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్ పై ముందుకెళ్తామన్నారు..అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నంకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు,పీజీవీఆర్ నాయుడు,వెలగపూడి రామకృష్ణ బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.. 2014 విభజన చట్టంలోని 13వ షెడ్యూల్ ఐటం 12 ప్రకారం విజయవాడ,విశాఖకు మెట్రో రైలు పై ఫీజిబులిటీ రిపోర్ట్ ఇవ్వాలని పొందుపరిచారు.దీని ప్రకారం 2014లో డీపీఆర్ సిద్ధం చేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ కు నాటి టీడీపీ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది... ఆ తర్వాత 2015లోనే డీఎంఆర్సీ ఏపీ ప్రభుత్వానికి నివేదిక అందించింది...విశాఖపట్నంకు సంబంధించి 42.5 కిమీల నెట్ వర్క్ తో మూడు కారిడార్లతో మీడియం మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చారు.2019 ఏప్రిల్ లో టెండర్లు పిలవగా కొన్ని కంపెనీలు బిడ్లు కూడా దాఖలు చేసాయి..అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసి ఉంటే విశాఖపట్నంతో పాటు విజయవాడకు మెట్రో రైలు వచ్చి ఉండేది..కానీ విశాఖపట్నంలో భోగాపురం వరకూ పొడిగింపు సాకుతో ప్రాజెక్ట్ ను పెండింగ్ లో పెట్టేసారని మంత్రి నారాయణ తెలిపారు.తిరిగి 2020 మార్చి 19 వ తేదీన గుర్గాంకు చెందిన వీఎంటీసీ అనే కంపెనీకి విశాఖ మెట్రో డీపీఆర్ బాధ్యతలు అప్పగించగా....మొత్తం 76.9కిమీతో 14,300 కోట్ల ఖర్చుతో నాలుగు కారిడార్లలో ఏర్పాటుకు డీపీఆర్ ఇచ్చిందన్నారు...2021 ఏప్రిల్ లోనే డీపీఆర్ ఇచ్చినప్పటికీ 2023 డిసెంబర్ 15వ తేదీ వరకూ వైసీపీ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు నారాయణ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలకత్తా మెట్రో రైల్ తరహాలో వందశాతం కేంద్రప్రభుత్వం భరించేలా రైల్వే శాఖకు అప్పగించేలా కేంద్రం ముందు ప్రతిపాదన ఉంచామన్నారు.దీనికి సంబంధించి స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రికి లేఖ ఇవ్వడంతో పాటు సీఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీకి లేఖ రాసారని చెప్పారు.రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చామన్నారు.మొదటి దశలో 46.23 కిమీ మేర మూడు కారిడార్లలో నిర్మాణం చేస్తామన్నారు..మొదటి కారిడార్ ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ 34.4 కిమీ మేర రెండో కారిడార్ లో గురుద్వార నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకూ 5.07 కిమీ మేర మూడో కారిడార్ లో తాటిచెట్ల పాలెం నుంచి చిన వాల్తేరు వరకూ 6.75 కిమీ మేర ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు.మొత్తంగా 46.23 కిమీ మేర 42 స్టేషన్లతో నిర్మించే ప్రాజెక్ట్ కు 11,498 కోట్లు ఖర్చవుతుందని అంచానా వేసామన్నారు.ఇక రెండో దశలో కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ వరకూ 30.67 కిమీ మేర 12 స్టేషన్ల తో మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు మంత్రి నారాయణ.అయితే విశాఖ మెట్రో కారిడార్ వెళ్లే మార్గంలో ఎక్కువ క్రాసింగ్స్ వస్తున్న అంశాన్ని కూటమి నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారన్నారు మంత్రి.... ప్రతి క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా కార్ షెడ్,ఎండాడ,హనుమంతుని వాక, మద్దిలపాలెం, విప్రో జంక్షన్, గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, గాజువాక, స్టీల్ ప్లాంట్ జంక్షన్ల వద్ద టూ లెవల్ మెట్రో,ఫ్లై ఓవర్ లు నిర్మించే ప్రతిపాదన కూడా చేస్తున్నట్లు మంత్రి తెలిపారు...

## విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి, టీటీడీ బోర్డు మెంబర్ ఆనంద్ సాయికి సత్కారం

### ఘనంగా సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు

విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త

ఇటీవల టీటీడీ బోర్డు మెంబర్ గా నియామకమైన ఆనంద సాయిని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, టీటీడీ బోర్డు సభ్యులు ఆనందసాయి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి వేంకటేశ్వర స్వామి వారి చిత్ర పటం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో అహర్నిశలు కృషి చేసిన సాయి గారు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ పెద్దలు , మాజీ కార్పొరేటర్ ఉమా మహేశ్వర రావు, జనసేన యువ నాయకులు సునీల్ పాల్గొన్నారు...

## విశాఖలో మరో మహిళ బలవన్మరణం

### నవ వధువుకు అత్తింటి వేధింపులు - భర్త, అత్తమామల అరెస్టు, రిమాండ్

విశాఖ క్రైం, నవంబర్, 13, ప్రభాతవార్త

విశాఖ నగరంలో మరో నవ వధువు అత్తింటి వేధింపులు భరించలేక బలవణ్మరణం పొందింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .. వివరాలు ఇలా ఉన్నాయి .. ద్వారకా పోలీసుస్టేషన్ పరిధిలోని బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో సత్యప్రియ (32), ఇల్లిశెట్టి కార్తికేయ (38) దంపతులు నివాసముంటున్నారు. వీరికి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే వివాహం జరిగింది. వివాహ సమయంలో లాంఛనంగా కట్నకానుకలు ముట్టజెప్పారు. పెళ్లి తర్వాత కూడా కొంత ఇవ్వడానికి ఒప్పందం. వివాహమైనప్పటి నుంచీ ఇక్కడి కృష్ణా నిలయంలోనే వారంతా ఉంటున్నారు. అయితే కొద్ది రోజులుగా సత్యప్రియపై భర్త కార్తికేయతో పాటు అత్తమామల వేధింపులు మొదలయ్యాయి. ఆమెను అన్ని విధాలుగా అనుమానించడమే కాకుండా, అదనంగా కట్నం కావాలంటూ వేధించడం మొదలెట్టారు. దీంతో సత్యప్రియ కొద్ది రోజుల క్రితం తన తల్లికి ఫోన్ చేసి ఆమె బాధను వ్యక్తం చేసింది. అన్ని విధాలా అనుమానించేవారు. తనింటి వారితో కనీసం మాట్లాడనిచ్చేవారు కాదు. అత్తమామలతో పాటు భర్త వేధింపులు కూడా అధికం కావడంతో సత్యప్రియ గత శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో హైదరాబాద్‌లో ఉంటున్న సోదరుడు అడబాల రామ్‌కిరణ్, తల్లి వెంకట రమణి (తండ్రి సుబ్బారాయుడు 2012లో మృతి) కన్నీరు మున్నీరై తమ కుమార్తె ప్రియ ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, ఆమెచావుకు అల్లుడు కార్తికేయ, ఆయన తల్లిదండ్రులే కారకులంటూ ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేధింపులకు గురవ్వడంతోనే ప్రియ ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ డీవీ రమణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఏసీపీ రాంబాబు పర్యవేక్షించారు. సత్యప్రియ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అనంతరం రాజమండ్రి తరలించారు. ప్రియ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కార్తికేయ, శైలజ, సూర్యచంద్రరావుల్ని అరెస్టు చేసి, పోలీసులు వారిని రిమాండ్‌కు తరలించారు.

## ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు మరింత కృషి చేయాలి

(మొదటి పేజీ నుంచి)

పద్మనాభం మండలం నర్సాపురం గ్రామంలోని లేఅవుట్ ను బుధవారం ఆయన సందర్శించారు. నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. అప్రోచ్ రోడ్లు, డ్రెయిన్లు, ఇళ్ల నిర్మాణాల పనులను పరిశీలించిన ఆయన అధికారులకు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. లక్ష్యాలకు అనుగుణంగా ఇంకా నిర్మాణాలు చేయాల్సి ఉందని, అధికారులు గుత్తేదార్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. మొత్తం లేఅవుట్లో 4,200 ఇళ్లు మంజూరు కాగా 495 ఇళ్లు పూర్తి అయ్యాయని, మిగిలినవి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పీడీ కలెక్టర్ కు వివరించారు. స్టేజ్ అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేయటం ద్వారా లక్ష్యాలను త్వరగా చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ అవసరాలకు సరిపడా మెటీరియల్ ఉందా లేదా అనే అంశాలను అధికారులను, గుత్తేదార్లను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. పర్యటనలో ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ పీడీ ఆళ్ల శ్రీనివాసరావు, ఈఈ, డీఈలు, ఏఈలు, లేఅవుట్ ఇన్చార్జిలు తదితరులు ఉన్నారు.

## రాజమహేంద్రవరం - అనకాపల్లి, రాయచోటి - కడప జాతీయ రహదారుల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్"

(మొదటి పేజీ నుంచి)

కేంద్ర ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనలు ఆమోదించడం జరిగిందని కేంద్ర రహదారుల, జాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ లేఖ వ్రాశారని ఎం.పి. డాక్టర్ సి.ఎం.రమేష్ తెలిపారు.జాతీయ రహదారి 16 పరిధిలోని అనకాపల్లి-అన్నవరం-దివాన్ చెరువు కి.మీ.741.255 నుంచి కి.మీ.903.000 సెక్షన్లో నాలుగు వరుసల రహదారిని ఆరు వరుసల రహదారిగా విస్తరింపజేయడానికి వివరణాత్మక ప్రాజెక్ట్ (%ఞా=%) ను సంబంధిత కన్సల్టెంట్ కు అందజేశారని, అదేవిధంగా జతీయ రహదారి 40లో రాయచోటి-కడప కి.మీ.211/500 నుంచి 217/200 సెక్షన్లో నలుగు వరుసల రహదారి టన్నెల్ నిర్మాణం 2024-24 సం. వార్షిక ప్రణాళికలో చేర్చబడిందని, టన్నెల్ నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు అవసరం ఉన్నందున, అటవీ శాఖ నుంచి అలైన్మెంట్ అనుమతులు వచ్చిన తరువాత టన్నెల్తో కూడిన నాలుగు వరుసల రహదారి నిర్మాణ ప్రతిపాదనలు చేపట్టడం జరుగుతుందని కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారని ఎం.పీ. డక్టర్ సి.ఎం. రమేష్ తెలియజేశారు.

## చర్చలతో ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

(మొదటి పేజీ నుంచి)

వాణిజ్య, భాగస్వామ్య అవకాశాలను అన్వేషించే అవకాశంపై దృష్టి సారించాయి. ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వాకల్చర్ మరియు టెక్స్‌టైల్స్ వంటి రంగాలలో ఏపీకి బలమైన పట్టు ఉన్నందున, రాష్ట్రం నుండి ఎగుమతిదారులకు అందుబాటులో ఉన్న అవకాశాలపై చర్చించారు. FAPCCI అధ్యక్షుడు శ్రీ కంకటాల మల్లికార్జునరావు పరిశ్రమ వాటాదారులకు స్వాగతం పలికారు. వీసాలకు సంబంధించిన సమస్యలు, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనంకాన్సుల్ జనరల్‌తో పరస్పర చర్చ సందర్భంగా లేవనెత్తిన కీలక అంశాల్లో ఒకటి. ఈ ఇంటరాక్షన్‌కు గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యాపార అవకాశాలను అన్వేషించడానికి చాలా ఆసక్తిగా ఉందని, విశాఖపట్నంలో ఫుడ్ రెస్టారెంట్లు, టూరిజం, స్మార్ట్ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయాలని కొరియన్ కంపెనీలను అభ్యర్థించారు. CII, AP ఛాంబర్స్, సీ ఫుడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా & VCCI నుండి ఆఫీసర్ బేరర్లు కూడా ప్రసంగించారు.

## సంవత్సరాంతపు ఆఫర్‌లతో టయోటా కిర్లోస్కర్ మోటార్ కార్లు

విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ దాని ప్రసిద్ధ మోడల్ కార్లు గ్లాన్జా, అర్బన్ క్రూయిజర్ టైసర్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లలో ప్రత్యేకమైన లిమిటెడ్ ఎడిషన్ ను విడుదల చేసినట్టు టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్‌కార్ బిజినెస్ హెడ్ శబరి మనోహర్ తెలిపారు. ఇటీవల విడుదల చేసిన ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ లకు అద్భుతమైన స్పందన వచ్చిన తరువాత, స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ ప్యాకేజీలను అందించడం ద్వారా వినియోగదారుల కేంద్రీకత పట్ల నిబద్ధతను మరింత ముందుకు తీసుకువెళ్లిందన్నారు. స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ కాకుండా టొయోటాగ్లాంజా అర్బన్ క్రూయిజర్ టైసర్ రూమియన్ లో రూ.1లక్ష పైన ప్రత్యేకమైన ఇయర్ ఎండ్ ఆఫర్‌లను అందిస్తోందన్నారు. ఈ ప్రయోజనాలు 31డిసెంబర్ 2024 వరకు కొనసాగుతుయన్నారు. గతంలో ప్రకటించిన గ్లాన్జా అర్బన్ క్రూయిజర్ టైసర్ ఫెస్టివల&ఎడిషన్‌లకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. ఇప్పుడు అన్ని టయోటా డీలర్‌షిప్‌లలో తెరవబడ్డాయని అలాగే ఆన్‌లైన్‌లో డబ్లుడబ్ల్యుడబ్ల్యు.టయోటోభారత్.కమ్ లో వద్ద కూడా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.

## పోషకాహారంతో మధుమేహం నిర్వహణ సాధ్యం

విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త

పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మదుమేహ వ్యాధిని కట్టడి చేయవచ్చు అని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ షీలా కృష్ణ స్వామి రితిక సమద్ధార్ తెలిపారు. నవంబర్ 14 ప్రపంచ మధుమేహ దినోత్సవంసందర్భంగా ఇక్కడ జరిగిన ఓ సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ రాజధాని గా పిలువబడే భారతదేశ మధుమేహ సవాలును ఎదుర్కొంటోందన్నారు. బాదం వంటి పోషకమైన ఆహారాలు చేర్చడం ఇందులో కీలకమైనదని ఇందులో ప్రోటీన్ అసంతృప్త కొవ్వులు డైటరీ ఫైబర్ వంటి 15 ముఖ్యమైన పోషకాలు ఉంటాయన్నారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడే పోషకాలు బాధం ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో బ్లడ్ షుగర్ నియంత్రణకు మెరుగుపరచడానికి కార్బొహైడ్రేట్ అధికంగా ఉన్న ఆహారంలో బ్లడ్ షుగర్ ప్రభావాన్ని తగ్గించటానికి తోడ్పడుతుందన్నారు.

## విజ్ఞాన దాయకంగా బాలల సైన్స్ కాంగ్రెస్


### ఆసక్తి రేకెత్తిస్తున్న శాస్త్రవేత్తల ప్రసంగాలు

విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త

బాలలలో శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచడానికి నూతన ఆలోచనలను ప్రోత్సహించడానికి జవహర్‌నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న ప్రాంతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతోంది. ముఖ్యంగా సముద్ర శాస్త్ర వింతలు విశేషాల నుంచి నానో సైన్సస, కృత్రిమమేధ వరకు శాస్త్రవేతల ప్రసంగాలను ఏర్పాటు చేయడంతో విజ్ఞానదాయకంగా సైన్స్ కాంగ్రెస్ కొనసాగుతోంది గీతంలో జరుగుతున్న సైన్స్ కాంగ్రెస్‌లో బుధవారం జరిగిన శాస్త్రవేత్తల ప్రసంగాలు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం ఆసక్తికరమైన చర్చలకు వేదికగా మారింది.ఎన్ఐఓ శాస్త్రవేత్త డాక్టర్ వివి ఎస్ ఎస్ శర్మ తన ప్రసంగంలో సముద్రాలలోని జీవరాశులు వాటిలో ఔషధ గుణాలు, సముద్ర గర్భంలో లభించే ఖనిజాలు సముద్ర అలల నుంచి విద్యుత్ ఉత్పాదన వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. వాతావరణంలో వస్తున్న మార్పులు ముఖ్యంగా ప్రపంచ ఉష్ణోగ్రతలపెరుగుదల ప్రభావం సముద్రంపై ఎలా ఉంటుందో తెలియజేశారు. తుఫానులను ముందుగా గుర్తించడం తీర ప్రాంత కాలుష్యం తీసుకోవలసిన జాగ్రత్తలను ఆసక్తికరంగా వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రముఖ భూభౌతిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ ఒకప్పుడు కలిసి ఉన్న భూభాగం ఖండాలుగా విడిచిపోవడానికి దారితీసిన పరిస్థితులను వెల్లడిరచారు. కాగా మరో ఆసక్తికర శాస్త్ర ప్రసంగంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్ వి ఎస్ వేణుగోపాల్ నానో సైన్స్ విశేషాలను వివరిస్తూ వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించడానికి నానో టెక్నాలజీ ఉపయోగ పడనున్నదని తెలిపారు. భవిష్యత్తులో నానో క్రిమిసంహారకాలు ఎరువులు అందుబాటులోకి రానున్నాయని అలాగే నీటి నాణ్యత ఆహార భద్రతలో సహితం నానో టెక్నాలజీ ఉపయోగించనున్నట్లు వివరించారు. కృత్రిమ మేధ సమీప భవిష్యత్తులో వివిధ రంగాలను ఏ విధంగా ప్రభావితం చేయనున్నదో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ రవిశంకర్ గణనీయమైన మార్పులు రానున్నాయని వెల్లడిరచారు. గీతం జీవ శాస్త్ర విభాగాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్ పట్టణ వ్యర్థాల శుద్ధి భవిష్యత్తులో కీలకం కానున్నదని వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు. శాస్త్ర విజ్ఞానం లో వస్తున్న మార్పులు ఆసక్తి కర పరిశోధనలపై ప్రసంగాలతో పాటు విద్యార్థులకు గీతంలోని ఆధునాతన ప్రయోగశాలలను సందర్శించే అవకాశం కల్పించారు. బాలల సైన్స్ కాంగ్రెస్ ఈనెల 15వ తేదీ వరకు కొనసాగనుంచి దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక కేరళ రాష్ట్రాల నుంచి జవహర్ నవోదయ విద్యాలయాల విద్యార్థులు అధ్యాపకులు ప్రిన్సిపాల్స్ ఈ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొన్నారు.

## గీతం దూర విద్య కోర్సులలో అడ్మిషన్లు





విశాఖపట్నం, నవంబర్, 13, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయఆనికి అనుబంధంగా గల సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సిడిఓఈ) ఆధ్వర్యంలో దూర విద్యా విధానంలో ఎమ్ ఎ ఇంగ్లీష్ , బిఎ, బికామ్ డిగ్రీ కోర్సులలో 2024 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు సిడోఈ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీనివాస్ తెలిపారు. ఇంటి వద్ద నుంచి దూర విద్యా విధానంలో ఈ కోర్సులను అభ్యసించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడిరచారు. యూనివర్సిటీ గ్రాంట్స కమిషన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో సూచనల మేరకు ప్రవేశ దరఖాస్తు తేదీలను పొడిగించినట్లు ఆయన తెలిపారు పూర్తి చేసిన దరఖాస్తులను నవంబర్ 15వ తేదీలోగా అందజేయవలసి ఉంటుందన్నారు. పూర్తి సమాచారం దొండపర్తిలోని గీతం సిటీ సెంటర్ ను సంప్రదించాల్సిందిగా సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం డిడిఎల్.గీతం.ఈడు వెబ్ సైట్ ను పరిశీలించాల్సిందిగా సూచించారు

## ఘనంగా కృతజ్ఞత అర్పణల పండగ



జగదాంబ, నవంబర్, 13, ప్రభాతవార్త

ఈరోజు మారికివలస జీసస్ బ్లెస్సింగ్స్ చర్చ్ నిర్వాహకులు రెవరెండ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి హార్వెస్ట్ ఫెస్టివల్ లో ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షులు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ గారిని కార్యక్రమనిర్వాహకులు ఘనంగా సత్కరించడం జరిగింది, ముఖ్యఅతిథిగా హాజరైన జాన్ వెస్లీ గారు మాట్లాడుతూ విజయ్ కిషోర్ ద్వారా జరుగుచున్న దేవుని సేవ మరియు సామాజిక సేవలను అభినందించారు, మనిషి జీవితం మట్టితో తయారై చివరికి మట్టిలోనే కలిసిపోతాడని ఆత్మ మాత్రమే పరలోకానికి చేరుతుందని, పుట్టుకకు చావుకు మధ్యలో మనం చేసే పనులే మనం స్వర్గానికి వెళ్దామా నరకానికి వెళ్తామా అనేది నిర్ణయిస్తాయని తెలిపారు. మతం అనేది మనం దేవుని ఆరాధించే ఒక ప్రత్యేకమైన విధానమని, ఏ మతమైనా దేవుడిని వెతుకుకుంటూ వెళుతుందని కానీ క్రైస్తవ మతంలో మాత్రం దేవుడే మనుష్యులను వెతుకుకొని ఈ భూలోకానికి వచ్చి మన అందరి పాపాల కోసం ఆయన మరణించాడని, అలాంటి విశిష్టత కలిగిన మతమే క్రైస్తవ మతం అని చెప్పారు. క్రైస్తవుడంటేనే ఒక ప్రత్యేకమైన గుణగణాలు కలిగిన వ్యక్తిగా అందరిలోనూ ఆకర్షనీయంగా ఉండగలగాలని ఇతరులలో లేని ప్రేమ, దయ, జాలి, కరుణ, సమర్పణ ప్రతి క్రైస్తవుడులోనూ ఉండాలని సూచించారు.అప్పుడే మనం నిజమైన క్రైస్తవులుగా గుర్తించబడతామని చెప్పారు. క్రైస్తవ్యం అంటేనే లోకానికి ఎదురీత అని అలాంటి క్రైస్తవుడుగా పుట్టిన మనం ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని తెలియజేశారు నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించమని యేసు క్రీస్తు చెప్పిన సందేశాన్ని ఈ సందర్భంగా తెలియపరిచారు అనంతరం చిన్న పిల్లలకు పెద్దలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు వాసుదేవరావు,నూకరాజు,కిషోర్,అనంత్, స్త్రీల మైత్రులు ఆశ,సుగుణ,చిన్నమ్మలు,ఈశ్వరి,స్వాతి సంఘ సభ్యులు క్రైస్తవ కుటుంబాలు వారుపాల్గొన్నారు

## శ్రీహరిపురం వుడా కాలనీలో చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

### -చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న మల్కాపురం పోలీసులు




గాజువాక, నవంబర్, 13, ప్రభాతవార్త

మల్కాపురం పోలీస్టేషన్ పరిధి శ్రీహరిపురం వుడా కాలనీ ఎం ఐ జి 175 ఇంటిలో చోరీకి పాల్పడినవ్యక్తిని మల్కాపురంపోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మల్కాపురం పోలిస్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ విభాగం ఏసీపీ లక్ష్మణరావు తెలిపిన వివరాలు... జీవీఎంసీ 60వ వార్డు పరిధి ఎంఐజీ కాలనీ, క్వార్టర్ నెంబర్ 175లో నివాసం ఉంటున్న బీహార్ రాష్ట్రానికి చెందిన శివప్రసాద్ సింగ్ కుటుంబంతో కలిసి తమ బంధువుల శుభకార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 4వ తేదీన బీహార్ వెళ్లారు. అక్కడ పనులు ముగించుకుని ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం తిరిగి తమ ఇంటికి వచ్చే సరికి తమ ఇంటి ముందు భాగం తలుపు తాళం విరిగిపడి ఉంది. అనుమానం వచ్చిన సింగ్ గదిలోకి వెళ్లి చూసే సరికి గదిలో మంచం క్రింద వారు దాచిన 18 తులాల బంగారు నగలు, 50 తులాల వెండి అభరణాలు అక్కడ కనిపించకపోవటంతో ఆందోళనకు గురైయ్యారు. సమాచారాన్ని మల్కాపురం క్రైమ్ పోలీసులకు తెలియజేయటంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజ్ ల ఆధారంగా దాసరి వీర హరి అనే వ్యక్తిని జోవహర్ నగర్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని నిందుతున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. చోరీచేసినవ్యక్తిఆటోడ్రైవర్గా ఉంటూ ఉదయంపూట మిల్క్ పాకెట్స్ ను ఇంటింటికి వేస్తుంటాడని ఈ నేపథ్యంలో గత వారం రోజులుగా ఎం ఐ జి లోని 175 నెం గల ఇల్లు తాళం వేసి ఉండడంతో చోరీ కి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. చోరీ జరిగిన 24గం లలో నిందుతున్ని పట్టుకోవడంలో చొరవ చూపిన గాజువాక సి ఐ ని, మల్కాపురం క్రైమ్ సీఐ శ్రీనివాసరావు ను ఎస్సై రమణ ను, సిబ్బంది ని ఆయన అభినందించారు. ఉన్నతాధి కారులు ఆదేశాల మేరకు కేసు ను త్వరిత గతిన ఛేదించామని తెలిపారు. మీడియా సమావేశంలో డీసీపీ మోహనరావు సిబ్బంది పాల్గొన్నారు.

## 17 న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా యు లకు సత్కారం..

జగదాంబ, నవంబర్, 13, ప్రభాతవార్త

ఈ నెల జాతీయ విద్యా దినం స నాడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లు పొందిన విశాఖ...మరియు అనకాపల్లి జిల్లా లకు చెందిన పాఠశాల ఉపాధ్యాయు లకు ఈ నెల 17 ఆదివారం ఉదయం పది గంటలకు డాక్టర్ ఎల్ బి.కళాశాల ఆవరణ లో గల గాంధి సెంటర్ హాలు లో ఈ కార్యక్రమం జరగ నున్నది. బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు గాంధీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యం లో జరగనున్న ఈ.కార్యక్రమం లో సెంచరియన్ యూనివర్సిటీ ఛాన్సులర్ ఆచార్య జి.ఎస్.యెన్.రాజు ... గాంధీ సెంటర్ అధ్యక్షులు మరియు నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సెలర్.ఆచార్య.వి.బాలమోహన్ దాస్ మరియు జిల్లా విద్యాశాఖాది కారి ఎన్.ప్రేమకు మార్ పాల్గొని అవార్డు గ్రహీతలను సత్కరిస్తారు

# హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే కార్యక్రమాలు



అనకాపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని కొండ కొప్పాకలో జిల్లా పరిషత్ పాఠశాల నందు చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్, మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ దినపత్రిక సంపాదకులు విల్లూరి వెంకటరమణమూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ క్రిష్ ఐకాన్ హాస్పిటల్స్, మోషన్ ఐ కేర్ స్కూల్ హెల్త్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నందు వైద్యులు పాల్గొని 323 మంది విద్యార్థులకు పైగా హెల్త్ చెకప్ నిర్వహించి అవసరమైన విద్యార్థులకు ఉన్నత వైద్యానికి విశాఖ డైరీ నుండి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఇందులో ప్రధానంగా గుండెకు సంబంధించిన టు డి ఈకో టెస్ట్, సంబంధిత గుండె పరీక్షలు పిల్లల గుండెని పనులు డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్ ప్రజు, డెంటల్ వైద్యులు ఆకాష్, విశాఖ ఐ హాస్పిటల్ ట్రస్ట్ ఈ. సాయి కృష్ణ, జీవి వాణి, వై కుమారి, విద్యార్థులకు అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ కార్యదర్శి శ్యాం ప్రసాద్, రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ దినపత్రిక సంపాదకులు విల్లూరి వెంకటరమణమూర్తి చేదుల మీదగా ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో పాల్గొన్న విద్యార్థులకు జూనియర్ సీనియర్ విభాగాలకు చెందిన విద్యార్థులకు జ్ఞాపకను అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పాఠశాలలోనూ ఇటువంటి మెడికల్ క్యాంపులో నిర్వహించి పౌష్టికాహార లోపాల వల్ల వచ్చే ఇబ్బందులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులు ఎప్పుడు ఎలా చూసుకోవాలో అవగాహన పెంపొందించాలన్నారు. ఇటువంటి మెడికల్ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుత సాంకేతిక విధానంపై విద్యార్థులకు అవగాహన పెంపొందించడం చాలా అవసరం అన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు స్వచ్ఛంద సంస్థ పిరాట్ల నరసింహామూర్తి ఆధ్వర్యంలో వంద మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, విద్యార్థులకు లడ్డు పంపిణీ చేశారు. హ్యూమన్ రైట్స్ కమిషన్ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మల్ల సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు వి ఎస్ సుమమణి, ఇతర ఉపాధ్యాయులు, హోమం రైట్స్ మహిళా విభాగ నీలకంఠ సంతోష్ లక్ష్మి, తాటిపాక లక్ష్మి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కోసూరు మోహన్ రావు, గ్రామ పెద్దలు వానపల్లి బాబురావు, నెట్టం నాగేశ్వరావు, బి మురళీధర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్క నిర్భాగ్యులకు దుప్పట్ల పంపిణీ



అనకాపల్లి, నవంబర్ 13, ప్రభాత వార్త

పట్టణంలో సోమవారం రాత్రి రోడ్డు ప్రక్కన, ఫుట్ పాత్ ల మీద ఇల్లు లేని, కప్పుకోవడానికి బట్ట లేని వారిని గుర్తించి, వారికి దుప్పట్లు అందచేసారు. జేడీ ఫౌండేషన్, శ్రీ జానకి రామా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నుదురుపాటి తాతాజీ, వరలక్ష్మి, సంఘ సభ్యులు పట్టణంలో తిరిగి నిర్భాగ్యులకు అందచేసారు. శారదా నది బ్రిడ్జి ఫుట్ పాత పైన పడుకున్న నిరుపేదలకు, రింగ్ రోడ్డు, నాలుగు రోడ్లు జంక్షన్ డివైడర్లు మీద పడుకున్న 20 బీదవారికి 20 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. ఇటువంటి వారిని ఆదుకునే మంచి కార్యక్రమాలు తమ ఆర్గనైజేషన్ ద్వారా చేపడుతున్నట్లు తెలిపారు.

# బీ స్మార్ట్ డోన్ట్ స్టార్ట్

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, నవంబర్ 13, ప్రభాత వార్త

బీ స్మార్ట్ డోన్ట్ స్టార్ట్ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపునిచ్చారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల నిర్మూలనే ధ్యేయంగా జిల్లా పోలీసులు మొదలు పెట్టిన"సంకల్పం" కార్యక్రమం బుధవారం డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగదారులు, అమ్మేవారి, సరఫరా చేసేవారి సమాచారం పోలీస్ వాట్సాప్ నెంబర్ 93929 18196కు తెలియ జేయాలని కోరారు. విద్యార్థులు సన్మార్గంలో నడిచి, వారిలో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపర్చి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. యువత విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని, మత్తు పదార్థాల జోలికి పోరాదని సూచించారు. నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపోతున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసుశాఖ ఖిఖిసంకల్పంఖిఖి అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. డైట్ కాలేజ్‌లో నిర్వహించిన, మాదక ద్రవ్యాల వినియోగం యువతపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నది. వారి జీవితాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్థమయ్యే విధంగా చిన్న చిన్న వీడియోలను ప్రదర్శిస్తున్నామన్నారు. అదే విధంగా మత్తు పదార్థాలు యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏవిధంగా చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషనుతో వివరించి, విద్యార్థులలో చైతన్యం తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. యువత ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించిన తరువాత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడానికి ఎంతో సమయం పట్టదన్నారు. తొలి స్నేహితులు ప్రోత్సాహంతో, డ్రగ్స్ తీసుకొంటే ఏవిధమైన ఆనందాన్ని పొందవచ్చునో తెలుసుకోవాలన్న ఆసక్తి, స్నేహితులు హేళన చేస్తారని, చులకనగా చూస్తారన్న భావనతోను వారి ఒత్తిడికి తలొగ్గి, మాదక ద్రవ్యాలను సేవించడం, వాటికి అలవాటు పడి, చివరకు బానిసలుగా మారుతున్నారు వాస్తవాన్ని యువత గుర్తించుకోవాలన్నారు. సినీ డైరెక్టర్ నక్కిన త్రినాధరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలపై పోలీసులు ఉక్కుపాదం మోపాలన్నారు. నేటి యువత డ్రగ్స్, గంజాయి జోలికి పోకుండా నీతివంతమైన సమాజానికి కృషి చేయాలన్నారు. డైట్ చైర్మన్ రత్నాకర్ మాట్లాడుతూ, విద్యార్థులను గంజాయి ఉచ్చులోకి లాగేందుకు జాతీయ స్మగ్లర్లు యత్నిస్తున్నారని, వారి జోలికి పోరాదని విద్యార్థులకు సూచించారు. జీవిత బాధ్యతలు, ద్రవరూపంలో గంజాయి అమ్మకాలు చేస్తున్నారని, వాటిపై పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం తో పాటు దేశాన్ని డ్రగ్స్ రహితం చేసేందుకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీ ఆర్.వైకుంఠరావు, డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ కృష్ణ చంద్ర, డైట్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొత్తూరు గ్రామ ప్రజలకు మంచినీటి సదుపాయం

## మంచినీటి కుళాయిలు ప్రారంభించిన సుందరపు సత్యనారాయణ



ఎలమంచిలి, నవంబర్ 13 ప్రభాతవార్త

నియోజకవర్గం రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో మంచినీటి సదుపాయం లేక ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారు. దీనిని నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి గ్రామ ప్రజలు తీసుకెళ్లడంతో గ్రామంలో మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు దీనిని సుందరపు సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపమాకలో పొలం పిలుస్తుంది..

## రైతులకు సాంకేతిక సూచనలు వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

ఉప్మాక రైతు సేవ కేంద్రంలో మండల అగ్రికల్చర్ ఏవో ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం రైతుల సమక్షంలో వారి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వివిధ ప్రస్తుత వరి పొలాలు ధాన్యం పరిపక్వ దశ నుండి పాల కంకి దశలో ఉన్నాయన్నారు. ఈ దశ లోకంకి నల్లి , కంపు నల్లి, రెల్ల రాల్చు, గోధుమ మచ్చ మరియు మాని పండు వంటి తెగుళ్ళు ఆశించే అవకాశం ఉన్నందున ఎసిఫేట్, ప్రొఫెనోఫాస్ 400మి.లీ మరియు ప్రొపికొనజోల్ 200 మి. లీ పిచికారి చేయాలని సూచించారు.అలాగే వరి మాగనులలో అపరాలు వేసుకోవాలి అని తెలియజేయడమైనది.ఈ కార్యక్రమము లో నాయకులు కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ఈ కేవైసీ చేయించుకొని అందరూ లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంటల భీమా, పీఎం కిసాన్ డబ్బులు పడని లబ్ధిదారులకు ఒక మాస్ అవగాహన కల్పించి ఈకేవైసి లు చేయించి గ్రీవెన్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు, మనబల తాతారావు, గుద్దటి సత్తిబాబు, గ్రామ పెద్దలు , ఆర్ ఎస్ కె సిబ్బంది రాజు ,నాయుడు,,రాజ్యలక్ష్మి ,కొండలరావు రైతులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామీణ రహదారులు పూర్తి చేస్తాం : కూటమి నాయకులు



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని జానకయ్యపేట గ్రామంలో ఎక్కడైతే రహదారి లేదో అన్నిచోట్ల కూటమి ప్రభుత్వంలో రహదారులు నిర్మించేందుకు సిద్ధం చేశామని మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, సర్పంచ్ సింహాచలం, జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు లు సంయుక్తంగా అన్నారు. కూటమి ప్రభుత్వంలో మంజూరైన లక్షల రూపాయలు గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంజూరైన రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కురుందాసు అప్పలరాజు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రహదారులు లేని గ్రామాలను సరిగా గుర్తించి అన్ని గ్రామాలకు రహదారులు నిర్మించాలని ఏకైక లక్ష్యంతో నిధులు మంజూరు చేసి రహదారులు నిర్మిస్తున్నారని అన్నారు. జానకయ్యపేట గ్రామాన్ని అన్ని విధాలుగా ఈ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసి చూపిస్తామని కులం దాసు అప్పలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మొల్లి శ్రీను, దేవర అప్పలరాజు, చందక నానాజీ , దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు ఆసరా



ఎలమంచిలి నవంబర్ 13, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు తో కార్యకర్తలకు ఎన్నో ప్రయోజనాలు, కుటుంబానికి ఆసరా ఉంటుందని పార్టీ మీడియా కోఆర్డినేటర్ కరణం రవి కుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎర్రవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కరణం రవికుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ తో పాటు విద్య, వైద్య ఎన్నో సదుపాయాలు సమకూరుస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యకర్తలను ఉద్దేశించి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీ అన్ని విధాల ఉపయోగపరంగా ఉంటుందని తెలిపారు. ఈ దఫా సభ్యత నమోదు కార్యక్రమంలో యువకులు అధికంగా సభ్యత్వం తీసుకుంటున్నారని రవికుమార్ తెలిపారు. టిడిపి యువ నాయకులు సేనాపతి తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# 30 లక్షల విలువైన మొబైల్ ఫోన్లు రికవరీ

## బాధితులకు అందచేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, నవంబర్ 13, ప్రభాత వార్త

అనకాపల్లి జిల్లా పోలీసులు 8వ విడతలో సుమారు 30 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా అందజేసారు. ఇప్పటివరకు మొత్తం సుమారు 3,500 ఫిర్యాదులు నమోదు కాగా, మొత్తం 8 విడతల్లో 2,208 మొబైల్ ఫోన్ల ను (సుమారు విలువ రూ.3 కోట్ల, 07 లక్షల రూపాయలు) పోగొట్టుకున్నవి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో" మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు తమిళనాడు రాష్ట్రాలు నుండి బాధితుల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడం తో బాధితులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్, సి.సి.ఎస్ పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్ లకు వెళ్ళడం పై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారని, సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరీ అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.

# అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై శిక్షణ





గొలుగొండ నవంబర్ 13, ప్రభాతవార్త

మండల పరిషత్ గ్రామపంచాయతీల అభివృద్ధిపై వార్షిక ప్రణాళిక సిద్ధం చేసేందుకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మేరీ రోజ్ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి ప్రణాళికగా మండల పరిషత్ ద్వారా జరిగే అభివృద్ధి ప్రణాళిక, గ్రామపంచాయతీలు గ్రామాల అభివృద్ధి కి అవసరమయ్యే బడ్జెట్ పై ఈ శిక్షణలో వివరించారు. మౌలిక వసతులు రూపకల్పన, రోడ్లు,తాగునీరు, పంచాయతీ లో జరిగే అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయ్యే నిధులు సమకూర్చే విధంగా బడ్జెట్ రూపకల్పన ఉంటుందని ఎంపీడీవో అన్నారు. ఆర్థిక సంవత్సరంలో అవసరమయ్యే పనులు వాటికి అయ్యే ఖర్చు ఏ విధంగా గుర్తించాలి. ఆర్థిక రూపకల్పన రూపొందించడంపై వివరించారు. మండల పరిషత్ ద్వారా అన్ని శాఖల అధికారులు వారు వారి వారి శాఖల పరంగా అవసరమయ్యే నిధులు అంచనా ప్రణాళిక తయారు చేయాలన్నారు. పంచాయతీల్లో అవసరమయ్యే ముందస్తు ప్రణాళిక నిధులు సిద్ధం చేసి ఉంచాలన్నారు. వార్షిక ఆదాయాలు ఖర్చు తగిన ప్రణాళిక ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ, ఏపిఎం కరుణానిధి, ఏపీఓ సూర్య మణి,ఏవో వెంకట సత్యనారాయణ, ఇన్చార్జి ఈఓపిఆర్డి శ్రీనివాసరావు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నేలబావిని శుభ్రం చేసిన పంచాయతీ అధికారులు.. అభినందించిన కాలనీవాసులు



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని ధోని వాని లక్ష్మీపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న నేలబావిని జిల్లా పంచాయతీ అధికారులు ఆదేశాల మేరకు బుధవారం నూతిలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. తేజ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దూలపల్లి నాగేశ్వరరావు ఈ నేల బావిలో ఉన్న చెత్త ను తొలగించాలని ప్రజలు మంచినీరు తాగేట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులకు జిల్లా అధికారులకు విన్నవించిన విషయం తెలిసినదే.! ఈ విషయంపై స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి ఆదేశాల మేరకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సీతారామరాజు, ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు లు సూచనల మేరకు కార్యదర్శి నరసింహా రావు హుటా హుటిన నేలబావని శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. స్పందించిన కార్యదర్శి కార్యదర్శి నేలబావని శుభ్రం చేసి వాడుకలోకి తెచ్చిన సందర్భంగా కాలనీవాసులు అభినందించారు. కొద్ది రోజుల్లో పైన మెస్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కార్యదర్శి నరసింహా రావు స్థానిక విలేకరులకు తెలిపారు.

# పాత కృష్ణాదేవి పేటలో రెవెన్యూ గ్రామసభ రీ సర్వే



గొలుగొండ నవంబర్ 13, ప్రభాతవార్త

రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో భూ సమస్య లపై రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహాశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. పాత కృష్ణాదేవి పేటలో ఏర్పాటుచేసిన గ్రామసభలో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఇప్పటివరకు 21 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించామని 750 పైగా దరఖాస్తులు భూ సమ స్యలపై అందాయని అన్నారు. వాటిని అక్కడికక్కడే కేటగిరీ వారీగా ఆన్లైన్ చేసి రెవెన్యూ పోర్టల్ లో పొందుపరిచామన్నారు. రైతుల అందించిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి తగిన పరిష్కారం చూపుతామని తెలిపారు. 0గ్రామంలో రైతులు సర్వేలో చోటు చేసుకున్న సమస్యలపై దరఖాస్తులను అందించారు. 30 దరఖాస్తులు అందినట్లుగా రెవెన్యూ అధికారులు తెలిపారు. స్థానిక కూటమి నాయకులు, రిసర్వే డి టీ కొండబాబు, మండల సర్వే సత్యనారాయణ, వీఆర్వోలు, అసిస్టెంట్ సర్వేలు, రెవెన్యూ సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గ్రామీణ పంచాయతీ రాజ్ అభివృద్ధి ప్రణాళికలపై ముగిసిన శిక్షణ..





నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

గ్రామీణ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు రెండు రోజులు పాటు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎంపీటీసీ, సర్పంచులకు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ఇన్చార్జిఓపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు పరివేక్షణలో ఈ శిక్షణ తరగతులు ముగిశాయి. చివరి రోజు శిక్షణా తరగతులు హాజరైన జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి శిక్షణకు హాజరైన సర్పంచులు ఎంపీటీసీలతో గ్రూప్ ఫోటో దిగారు. ఇదే స్ఫూర్తితో పంచాయతీలు అభివృద్ధి విషయంలో పనిచేయాలని సూచించారు డివిజనల్ పంచాయతీ అధికారి మూర్తి ఉన్నారు.





# గుండుపాలలో పొలం పిలుస్తుంది..



గొలుగొండ నవంబర్ 13, ప్రభాతవార్త

వరి సాగులో రైతులు వ్యవసాయ శాఖ సూచనలు సలహాలు పాటించాలని మండల వ్యవసాయ అధికారిని సుధారాణి అన్నారు. గుండుపాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. వరి పంట ఆశాజనకంగానే ఉందని నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలన్నారు. వరి వెన్ను వంచె సమయం కావడంతో రైతుల అప్రమత్తంగా ఉండాలని పంటను ఎప్పటికప్పుడు పరిశీలించి ఏవైనా సమస్యలు తలెత్తితే స్థానిక వ్యవసాయ క్షేత్ర స్థాయి సిబ్బందికి లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం పంట పొలాల్లో రైతులతో కలిసి సందర్శించి గాలి ఆడేలా బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం వడపర్తిలో జీడి మామిడి రైతులతో తోటలను పరిశీలించారు. ప్రస్తుతం బీమా సౌకర్యం ఉందని జీడి మామిడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎకరాకు 1540 పంటల బీమా చెల్లిస్తే ఎటువంటి నష్టం బాటిల్న బీమా వర్తిస్తుందని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ముందడుగు వేస్తున్న పోలీసులు

## జాతీయ రహదారిపై అవగాహన బోర్డులు



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో స్థానిక పోలీసులు పెద్ద ఎత్తున ప్రచార నిర్వహించే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. సిఐ కే. కుమార స్వామి నేతృత్వంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల విషయంలో ఎటువంటి జాగ్రత్తలు వహించాలి అనే విషయంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు దారిపొడిగిన సర్కిల్ పరిధిలో ప్రత్యేకమైన బోర్డులను ఏర్పాటు చేశారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, బైక్ పై ప్రయాణం చేసేవారు వేగవంతమైన ప్రయాణం మానుకోవాలని, మద్యం తాగి వాహనం నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, హెల్మెట్ ధరించాలని, ఆటో డ్రైవర్లు పరిమితిని మించి ఎక్కువ మందితో వాహనం నడపరాదని, జాతీయ రహదారి పైన రోడ్లు దాటేటప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయం పైన, చిన్నారులకు వాహనాలు ఇవ్వకూడదని, ఇటువంటి సంఘటన పైన ఈ బోర్డులో చిత్రాల రూపంలో తయారుచేసి వాటిని వాహనదారులకు అవగాహన కలిగించే విధంగా ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై సిఐ కె .కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఈ బోర్డులను ఎస్సై సన్నీ బాబు సారధ్యంలో ఏర్పాటు చేశారు. హెడ్ కానిస్టేబుల్ బంగారి, వెంకట్రావు, కిషోర్ లతోపాటు కానిస్టేబుల్ రమేష్ ,హోమ్ గార్డ్ రెడ్డి, రాజు ఉన్నారు.

# హెచ్ఐవి వ్యాధిగ్రస్తులపట్ల వివక్షత చూపకుండా సహాయం అందించాలి



మాకవరపాలెం నవంబర్ 13 ప్రభాతవార్త

హెచ్ఐవి వ్యాధి కారణాంతకం కాదని, ఇటువంటి రోగుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమతో సహాయం అందించాలని లచ్చన్నపాలెం గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ పాతల రాంబాబు సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని లచ్చన్నపాలెం పంచాయతీ కార్యాలయంలో వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో రామస్థాయి ఎడ్యుకేట్ సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోతల రాంబాబు మాట్లాడుతూ హెచ్ఐవి రోగులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలలో ప్రత్యేక అవకాశం కల్పించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో లింకువర్కర్స్ స్కీమ్ సూపర్వైజర్ డి.రమణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలందరూ హెచ్ఐవి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను మనలో ఒకరిగా భావించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని రమణ తెలియజేశారు. కార్యక్రమంలో లింక్ వర్కర్ రమణమ్మ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. తరచూ రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా మనలో ఉండే ఆరోగ్య లక్షణాలను తెలుసుకునేందుకు వీలవుతుందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సచివాలయ సిబ్బంది గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిషోర్ బాలికలకు,గర్భిణీలకు రక్త హీనతలపై అప్రమత్తం కావాలి



మాకవరపాలెం నవంబర్ 13 ప్రభాతవార్త

కిషోర్ బాలికలకు, గర్భిణీలకు రక్త హీనత లేకుండా చూడాలని టాస్క్ ఫోర్స్ టీమ్ లీడర్ డాక్టర్, లూసీ కార్థియా అన్నారు. ఈమేరకు బుధవారం మండలంలోని జి. కోడూరులో హెల్త్ సెంటర్ జిల్లా ఆరోగ్యశాఖ టాస్క్ ఫోర్స్ బృందం హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలుపై ఆరా తీశారు. సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన కిషోర్ బాలికలకు గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా ఆరోగ్యశాఖ టాస్క్ ఫోర్స్ బృంద నాయకురాలు డాక్టర్ లూసీ కార్థియా మాట్లాడుతూ కిషోర్ బాలికలకు గర్భిణీ మహిళలకు పరుచూ రక్త పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. తరుచూ రక్తపరీక్ష నిర్వహించడం వలన వారిలోని రక్తహీనత గుర్తించేందుకు వీలవుతుందన్నారు. ప్రస్తుతం వర్షాలు కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. సెంటర్ పరిధిలో అందుతున్న వైద్య సేవలు పట్ల పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత వైద్య సిబ్బంది తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ గణాంక అధికారి ఏ.రామచంద్రరావు డిపిఓ జగదీష్ డేటామేనేజర్ జనార్ధన్ రావు మాకవరపాలెం పిహెచ్సి వైద్యాధికారి సీతారామలక్ష్మి కోడూరు హెల్త్ సెంటర్ పరిధిలోని సిబ్బందిపాల్గొన్నారు.

# పంచాయతీ వ్యవస్థ కీలకమైనది.. అందుకే పక్కా ప్రణాళిక ఉండాలి: డిపిఓ "శిరీష రాణి"



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

పంచాయతీ రాజ్ వ్యవస్థ చాలా కీలకమైనదని అందుకోసమే ప్రతి పంచాయతీకి అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ప్రణాళిక అనేది అవసరం ఉందని దానికి అనుగుణంగా ఉన్న వనరులకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి పిలుపునిచ్చారు . బుధవారం గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు పై పంచాయతీ సర్పంచులు ఎంపిటిసిలకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆమె హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతి అభివృద్ధి విషయంలో ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతైనా అవసరం అని అన్నారు. ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగిన సర్పంచులు ఎంపీటీసీలు ఆ గ్రామానికి ఎటువంటి పనులు చేపట్టాలి ఎటువంటి అభివృద్ధి పథంలో నడిపించాలి అనేది ముందుగా నిర్ణయిస్తారు. కనుక ఆ విధంగా ప్రణాళికలు ఉంటే అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. మండల స్థాయి గ్రామస్థాయి అధికారులకు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు



అందించాలని ఆ సమన్వయంతో పని చేస్తే ప్రతి పంచాయతీ అభివృద్ధి పథంలో ఉంటాదని అన్నారు. పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల విషయంలో సమన్వయంతో ముందడుగు వేస్తే మంచి ఫలితాలు చూడ్డానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. జిల్లా పంచాయతీ తరపున సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలపై పలు సూచనలు చేశారు. అనంతరం కార్యదర్శి నరసింహా రాజు ఏ పద్ధతిలో ప్రణాళికలను తయారు చేసుకోవాలి అనేది విభాగాల వారీగా వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి మూర్తి, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోశల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు తో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో పాటు డిజిటల్ అసిస్టెంట్లు వెలుగు ఈవోలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రోడ్డు మీద ఇసుక తొలగింపు



డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 13ప్రభాత వార్త

మండలంలోని సోవ్వా రహదారి బలియాగూడ గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇసుకలోడును రహదారికి మధ్యలో వేయడంతో రాకపోకలకు తీవ్రత అంతరాయం ఏర్పడింది. ఈనెల 7న వార్త దినపత్రికలో ఇసుక తొలగించారు అనే శీర్షికతో వెలువడిన వార్తకు స్పందించిన అధికారులు బుధవారం రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇసుక ను తొలగించారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉందని వాహన చోదకులు తెలిపారు.

## రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌ను కలిసిన నూతన జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,నవంబర్ 13ప్రభాత వార్త



రాష్ట్ర ప్రభుత్వం నియమించబడిన గిరిజన కోఆపరేటివ్ ఆపరేషన్ చైర్మన్ నియమితులైన కిడారి శ్రావణ్ కుమార్ విజయవాడ లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ శాఖ మాత్యులు గుమ్మడి . సంధ్యా రాణి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా. శ్రీనివాసరావు ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువా కప్పి సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, జీసీసీ ని ప్రగతి పథంలో నడిపిస్తానని, గిరిజనులకు మరింత అండగా జి సి సి సేవలు ఉంటానని, గిరిజనులకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తానని చైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు. జీసీసీ ఉత్పతులు అన్ని వర్గాలకు చేరువ చేయడానికి నా వంతు కృషి చేస్తానని, రాష్ట్రంలో 26 జిల్లాలకు జీసీసీ ముడి సరుకులు ఉత్పత్తి చేయడానికి, జీసీసీ అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తాననీ శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు.

## గంజాయికి ఎవరూ బానిసలు కావొద్దు : సి.ఐ.సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త



గంజాయికి ఎవరూ బానిసలు కావొద్దని రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు అన్నారు. బుధవారం మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో ఏ.పి.యం రామాంజ నేయులు అధ్యక్షతన గంజాయిని పూర్తిగా నివారణకు మహిళా సంఘాలకు సహాకారంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.ఐ మాట్లాడుతూ గంజాయి రహిత జిల్లాకు మహిళలు తోడ్పాటు అవసరమని అన్నారు. గంజాయి రవాణాలో గిరిజనులు పట్టుబడుతున్నారని అన్నారు. గంజాయి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబరుకు తెలుపవచ్చునని అన్నారు. ఆన్ లైన్ అప్పులు చేసి మోసపోవద్దని సూచించారు. గ్రామాల్లో మహిళలకు వి.ఓ.ఏ లు గంజాయి వల్ల నష్టంపై అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఎస్.ఐ నరసింహ మూర్తి అన్నారు. మండల మహిళా సమైఖ్య కార్యదర్శి దేవి మాట్లాడుతూ గంజాయిలో 500 మంది పట్టుబడిన చిన్నారులు సమాచారంపై నోరు విప్పడం లేదని అన్నారు. మనపిల్ల లు భవిష్యత్తు మన చేతుల్లో ఉన్నదని అన్నారు. గంజాయి వల్ల వచ్చే అనర్థాలపై గ్రామ సంఘాల సమావేశాల్లో తెలు పామని వి.ఓ.ఏ లను కోరారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ. పి.యం రామాంజనేయులు, సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ నరసింహమూర్తి, ఉపాధి ఏ.పి.ఓ సురేష్ కుమార్, ఆడిసినల్ ఎస్.ఐ. వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ మదన్, ఎస్.బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, మండల సమైఖ్య ఉపాధ్యక్షులు ఎల్లం మంగ, ట్రెజరర్ కోసూరి లక్ష్మి, సి.సిలు యం. సుధాకర్, సి.హెచ్.వి.వి.సత్యనారాయణ, కె.లక్ష్మీనారాయణ, వి.కళ్యాణ చక్రవర్తి, ఎల్.రామకృష్ణ, ఎల్.లింగమ్మ, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, వి.ఓ ఏ లు పాల్గొన్నారు.

## జిల్లా ఎమ్మార్పీఎస్ సమావేశం..జిల్లా అధ్యక్షులుగా మోర్త బుజ్జి

రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మోర్త బుజ్జి ఎంపికయ్యారు. రాజవొమ్మంగి ఆర్ అండ్ బి అతిథి గృహ ఆవరణలో 12 తేదీన ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ మాదిగలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఏజెన్సీలోని మాదిగలకు ఏ ప్రభుత్వం వచ్చినా న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ జాతి అందించే దిశగా అడుగులు వేసి ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగ గొప్పతనాన్ని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మాదిగలకు వివరించారు. మాదిగలకు ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా సంఘ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. అల్లూరి జిల్లాలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నిక జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాకు జిల్లా అధ్యక్షులుగా మోర్త బుజ్జి బాబును నియమించారు. నిడమర్తి చిన్నబాబును రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. మండల కన్వీనర్ గా పెద్దాడ నూకరాజును నియమించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉత్తరాంధ్ర అధ్యక్షులు నిడమర్తి చిన్నబాబు, ఏఎస్ఆర్ జిల్లా ఎమ్మార్పీఎస్ పి నాగేశ్వరరావు, ఎంఎస్పి ఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు సర్రా చిట్టిబాబు, మాదిగ ఎంజెఎఫ్ ఎస్ఆర్ అధ్యక్షులు అయినవిల్లి మోహన్, సీనియర్ నాయకులు మోర్త బుజ్జి, పెద్దాడ నూకరాజు, గుండేపల్లి జీవరత్నం, అయినవిల్లి తాతారావు, బొడపాటి కామరాజు, కోరుమిల్లి నూకరాజు, వాకాడ అప్పారావు పిల్లి కిరణ్,, పెదపూడి లోవరాజు, మోర్త శ్రీను, ఏజెన్సీ ప్రాంతంలో గల మాదిగలు భారీస్థాయిలో పాల్గొన్నారు.

## గిరిజన ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటన చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స డిమాండ్

అరకులోయ, నవంబర్ 13, ప్రభాతవార్త



గిరిజన ప్రత్యేక డీఎస్సీ పై బడ్జెట్ సమావేశం లో చర్చించి, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని అల్లూరి జిల్లా సిపిఎం కార్యదర్శి పి. అప్పలనర్స డిమాండ్ చేశారు. బుధవారం అరకులోయలో సిపిఎం పార్టీ 8వ మండల మహాసభ ఘనంగా జరిగాయి. ముందుగా సిపిఎం పార్టీ నాయకులు కిల్లో మొద్దు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారం ఏచూరి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఉ. ఉమామహేశ్వరరావు పూలమాలలు వేసి ఘననా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స మాట్లాడుతూ జి.ఓ. నెం 3 చట్టబద్దత కల్పించి గిరిజన ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఎన్నికల బరిలో దిగి గెలిచాక సూపర్ సిక్స్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండ కూటమి ప్రభుత్వం పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఆదివాసీ ప్రాంతంలో జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు 6.57శాతం కేటాయించాల్సి ఉండగా కేవలం 2.57 శాతం కేటాయించారని, ఈ బడ్జెట్ కేటాయింపులో ఆదివాసీలకు కూటమి ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేసిందని విమర్శించారు. గిరిజన ప్రాంతంలో ఉన్న సహజ సంపదను కొల్లగొట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. గత ప్రభుత్వం వి.ఒ.ఎ ల కాలపరిమితి సర్క్యులర్ తీసుకొచ్చిందని, అదే బాటలు కూటమి ప్రభుత్వం వి.ఒ.ఏ కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గ్రామ వాలంటీర్లను ఎన్నికల సమయంలో రెన్యువల్ చేసి, జీతాలు పెంచుతామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేసి గిరిజన ప్రాంతంలో అభివృద్ధి ఎందుకు ఖర్చు చేయడం లేదని ప్రశ్నించారు. పీవీటీజీ లకు జన్మన్ పథకం కింద 2.39 ఇల్లు నిర్మాణాలు కేటాయించారని, ప్రస్తుతం ఉన్న ధరలకు ఎటు చాలవని, ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జన్మన్ పథకం కింద 11 రకాల అభివృద్ధి పనులు జరగాలని , కానీ ఒక్క ఇల్లు పనులు తప్ప మిగిలిన పనులు ఎక్కడ జరగడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జిలు పేరుతో 18 కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు పెంచారని,స్మార్ట్ మీటర్ పేరుతో దోపిడీకాలని ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు . ఉచిత ఇసుక ఇస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె. రామారావు, మండల కమిటీ సభ్యులు, జి చిన్నారావు, జన్ని భగత్ రామ్, బుజ్జి బాబు, మగ్గన్న, రామన్న,కె.జగన్నాథం,బి.ధశరథ్, కె.రమేష్ ,కె.ముకుంద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీలేరు కాంప్లెక్స్‌లో గాడి తప్పిన సెక్యూరిటి పాలన !!



మోతుగూడెం, నవంబరు13, ప్రభాతవార్త

వేల కోట్ల రూపాయల విలువైన జలవిద్యుత్ ప్రాజెక్టు వాటి నిర్వహణ పరిరక్షణ లో మాత్రం సెక్కురిటి విదినిర్వహణ గాడి తప్పిన వైనం ఏ.పి.జెన్ కొ సీలేరు జలవిద్యుత్ కేంద్రాలలో కాన రావస్తుంది!!. ఇందుకు సంబందించి సీలేరు డొంకరాయి పోల్లూరు (మోతుగూడెం) జలవిద్యుత్ ప్రాజెక్టుల లొ విదినిర్వహణ చేస్తున్న జెన్ కొ ఉద్యోగుల రక్షణ కొసం మరియు 560 కొట్ల రూపాయల నిదులతొ పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో నిర్మాణం జరుగుతున్నా 5,6 యూనుట్ల ముడి పరికరాలు విలువైన నిర్మాణా సామాగ్రీ పర్యవేక్షణ కొసం ఈ సమయం లొ పటిష్టమైన పహారాతో బలోపేతమైన సెక్యూరిటి ఎంతొ అవసరం. కాని ప్రస్తుతం ఇక్కడ పటిష్టమైన సెక్యూరిటి వ్యవస్థను సంరక్షిస్తు ఓ ఉన్నత స్థాయి అధికారి పర్యవేక్షణ లేకపోవటం కేవలం ఇన్ స్పెక్టర్ స్థాయి అధికారి తొ ఎక్స్ ఆర్మీ సిబ్బంది తొ హుంగార్డ్స్ తో కొద్దిపాటి జెన్ కొ సెక్కురిటి గార్డ్స్ తొ క్రమశిక్షణా కంట్రోల్ లేని సుమారు100 మందిలోపు తాత్కాలిక డిప్యూటిషన్ సిబ్బంది తో మూడు ప్రాజెక్ట్ లలొ విది నిర్వహణ కొనసాగుతుందని పలువురు వాపోతున్నారు. అనేక పర్యాయాలు సీలేరు కాంప్లెక్స్ లొ స్టీలు పాత ఇనుము విలువైన ఇత్తడి కాఫర్ రాడ్స్ ఐరన్ పైపులు దాంతొ పాటు సిమెంట్ కూడా ఇక్కడ చోరికి గురైన సందర్బాలు ఉన్నాయి తిరిగి కొంత రికవరి చేసిన సందర్బాలు కుడా నెలకొన్నాయి.గత 4 నెలల క్రితం డిప్యూటిషన్ పై అసిస్టెంట్ సెక్కురిటి అధికారిగా విదినిర్వహణ చేసిన (ఏఎస్ఓ) మదర్ డిపార్ట్మెంట్ కు తిరిగి వెల్లిపోవటం తొ ఆ అధికారి స్థానం లొ నేటి వరకు మరే అధికారిని నియమించక పోవటంతో క్రిందిస్థాయి సిబ్బందితొ విజిలెన్స్ అండ్ ఫ్లయింగ్ స్కాడ్ సెక్యూరిటి విదినిర్వహణలో నాయకుడులేని పాలనలా గాడితప్పినట్లుందని పలువురు వాపోతున్నారు!! జలవిద్యుత్ కేంద్రాల ఆస్తులు పరిరక్షణకు గాడితప్పని కర్తవ్యంతొ భాద్యతలతో ప్రస్తుతం ఉన్న సిబ్బంది తో పరిరక్షించు కొవచ్చాంటారా!! ఆస్తుల సంరక్షణలొ మరంత కట్టుదిట్టమైన భద్రత కోసం త్వరలో ఉన్నతస్థాయి సెక్కురిటి అధికారిని నియమించి ఏపి జెన్ కొ యాజమాన్యం సీలేరుకాంప్లెక్స్ లో వున్న సెక్యూరిటి లోపాలను సరిచేసుకోవలనీ ఆశిద్దామా!!

## నియంత్రణ ఎక్కడ.?

***గుప్పుమంటున్న.. గుడంబా అధికార యంత్రాంగం చర్యలు శూన్యమా? రోడ్డున పడుతున్న పేద కుటుంబాలు.. ఆర్థికంగా చిదిగిపోతున్న బ్రతుకులు.. ఎక్కడ ఈ నియంత్రణ ? ఎక్కడ చూసినా కన్నీటి ఘోష. .. అగని నాటుసారా తయారీ కేంద్రాలు.. జోరుగా నడుస్తున్న అక్రమ మద్యం అమ్మకాలు.***

*ఏజన్సీ ప్రాంతాల్లో నాటుసారా తయారీ కేంద్రాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి ఎక్కడ చూసినా గుప్పుమంటున్నా గుడుంబా... దీనికి తోడుగా అడుఅడుగున్న అక్రమ మద్యం అమ్మకాలు దర్శనమిస్తున్నాయి..అనేవారు లేరు అని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు నాటు సారా ను...అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపమా? రాజకీయ నాయకుల అండదండలా? ఇలా అనేక ప్రశ్న పలు అనుమానాలకు దారితీస్తుంది...*

ఎటపాక, నవంబర్ 13, ప్రభాతవార్త



ఏజన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు పేద మధ్యతరగతి కుటుంబీకులు రోజంతా కష్టం చేసి వచ్చిన కూలి డబ్బుల తో ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల తో పూట గడవమే చాలా కష్టం గా ఉంటుంది అటువంటి పరిస్థితుల్లో మద్యానికి బానిసలు అయి వచ్చిన సొమ్మును మద్యానికి అగం చేస్తే వారి కుటుంబానికి పూట భోజనం దొరికేది ఎలా ఏమి చేస్తే మా కుటుంబాలు బాగుపడతాయి మా బ్రతుకులు మారతాయి అని ఎన్నో పేద, మధ్యతరగతి కుటుంబాలు వారు కన్నీటి ఘోష పెడు తున్నారు. నాటుసారా తయారీ కేంద్రాలు..... మండల పరిధిలోని గుండివారి గూడెం,పిచ్చుకులపాడు, ఎర్రబోరు,తాటాకుల గూడెం, బండిరేవు, పండువారి గూడెం,తదితర గ్రామాల తో పాటు అనేక మారుమూల ప్రాంతంలో నాటు సారా తయారీ కేంద్రాలు నడుస్తున్నాయి అనే విమర్శలు వెల్లువెత్తు న్నాయి. అసలు నాటు సారా తయారీకి వాడే ముడి పదార్థాలను సరఫరా చేసేది ఎవరు? అసలు ఎక్కడ నుంచి సరఫరా అవుతుంది ఈ నాటుసారా అక్రమ తయారీ కేంద్రాలకు డాన్ ఎవరు.ఎవరి కను సన్నల్లో ఈ అక్రమ నాటు సారా వ్యాపారం జరుగుతుంది ఇలా పలు ప్రశ్నలు ప్రజలకను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దుగా ఉన్న తెలంగాణ రాష్ట్రం లోని ఇల్లందు, గుండాల, కొత్తగూడెం,పాల్వంచ,ఇలా పలు ప్రాంతాలకు భారీ స్థాయిలో నాటు సారా అక్రమ రవాణా జరుగుతుంది అన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి..అధికారులు పలుమార్లు తనిఖీలు చేసిన నాటు సారా తయారీదారుల కు మాత్రం పెద్దగా పట్టింపు లేదు అనేది ఇక్కడ ప్ర? ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడేది ఎప్పుడు అని మద్యానికి బానిసై రోడ్డున పడ్డా కుటుంబాలు వారు ఎదురుచూస్తున్నారు.

### అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా..

మండల వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి అనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఎక్కడా చూసినా అక్రమ అమ్మకాలు దర్శనం ఇస్తున్నాయి. ఆంధ్ర రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ అక్రమ మద్యం రవాణా జరుగుతుంది అని విశ్వసనీయ సమాచారం. అర్థ రాత్రి సమయంలో ఈ మద్యం రవాణా వివిధ రకాల వాహనాల్లో జరుగుతుంది అని పలువురు విమర్శిస్తున్నారు.ఈ అక్రమ మద్యం రవాణాకు వ్యూహ కర్త ( సిండికేట్ బస్) ఎవరు... అధికారుల అండదండలతోనా? లేక రాజకీయ నాయకుల మద్దతు తో అనేది ప్రశ్నగా మారుతుంది..

### రోడ్డున పడుతున్న పేద కుటుంబాలు...

ఎన్నో పేద మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.ఇంటి యజమాని పనికి వెళ్ళి పూట గడుపుతు న్నాడు అనుకుంటే రోజు అంత కాయకష్టం చేసి ఇంటి తిరిగి వచ్చిందాక నమ్మకం లేదు.ఎక్కడ త్రాగి ఉన్నాడేమో అని గంటలు తరబడి ఇంటి ఇల్లాలు ఎదురు చూడవలసిన దుస్థితి నెలకొని ఉంది.పిల్లలు ఆకలితో అలమటిస్తూ గుక్క పెట్టి ఏడుస్తుంటే గుండెలు తరుక్కుపోతున్నాయి .చేసేది ఏమి లేక ఇంటి ఇల్లాలు ఓపిక సహనంతో బ్రతుకు బండి బుజాలు మీద మోస్తూ బరువు ఎక్కిన గుండెతో బాధతో జీవనం సాగిస్తున్న మహిళలు ఎందరో. పచ్చని సంసారంలో చిచ్చు పెడుతున్న నాటు సారాను అరికట్టాలి అని ఎందరో కోరుతున్నారు. ఇటువంటి కుటుంబాల బ్రతుకులు బాగుండాలి అంటే నాటు సారా మహమ్మారి నీ నియంత్రించవల్సి న బాధ్యత అధికారులతో పాటు సామాజిక బాధ్యతగా అందరి పై ఉంది. అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల్లో ముమ్మరంగా ఎన్పీసీఐ సర్వే

కొయ్యూరు నవంబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి గ్రామ వార్డు సచివాలయం శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్పిసిఐ ఇనాక్టివ్(బ్యాంక్ అకౌంట్‌కి ఆధార్ అనుసంధానం లేని) సర్వే నిర్వహిస్తున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను పంచాయితీల వారీగా అందరు సచివాలయం సిబ్బంది ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ, ఇప్పటికే ఉన్న అకౌంట్ కు ఆధార్ లింక్, కొత్త అకౌంట్ కి ఆధార్ లింక్ చెయ్యడం, మరణించిన వారి వివరాలు సేకరిస్తూ, వాటిని అప్డేట్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు డిబిటి విధానం ద్వారా నేరుగా లబ్ధిదారులకు చేరాలంటే ఈ విధానం తప్పనిసరని లబ్ధిదారులకు తెలియజేస్తున్నారు. సబ్సిడీ గ్యాస్,తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, మెదలగున పథకాలకు సంబంధించి సబ్సిడీ సొమ్ము ఎకౌంట్లో జమ కావాలంటే ఎన్పిసిఐ అవసరమన్నారు. లబ్ధిదారులు గుర్తించి సచివాలయం సిబ్బందికి సహకరించి పోస్టల్ అక్కౌంట్ ఓపెన్ చేసుకోవడం ద్వారా తక్షణమే లింక్ చేసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు. దీనికి ఈనెల 15 చివరి తేదీ అరే లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇదిలా ఉండగా సచివాలయ సిబ్బంది ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి జియో టాగింగ్ నిర్వహించడంలో బిజీ బిజీగా ఉన్నారు.

## మారుమూల మఠంభీమవరంలో ఐసిడిఎస్ అధికారులు

### బాధిత అంగన్వాడి కుటుంబానికి పరామర్శ -సామూహిక సీమంతాలు

కొయ్యూరు నవంబరు 13 ప్రభాతవార్త



బుధవారం మండలంలోని అతిమారుమూల మఠం భీమవరం పంచాయతీలో వైసిడిఎస్ అధికారులు పర్యటించారు. పంచాయతీ పరిధిలోని వాలుగుడెం మినీ కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మరణించటంతో వారి కుటుంబాన్ని సిడిపిఓ విజయకుమారి, సూపర్వైజర్లు, సిబ్బంది పరామర్శించి మానవతా దృక్పథంతో కొంత నగదు ఆర్థిక సాయం గా అందించారు. అంతేగాక డిపార్ట్మెంట్ నుండి రావాల్సి న భీమా అమోంట్ కోసం కావలసిన పత్రాలు తీసుకొని, వారికి వచ్చు సహాయ నిధి గురించి కూడా వివరం గా కుటుంబానికి తెలియచేశారు. అటుపై మఠం భీమవరం అంగన్వాడీ కేంద్రం విసిట్ చేసి రికార్డ్స్ తనిఖీ చేశారు. అక్కడ ఇద్దరు గర్భవతులకు సీమంతం చేసి టిహెచ్ ఆర్ అందించారు. అటుపై చీడికోట,పోతవరం కేంద్రాలను సందర్శించి అక్కడ కూడా ముగ్గురు గర్భవతులకు సీమంతాలు నిర్వహించి, టేక్ హోం రేషన్ అందించారు. అంతేగాక గంజాయి, బాల్యవివాహాలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కొయ్యూరు సెక్టార్ లీడర్స్ ఆచ్చియమ్మ,పూర్ణ, చిన్నతల్లి సూపర్వైజర్ లు కనకమహాలక్ష్మి, కొండమ్మ మరియు సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే శిరీష

రంపచోడవరం, నవంబర్ 13 ప్రభాతవార్త

రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి బుధవారం నాడు అమరావతిలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఏజెన్సీ అభివృద్ధికి తనదైన స్టైలులో గళమెత్తారు. ముఖ్యంగా ఏజెన్సీ లో ఉన్న ప్రధాన సమస్యలు రోడ్లు, వైద్యం, శిశు సంక్షేమం మొదలగు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని కోరారు. 2019 2024 మధ్యకాలంలో ఏజెన్సీ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. గత ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువ భూమి ఉందని రేషన్ కార్డులు తీసివేయడం జరిగిందని దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫారెస్ట్ పర్మిషన్లు ఇవ్వకపోవడంతో ఏజెన్సీ మారుమూల ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి అవకాశం లేకపోవడంతో గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు సదుపాయాలు లేక సరైన సమయానికి వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో అంగన్వాడీ కేంద్రాలలో సరైన ఆహారం అందించలేదని తాను కూడా అంగన్వాడీ టీచర్ గా పని చేసిన అనుభవాన్ని గుర్తు చేశారు. ఏజెన్సీ లో ఉన్న ప్రధాన సమస్యలన్నీ గుర్తు చేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.






## పాడేరు నీలకంఠ నగర్‌లో అయ్యప్ప, భవానీ, శివ మాలధారణ

పాడేరు, నవంబర్ 13, ప్రభాతవార్త:



గురుస్వామి వెయ్యాకుల సత్యనారాయణ గురు స్వామి ఆద్వర్యంలో పచ్చ రవీంద్ర పీఠం వద్ద అయ్యప్పస్వామి మాలదారన స్వాములకు,భవానీ, శివ మాలదారన స్వాములకు ప్రతీరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు బిక్షా(నిత్యాన్నదాన) కార్యక్రమం స్థానిక నీలకంఠ నగర్ పచ్చా రవీంద్ర ఇంటి వద్ద ఈనెల 13 వ తేదీ(బుదవారం) నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పీఠం గురు స్వామి సత్యనారాయణ తెలిపారు. వై.వెంకటరమణ. ప్రేమ్ చంద్. లీలాకిషోర్. పొలరాజు. రవీంద్ర.స్వాతి కుమార్. శ్రీనివాస్. రాము. గణేష్. అప్పలరాజు.ప్రసాదు.విశేష్ బాబు ప్రకాష్. కొండల రావు. రామారావు. ప్రకాష్. మహేంద్ర.మోదలగు పీఠం స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి (నిత్యాన్నదాన) కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,శివ మాల దారణ స్వాములు, భవానీ మాల దారన్ స్వాములు పాల్గొని భిక్ష చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పీఠం నిర్వాహకులు కోరారు.

## జలాలు భద్రత మహిళలు చేతుల్లోనే : ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త



జలాలు భద్రత మహిళలు చేతుల్లో నే ఉందని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. బుధవారం మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో కార్యదర్శి దేవి అధ్యక్షతన జల ఉత్సవంపై కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జనాభా పెరుగుదలతో నీటిని పొదుపుగా వాడకపోతే అన్ని అవసరాలకు నీటిని కొనుగోలు చేసుకోవాల్సి వస్తాదని అన్నారు. నీటిలో పోషకాలు, నీటి పరీక్షలపై ఆర్.డబ్ల్యు. ఎస్.ఏ. ఇ సీతారాం నాయక్ మహిళలకు వివరించారు. నీటి పరీక్షలను ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ శిరీష, నాని లు చేసి చూపించారు. మునగాకు వల్ల ఉపయోగాలను ఉపాధి హామీ ఏ. పి.యం సురేష్ కుమార్ వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. పి.ఓ సురేష్ కుమార్, ఆర్.డబ్ల్యు .ఎస్. ఏ. ఇ సీతారాంనాయక్, ఏ. పి.యం రామాంజనేయులు మండల సమైఖ్య ఉపాధ్యక్షులు ఎల్లం మంగ, ట్రెజరర్ కోసూరి లక్ష్మి, సి.సిలు యం.సుధాకర్, సి.హెచ్.వి.వి.సత్యనారాయణ, కె.లక్ష్మీనారాయణ, వి.కళ్యాణ చక్రవర్తి, ఎల్.రామకృష్ణ, ఎల్.లింగమ్మ, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, వి.ఓ ఏ లు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా యువజన ఉత్సవాలు

పాడేరు, నవంబర్ 13, ప్రభాతవార్త:



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరుకు ఆవరణలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్చరల్ ఈవెంట్స్ లో భాగంగా ఫోక్ డాన్స్ లో పవన్ గ్రూపు విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందారు. అలాగే డిక్లరేషన్ పోటీలో జె.సాయి కిరణ్ తృతీయ బహుమతి మరియు ఫోటోగ్రఫీలో పి జోహాన్ తృతీయ బహుమతి, కవిత్వ పోటీలో ఎల్ .అజయ్ తృతీయ స్థానం బహుమతి సాధించారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గారైన డా.వి .చిట్టబ్బాయి,,వైస్ ప్రిన్సిపల్ గారైన డా.టీ .ఎన్ రసూల్, అధ్యాపకులు అప్పలనాయుడు, గౌరీ శంకర్ విద్యార్థులను అభినందించారు.

## ప్రజలు భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి : ఎంపీడీవో ప్రేమ్ సాగర్



డుంబ్రిగుడ, రూరల్,నవంబర్ 13ప్రభాతవార్త

ప్రజల భాగ్య సౌమ్యంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతుందని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం లో 18 పంచాయతీల సర్పంచ్, ఎంపీటీసీ, లకు జిపిడిపి పై ఒకరోజు శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరం ఉందని ఆయన అన్నారు. అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అయినా సూచించారు. పంచాయతీలో అభివృద్ధి చేసేందుకు ప్రాణాలికతో మంచి లంజల అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్లు ఎంపీపీ ఆనందరావు,లలిత, సర్పంచ్ లు నాగేశ్వర రావు,అశోక్ కుమార్, పాల్గొన్నారు.

## రామ రామ.... భలే హై డ్రామా...!

### ఆరోపణ, ప్రత్యారోపణల నడుమ ఫారెస్ట్ దాడులు రోజ్ వుడ్ కలపస్వాధీనం...!

కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త



ఆరోపణ, ప్రత్యారోపణల మధ్య ఎట్టకేలకు హైడ్రామా నడుమ ఫారెస్ట్ అధికారులు దాడులు చేసి రోజ్వుడ్ కలప స్వాధీనం చేసుకున్న వైనం స్థానికంగా ఆసక్తి రేకెత్తించింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాకరపాడు కొప్పు శెట్టి లోవరాజు ఇంటి వద్ద ఫారెస్ట్ అధికారులు దాడులు చేసి కొంత రోజ్ వుడ్ కలప స్వాధీనం చేసుకోవడంతో తను లేని సమయంలో అనుమతి లేకుండా ఇంట్లోనికి ప్రవేశించి ఫారెస్ట్ సిబ్బంది అభ్యంతరకరంగా ప్రవర్తించారని, దీనితో తమ ఇంట్లోని కొంత నగదు, బంగారు ఆభరణాలు అదృశ్యమయ్యాయి అంటూ కొప్పిశెట్టి లోవరాజు కుటుంబీకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో గ్రామంలో ఆసక్తి నెలకొంది. ఇలా ఉండగా మంగళవారం తాము పట్టుకున్న కలపను బుధవారం తెల్లవారుజామున కొప్పిశెట్టి లోవరాజు మాయం చేశారంటూ ఫారెస్ట్ అధికారులు ఆరోపిస్తూ, బుధవారం మరల దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.లక్షన్నర విలువచేసే కలప స్వాధీన పరుచుకున్నారు. పెదవలస రేంజ్ అధికారినణి శివరంజని, ఫారెస్ట్ సెక్షన్ అధికారి నూకరాజు, కాకరపాడు కొప్పు శెట్టి లోవరాజు ఇంటి పై దాడుల్లో పాల్గొన్నారు. ఈ దాడుల్లో రోజ్ వుడ్ గన్నర, టేకు, కలప స్వాధీనపర్చుకున్నారు. ఈ కలపను చింతపల్లి సబ్ డిపో తరలించినట్లు ఎఫ్ ఆర్ వో శివరంజని తెలిపారు. ఈ సందర్భంగా శివరంజని మాట్లాడుతూ... ముందస్తు సమాచారం మేరకే ఈ దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి : ఇన్‌చార్జి ఏ.ఓ చక్రధర్


రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త



ఈ నెలాఖరున మండలంలో ప్రారంభమయ్యే ఆరు దాస్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధరను పొందాలని రాజవొమ్మంగి మండల ఇన్ చార్జ్ ఏ.ఓ.చక్రధర్ రైతులకు సూచించారు. చెరుకుంపాలెం, చికిలింత గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించారు. ఈసంద ర్భంగా చక్రధర్ మాట్లాడుతూ శరభవరం, రాజవొమ్మంగి, దూసరపాము, లబ్బర్తి, వాతంగి, జడ్డంగి ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని, ధాన్యం ఏ రకం క్వింటాలు ధర రూ. 2,320 లు, సాదారణ రకం ధర రూ.2,300లు అని వివరించారు. ఈకార్యక్రమంలో చక్రధర్, వి.ఏ. ఏ లు కోటేశ్వరరావు, ప్రియదర్శిని, రైతులు పాల్గొన్నారు.

## మారుమూల యు.చీడిపాలెంలో వైద్య శిబిరం...!

కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త



మండలంలోని అతి మారుమూలనన్న యు. చీడి పాలెం పంచాయితీ, ఎర్రగొండ నీలవరం తీగల మెట్ట గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హేమంత్ వైద్య సేవలు అందించి మందులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గిరిజనులను కోరారు. అనంతరం వైద్య సిబ్బంది గర్భిణీలను పరిశీలించి రక్తహీనత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గంగరాజు, ఏఎన్ఎం రాజకుమారి, ఎం ఎన్ ఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హుకుంపేట మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



**పాడేరు/హుకుంపేట, నవంబర్ 13(ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ బుధవారం హుకుంపేట మండలంలో సుడి గాలి పర్యటన చేసి పలు అంశాలు సమీక్షించి పలు సూచనలు జారీ చేసారు. ముందుగా హుకుంపేట మండలం అండిబ పంచాయతి పివిటిజి హేమ్లెట్ గ్రామం నక్కగొయ్యి సందర్శించారు. నక్కగొయ్యిలో గ్రామస్తులు ఆప్యాయంగా మంగల హారతులతో స్వాగతం పలికారు. పిఎం జన్మన్ కింద మంజూరైన గృహాలపై ఆరా తీసిన కలెక్టర్ ఇంకా పదిమందికి గృహాలు అవసరమని గుర్తించారు. పిల్లలకు వివాహాలు జరిగినప్పటికీ జాబ్ కార్డు విభజన జరగా నందున వెంటనే జాబ్ కార్డులు పొందాలని సూచించారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని డిఇఇ రాజబాబును ఆదేశించారు. అండిబ నుండి ఎగువమోదపుట్టు గ్రామానికి ఆరు కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు తమకు పించన్లు అందటం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కొంతమంది అధిక విధ్యుత్ వినియోగం, భూములు మ్యుటేషన్ కాకపోవడం లాంటి సమస్యలున్నందున మంజూరు కాలేదని అధికారులు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ ఆయా ఫిర్యాదులను పూర్తి స్థాయిలో విచారించి తదుపరి చర్య నిమిత్తం నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తహసిల్దార్, ఎంపిడిఓ రమాదేవి, డిఇఇ లు ద్రువకుమార్, రాజబాబు, ఎఇఇలు ఈశ్వరి, సంజీవరావు, జగదీస్ బాబు, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

# జీకేవీధిలో జిపిడిపి ప్రణాళిక శిక్షణ తరగతులు

**గూడెంకొత్తవీధి నవంబర్ 13 ప్రభాతవార్త**



గ్రామ పంచాయితీలలో నిధుల వినియోగం,నిధుల సమీకరణలపై పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జ్ ఎంపీడీవో ఇమ్మానుయేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లో అన్ని పంచాయితీల సర్పంచులకు, ఎంపీటీసీలకు జిడిపిడి ప్రణాళిక శిక్షణ తరగతులను ఎంపీపీ బోయిన కుమారి,ఈవోపీఆర్డీ పాపారావు, జిపిడిపీ శిక్షకులు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయితీలలో ఆర్థిక వనరుల సమీకరణ విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పంచాయితీలకు విడుదలయ్యే నిధుల వినియోగం,గ్రామ సభల నిర్వహణపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు.పంచాయితీ పరిధిలో సమస్యలను గుర్తించి నిధుల కేటాయింపు అంశాలపై వివరించారు. పంచాయితీ పరిధిలో ఏఏ పనులకు ఎంతెంత వినియోగిస్తున్నామో సర్పంచులు ఎంపీటీసీలు అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ,ఎంపీడీవో సూచించారు.

**జల ఉత్సవ ద్వారా త్రాగునీటి వనరులపై అవగాహన**

త్రాగునీటి వనరుల శుద్ధి చేయుట, త్రాగునీటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు చేపట్టాలని ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఇమ్మానుయేల్ అన్నారు,జల ఉత్సవ కార్యక్రమల ద్వారా నీటి విలువలు, నీటి నిల్వలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. గ్రామలలో త్రాగునీటికి ఎప్పటికప్పుడు పరీక్షించుట నీటి వృధాగా పోయే చోట్ల మరమ్మతులు చేపట్టి నీటి వనరుల సంరక్షణపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పంచాయితీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. వైస్ ఎంపీపీలు,పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు, వెలుగు వివోఏలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సుంద్రుపుట్టులో ఘనంగా గ్రామదేవత గద్దె పండగ

**పాడేరు,నవంబర్13, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణం సుంద్రుపుట్టు గ్రామంలో గ్రామదేవత గద్దె పండగ సంప్రదాయ పూర్వపద్ధతిలో సంప్రదాయ పద్ధతిలో మంగళవారం గ్రామ పెద్దలు నిర్వహించారు.ఈ పండగ పూర్వం పెద్దలు ఆరోగ్యంగా ఉండాలని.. పశువులు.. ఆరోగ్యంగా ఉండాలని పంటలు బాగా పండాలని గ్రామ నడిబొడ్డులో ప్రత్యేక పూజలు నిర్వహించారు పూర్వికులు సంప్రదాయ ఆచారాలను పాటిస్తూ ప్రతి ఏటా గ్రామస్తులు సమక్షంలో పండగ నిర్వహించడం పూర్వీకులు నుంచి వస్తున్న ఆచారం. ఈ పండగ ప్రత్యేకించి పూజారులు గద్దె పండగ అని ఉయ్యాల కట్టి ఆ పూజారులు ఆ ఉయ్యాల్లో కూర్చుంటారు.పూజారులు ఆ భక్తులపై వాలి శివాలత్తడం జరుగుతూ ఉండే సమయంలో ఆకర్షణీయంగా ఉంటుంది.గ్రామదేవత గద్దె పండగకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఈ పండుగ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దండేటి పలాసి సురేష్ , దండేటిపలాసి రాంబాబు, జవ్వాది లింగమూర్తి,అంజలి రఘుబాబు, కూడా కోటి తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సా ముండా జయంతిన రింతాడలో ప్రత్యేక గ్రామసభ

## పంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్



**గూడెంకొత్తవీధి నవంబర్ 13 ప్రభాతవార్త**

మండలంలో రింతాడ పంచాయితీ కేంద్రంలో సచివాలయం ఆవరణలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి అధ్యక్షతన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించటం జరుగుతుందని రింతాడ పంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనజాతీయ గౌరవ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించటం జరుగుతుందని దీంట్లో భాగంగా 15వ తేదీన పంచాయితీ కేంద్రం ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహిస్తున్నామని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయి సిబ్బంది, ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు,సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆదివాసీ ఎమ్మెల్యేలుగా సభలోకి వెళ్ళండి..

## గిరిజన ప్రాంత సమస్యలపై గళం విప్పండి : భారత్ ఆదివాసీ పార్టీ

**గూడెంకొత్తవీధి నవంబర్ 13 ప్రభాతవార్త**



అరకు, పాడేరు ఎమ్మెల్యేలు ఆదివాసీ ఎమ్మెల్యేలుగా శాసనసభలోకి వెళ్ళి గిరిజన ప్రాంత సమస్యల పై గళం విప్పాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు.చట్టసభలలో పాలక పక్షం,ప్రతిపక్షం రెండుంటాయని, కానీ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మాత్రం పాలక పక్షం, అధికారపక్షమే తప్పా ప్రతిపక్షం లేదన్నారు.మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేసి వైయస్సార్ కాంగ్రెసు పార్టీని సాంకేతికంగా ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోయిందన్నారు. ప్రతిపక్షం ప్రజల పక్షం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి పక్ష హోదా లేదని ప్రజల పక్షాన నిలబడి మాట్లాడడానికి అవకాశం లేదనడానికి వీలు లేదని,శాసన సభలో ప్రతిపక్ష హోదా లేక పోయినా ప్రజల పక్షాన నిలబడి మాట్లాడడానికి అవకాశం ఉన్నప్పటికీ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా,తనతో పాటు మిగతా పది మంది శాసన సభ్యులను అసెంబ్లీలోకి వెళ్ళనివ్వక పోవడం దారుణమని,ఆ పదిమందిలో పాడేరు,అరకు ఆదివాసీ శాసన సభ్యులు ఉండటంతో ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.ప్రపంచంలో ఎన్ని సమస్యలు ఉన్నాయో అన్ని సమస్యలు ఇక్కడి ఆదివాసీలకు ఉన్నాయని,అధికార కూటమిలో ఉన్న ఐదుగురు శాసన సభ్యులు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని రాలేరని,ఒక వేళ తీసుకొస్తే వారి మీద పార్టీ పరంగా చర్యలు తీసుకుంటారని నోరు మెదపకపోవడమెంటని ప్రశ్నించారు.అసెంబ్లీలోకి వెళ్ళనివ్వకుండా జగన్ మోహన్ రెడ్డి ఈ ఇద్దరిని మాట్లాడడానికి అవకాశం లేకుండా ఆదివాసీ గొంతుకల్ని నొక్కుతున్నారని,ఈ శాసనసభ సమావేశాలు ఆదివాసీలకు నిరుత్సాహాన్ని మిగిలిస్తున్నాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పాడేరు,అరకు శాసన సభ్యులకు సభలో మాట్లాడడానికి విస్తృతమైనా అవకాశం ఉందని,ఒకవేళ శాసనసభలో అధికార పక్షం అడ్డుకొంటే,శాసన సభ ప్రాంగణంలో గల మీడియా పాయింట్ వద్ద ఆదివాసీ సమస్యలను ఏకరువు పెట్టవచ్చని శాసనసభకే వెళ్లకపోతే ఆ అవకాశం కోల్పోతామన్నారు. అధికార హోదా కానీ ,ప్రతిపక్ష హోదా రాలేదని జగన్ మోహన్ రెడ్డి శాసనసభకు వెళ్ళక పోవచ్చు,కానీ మత్స్యరాస విశ్వేశ్వరరాజు,రేగం మత్స్య లింగం లకు పాడేరు,అరకు శాసనసభ్యుల హోదాను స్థానిక ప్రజలే కల్పించారు కాబట్టి జగన్మోహన్ రెడ్డి పార్టీ టిక్కెట్ ఇచ్చారని ఆయన మాటకె కట్టుబడి ఉంటామనడం గిరిజన ప్రాంత ప్రజలకు విమర్శించడమేనన్నారు. గిరిజన ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచి ఇక్కడ సమస్యలపై చట్టసభలలో గొంతెత్తకపోతే గిరిజన ప్రజానీకానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఈ అంశంపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే, ఎంపీ హోదాను ఉపయోగించకపోతే భవిష్యత్తులో ఇలాంటి అవకాశం రాకపోవచ్చన్నారు. భారత్ ఆదివాసీ పార్టీకి చెందిన ఏకైక ఎంపీ రాజ్ కుమార్ రోత్ పార్లమెంటులో ఆదివాసీ సింహాలా గర్జించినా దృశ్యాలు సోషల్ మీడియాలో చాలా మంది చూస్తున్నారు,అలాగే రాజస్థాన్‌లో ముగ్గురు శాసనసభ్యులు, మధ్య ప్రదేశ్‌లో ఒక శాసన సభ్యుడు అయినప్పటికి అక్కడి శాసనసభలలో దూసుకొని పోతున్నారని, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలోకి ఆదివాసీ సభ్యులుగా వెళ్లి గిరిజన ప్రాంత సమస్యలపై గలమెత్తి అభివృద్ధికి సహకరించాలని, గిరిజన ప్రాంత ప్రజల స్థితిగతుల మార్పుకు ప్రయత్నించాలని కోరారు.

# సాగునీటి సంఘాల ఎన్నికకు ఓటర్ల జాబితా సిద్ధం

## జీకేవీది తహసిల్దార్ రామకృష్ణ

**గూడెంకొత్తవీధి నవంబర్ 13 ప్రభాతవార్త**



మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికకు ఓటర్ల జాబితా సిద్ధం చేశామని తాహసిల్దార్ రామకృష్ణ తెలిపారు.గుమ్మిరేవుల, చెక్కలమద్ది గ్రామాలలో సాగునీటి సంఘాల ఎన్నికల కోసం 62 మందితో కూడిన ఓటర్ల జాబితాను ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధం చేశామని ఆయా జాబితాను తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు.

# నకిలీ పోలీస్‌ను అదుపులో తీసుకున్న ఆరిలోవ పోలీసులు




**ఆరిలోవ, నవంబర్ 13, ప్రభాతవార్త**

నకిలీ పోలీస్‌గా అవతారమెత్తి దర్జాగా చలామణి అవుతున్న ఓ వ్యక్తిని ఆరిలోవ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని అదుపులో తీసుకున్నారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్ఐ వై. కృష్ణ తెలిపిన వివరాలు మేరకు తెన్నేటీ పార్కులో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్న హిమలపిల్లి అప్పారావు ఇచ్చిన పిర్యాధి మేరకు... పాడేరుకు చెందిన వెలుగుల వెంకటరమణ (32) అనే వ్యక్తి పోలీసు యూనిఫారమ్ ధరించుకొని దర్జాగా గత నెల అక్టోబర్ 21వ తేదిన ఉదయం 5 గంటలకు సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న అప్పారావు వద్ద ఉన్న బైకును ఇమ్మడి అడిగి మరల వచ్చి ఇస్తానని చెప్పి అక్కడ నుండి పరరాయ్యడు. దీంతో చాలా రోజులు వరకు బైకు అడగగా ఇస్తానంటూ మాయమాటలు చెప్పడంతో నకిలీ పోలీసుగా వెంకటరమణ చలామణి అవుతున్నట్లు భావించిన పిర్యాధిదారుడు ఆరిలోవ పోలీసులకు పిర్యాధి చేశాడు. దీంతో స్పందించిన పోలీసు అతనిపై నిఘా పెట్టి ఎంతో చాకచక్యంతో పట్టుకొని అదుపులో తీసుకున్నారు. అయితే గతంలో కూడా వెంకటరమణపై రెండోవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు ఉన్నాయని, సబ్బవరంలో పోలీస్ అంటూ చెప్పి సెల్‌ఫోన్ కాజేశాడని ఎస్.ఐ తెలిపారు.

# జ్వరాలబారిన పడుతున్న గురుకులం విద్యార్ధులు

**ఆరిలోవ, నవంబర్ 13, ప్రభాతవార్త**



శ్రీకృష్ణాపురం గురుకులం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జర్వాల బారిన పడుతున్నారు. బుధవారం ఐదో తరగతి చదువుతున్న పి.రీవీంధ్రకుమార్ అనే విద్యార్థికి తీవ్ర జ్వరం రావడంతో ఒక్కసారిగా ఫిట్స్ వచ్చి పాఠశాలలోనే పడిపోయాడు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు దగ్గరలో ఉన్న విమ్స్ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి ప్రధమ చికిత్స అందించి అక్కడ నుండి కెజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఇదే మాదిరిగా మరో తొమ్మిది మంది విద్యార్థులకు జ్వరం రావడంతో దగ్గరలో ఉన్న పబ్లిక్ హెల్త్ సెంటర్స్‌కు తీసుకువెళ్ళి వివిధ వైద్య పరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నట్లు గురుకుల పాఠశాల యాజమాన్యం తెలిపారు.

# పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేత


**ఆరిలోవ, నవంబర్ 13, ప్రభాతవార్త**



విజయవాడలో వరదల సమయంలో ముంపునకు గురైన ప్రాంతంలో 15 రోజుల పాటు పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు మరువలేమని జీవీయంసీ 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం 12వ వార్డుకు చెందిన 15 మంది పారిశుధ్య కార్మికులకు ఆమె చేతులు మీదుగా దుస్తులు అందజేశారు. పారిశుధ్య కార్మికులు నిత్యం ప్రజలకు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని... ముఖ్యంగా వరద సమయాల్లో మీరు అందిస్తున్న సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రామారావు, సూపర్వైజర్ గణేష్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ చిత్రకారుడు రవి చేతిలో చాచా నెహ్రూ చిత్రం

**మాకవరపాలెం నవంబర్ 13 ప్రభాతవార్త**



సూక్ష్మ చిత్ర కళాకారులు బి.రవికుమార్ చేతిలో భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ చిత్రాన్ని ఆవగింజలతో రూపొందించారు. 18గంటల పాటు శ్రమించి 1350 ఆవగింజలతో చిత్రాన్ని రూపొందిం చారు. నవంబర్ 14 స్వతంత్ర భారత మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా ఆవగింజలతో చిత్రపటాన్ని రూపొందించినట్లు రవికుమార్ తెలియజేశారు. రవికుమార్ చేతిలో గత కొన్నేళ్లుగా స్వాతంత్ర సమరయోధులు చిత్రాలను తన సూక్ష్మ రూపంలో రూపొందించి వారి కీర్తిని నేటి తరంవారు గుర్తుంచుకునే విధంగా రవికుమార్ సూక్ష చిత్రాలు రూపొందడం పట్ల పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.

# వెంకన్న ఆలయంలో క్షీరాబ్ది ద్వాదశి ఉత్సవం

## కన్నులు వైభవంగా తెప్పోత్సవం వాహన సేవ

**నక్కపల్లి,నవంబర్ 13 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాల భక్తుల కొంగుబంగారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో క్షీరాబ్ది ద్వాదశి (చిలుకు ద్వాదశి) పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం బంధుర సరస్సు వద్ద స్వామివారి తెప్పోత్సవం కార్యక్రమం కన్నులు వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలో నిత్య కార్యక్రమం యధావిధిగా నిర్వహించారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంపైన, శ్రీ సీతా రాముల వారి ఉత్సవమూర్తులను శ్రీ శయన పెరుమాళ్ వారిని ఆంజనేయ వాహనం పైన అధిష్టింపజేసి స్వామివారి పుష్కరిణి (బంధుర సరస్సు) వద్ద గల లంక వారి మండపం వద్దకు తీసుకుని వెళ్లి ముందుగా విష్వక్సేన పూజ, పుణ్యాహ వాచనము కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి వారి శయన పెరుమాళ్ వారిని పడవలో అదిష్ఠింప చేసి స్వామివారి పుష్కరిణి మధ్యలో ఉన్నటువంటి మండపం వద్దకు తీసుకుని వెళ్లి ప్రత్యేక ఆరాధనలు చిమ్మిడి నివేదనలు, నీరాజన మంత్రపుష్పములు సమర్పించడం జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులకు సీతారాముల వారికి శయన పెరుమాళ్ వారికి విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి నిర్వహించిన భక్తులకు ప్రసాద్ వినియోగం ఏర్పాటు చేశారు. స్వామి వారి ఉత్సవ మూర్తులను రాజాధిరాజ వాహనం లోనూ, శ్రీ సీతారాములవారిని శయన పెరుమాళ్ వారిని ఆంజనేయ వాహనంలోనూ అదిష్ఠింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరిగింది. ఈ మేరకు స్వామివారి ఆలయంలో నిత్య కార్యక్రమంలో యధావిధిగా నిర్వహించారు.

# ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు పోటీలు



**నక్కపల్లి,నవంబర్ 13 ప్రభాతవార్త**

చిల్డ్రన్స్ డే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోడిచెర్ల నందు బుధవారం దివ్యాంగ విద్యార్థులకు సాధారణ విద్యార్థుల వలె వివిధ రకాల ఆటల పోటీలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో ప్రత్యేక విద్యార్థులతో పాటు ప్రత్యేక ఉపాధ్యాయులు షేక్ యాస్మిన్ వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొనగా ఆటలపోటిలలో గెలుపొందిన ప్రత్యేక విద్యార్థులకు చిల్డ్రన్స్ డే రోజు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

# స్పీకర్ అయ్యన్నను కలిసిన డిప్యూటీ స్పీకర్



**నర్సీపట్నం, నవంబర్ 13,ప్రభాతవార్త:**

డిప్యూటీ స్పీకర్ నియమితులైన రఘురామకృష్ణ రాజు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే శాసనసభ చీఫ్ విప్ గా నియమితులైన జీవి. ఆంజనేయులు, జనసేన పార్టీ నుండి చీఫ్ విప్ లు గా నియమితులైన బొమ్మిడి నాయక్, బొలిశెట్టి శ్రీనివాస్, ఆరవ శ్రీధర్లు కూడా స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# డిసెంబరు 5 నుంచి సుబ్రహ్మణేశ్వరస్వామి షష్టి మహోత్సవాలు

**నర్సీపట్నం, నవంబర్ 13,ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ శారదానగర్ బైపాస్ రోడ్ నందు ఉన్న శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం నందు డిసెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శేఖర్ తెలిపారు. 5వ తేదీ గురువారం ఉదయం గంటలకు వినాయకుడుడి పూజతో ప్రారంభమై సుబ్రహ్మణ్య స్వామి వారికి 60 లీటర్ల పాలతో క్షీరాభిషేకం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజు రాహు కేతు కాలసర్ప దోషాలకు వివాహ ప్రాప్తి సంతాన ప్రాప్తి కొరకు రాహు కేతు పూజలు జరిపించబడునన్నారు. ఉదయం 11 గంటలకు సుబ్రహ్మణ్య స్వామి హోమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 6వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణంను జరుపబడువన్నారు. 7వ తేదీ శనివారం తెల్లవారుజామున 4 గంటల నుండి సుబ్రమణ్యస్వామి షష్టి సందర్భంగా తమ తమ గోత్రనామాలతో అభిషేకాలు, అర్చనలు చేయడం జరుగుతుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాద వితరణ జరుగనన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ధన, వస్తు రూపేన సహాయ సహకారాలు అందించి సుబ్రహ్మణ్యస్వామి కృపాకటాక్షాలు, అనుగ్రహాలు పొందగలరని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. మరెన్ని వివరాలకు 9490036207, 9030351845 సంప్రదించలన్నారు.

# ఇదెలా సాధ్యం???

## ప్లాన్ రాకుండానే "కమర్షియల్" నిర్మాణం -"కూటమి" నేతల ఒత్తిళ్ళు! -జివిఎంసి ప్రజాప్రతినిధులకు భారీ ముడుపులు! -90 వార్డులో పక్కదారి "ప్లానింగ్" -కమీషనరుకు ఫిర్యాదు స్థానికులు సిద్ధం...

*పట్టణ ప్రణాళికా విభాగం పక్కదారి పడుతోంది... వక్రమార్గాలకు వంతపాడుతూ వసూళ్ళ దందాకు తెరలేపుతోంది... ప్లాన్ రాకుండానే చేపడుతున్న నిర్మాణానికి కొమ్ము కాస్తు కాసుల వర్షం కురిపించుకుంటోంది... కొందరు ప్రజాప్రతినిధులు తామేమి తక్కువ కాదన్న చందాన లక్షల్లో ముడుపులు మింగి అండదండలందిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి... అసలు పూర్తి స్థాయి ప్లాన్ రాకుండానే కోట్ల రూపాయల విలువ చేసే భూమిలో కమర్షియల్ నిర్మాణాన్ని కొనసాగించేస్తున్న వైనంపై 'ప్రభాతవార్త' అందిస్తున్న ప్రత్యేక కథనం...*

**గోపాలపట్నం, నవంబరు 13, ప్రభాతవార్త**

మహావిశాఖ నగరపాలక సంస్థ 8వ జోన్, 90 వార్డు పరిధి బుచ్చిరాజుపాలెంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చకచకా సాగిపోతుంది. ఇప్పటికే మూడు అంతస్తులు పూర్తయిన సదరు వాణిజ్య సముదాయ భవన నిర్మాణాన్ని పరిశీలిస్తే జివిఎంసి ప్రణాళికా విభాగం, స్థానిక సచివాలయ సిబ్బంది చేతి వాటం తేటతెల్లమవుతోంది. బిఎ నంబరు 1086/0725/బి/జెడ్4/బిఇఎం/2021 తో నిర్మితమవుతున్న భవనానికి పూర్తి స్థాయిలో అనుమతులు లేకపోవడం గమనార్హం. 'షార్ట్ ఫాల్' స్థాయిలో అనుమతులు నిలిచిపోయినప్పటికి కమర్షియల్ నిర్మాణాన్ని యధేచ్ఛగా సాగించేస్తుండడం విశేషం. ఎన్ఎస్‌టిఎల్ ఫ్యామిలీ గేటు రహదారికి, జాతీయ రహదారికి అనుసంధానమైన ప్రదేశంలో అత్యంత విలువైన స్థలంలో అనుమతులను తోసిరాజని వాణిజ్య సముదాయాన్ని నిర్మించేస్తున్నారు. ఈ వ్యవహారమంతా జివిఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారుల కనుసన్నలలోనే జరుగుతుందన్న విమర్శలు వినవస్తున్నాయి. స్థానిక సచివాలయ కార్యదర్శిని కూడా నయానా భయానా తమ దారికి తెచ్చుకున్న నిర్మాణదారులు దర్జాగా ప్లాన్ పూర్తి స్థాయిలో రాకున్నా ఇప్పటికే మూడు అంతస్తులను కమర్షియల్ భవనాన్ని నిర్మించేయడం గమనార్హం.

### స్థల బదలాయింపు విషయమై..

కాగా సదరు భవన నిర్మాణం జరుగుతున్న స్థలాన్న కమర్షియల్‌గా బదలాయింపు చేయాల్సి వుంది. ఈ విషయమై జివిఎంసి డిపిఎంఎస్ పోర్టల్‌లో స్పష్టంగా పేర్కొంటూ ప్లాన్ అనుమతులను పెండింగ్‌లో వుంచారు. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా జివిఎంసి అధికారులు పేర్కొన్నారు. అయితే స్థల బదలాయింపు ధృవ పత్రాలను పొందకుండానే నిర్మాణదారుడు నిబంధనలకు వ్యతిరేకంగా షార్ట్‌ఫాల్ స్థాయిలో వున్నప్పటికీ దర్జాగా కమర్షియల్ భవనాన్ని నిర్మించేస్తుండడం చూసి పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. నెలకు లక్షల్లో అద్దెలు వసూలయ్యే భవనాన్ని నిర్మిస్తున్న నిర్మాణదారుడు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తుండడం బట్టి అధికారుల అండదండలెంత మేరకు వున్నాయనేది అర్థమవుతుంది.

### ప్రజాప్రతినిధులకు భారీ ముడుపులు!

ఈ వ్యవహారంలో స్థానికంగా నివాసముంటున్న జివిఎంసి ప్రజాప్రతినిధులకు భారీ ముడుపులు అందినట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. వారే భవన నిర్మాణదారునికి కొమ్ము కాస్తున్నారని, అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని, దీనికిగాను లక్షలాది రూపాయలు దొడ్డిదారిన జేబుల్లో వేసుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### బదిలీ అధికారుల అవినీతి!

ఇటీవల జోన్ 8 నుంచి బదిలీ అయిన జివిఎంసి అధికారులు పూర్తి స్థాయి అవినీతికి పాల్పడి ఈ కమర్షియల్ భవన నిర్మాణానికి కొమ్ము కాసారన్న వాదనలు వినవస్తున్నాయి. ఇటీవల ఈ ప్రాంతానికి బదిలీపై వచ్చిన జివిఎంసి పట్టణ ప్లానింగ్ విభాగం అధికారుల దృష్టిలో ఈ వ్యవహారం కాస్తా పడినట్టు, వారు ఆరా తీస్తున్నట్టు తెలుస్తుంది. ప్లాన్ పూర్తి స్థాయిలో రాకున్నా చేపడుతున్న నిర్మాణం విషయంలో వీరు ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి వుంది. కాగా కమర్షియల్ భవన నిర్మాణ వ్యవహారం జివిఎంసి కమీషనరు దృష్టిలో పెట్టేందుకు స్థానికులు కొందరు సిద్ధమవుతుండడం గమనార్హం.

### ప్లానింగ్ కార్యదర్శి వివరణ..

దీనిపై స్థానిక సచివాలయ కార్యదర్శి ప్రవీణ్‌ను వివరణ కోరగా ప్లాన్ పూర్తి స్థాయిలో రాని మాట వాస్తవమేనన్నారు. షార్ట్‌ఫాల్ స్థాయిలోనే ప్లాన్ నిలిచిపోయందని తెలిపారు. నూతనంగా బదిలీపై వచ్చిన ఎసిపి రామలింగారెడ్డికి విషయాలను వివరిస్తామని, వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని చెప్పారు.

# వనసమారాధన స్నేహాన్ని, ఐక్యతను చాటుతుంది..!

## ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ -ముల్లూరులో వైభవంగా వన సమారాధన -జమాల్‌ఖాన్‌కు ఘన సన్మానం

**కూనవరం, నవంబర్ 13, ప్రభాతవార్త**



హైందవ సమాజంలో కార్తీక మాసానికి, వన సమారాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ వన సమారాధనలో ఊరంతా ఒక్కటిగా చేరి కులాలకు మతాలకు అతీతంగా నిర్వహించి స్నేహాన్ని, సమైఖ్యతను చాటుకుంటుందని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం రోజున కూనవరం మండలం ముల్లూరు గ్రామస్థులు వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వన సమూహం ఉన్న ప్రదేశంలో గ్రామస్థులందరూ కులాలకు, మతాలకు అతీతంగా వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏజన్సీలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహ్మద్ జమాల్‌ఖాన్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి యడవల్లి భాస్కరరావులను ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ వన సమారాధనలో పలువురు ప్రసంగించారు. హిందువులంతా ఐక్యతతో జరుపుకునే మంచి కార్యక్రమమని, వనాలను, వన్య ప్రాణాలను, సూర్యుడికి, చంద్రుడికి, భూమికి మొక్కవల్సిన కార్యక్రమమని కొనియాడారు. ఊరంతా కలిసి వన సమారాధన చేయడం ద్వారా స్నేహాన్ని, సమైఖ్యత పెంపొందుతుందన్నారు. కులం మతం భేదం లేకుండా ఈ కార్యక్రమం నిర్వహిం చడం అభినందనీయమన్నారు. వన సమారాధన అనంతరం ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకున్నారు. ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్‌ను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ముల్లూరు గ్రామస్థులు మంగల కన్నారావు, సిందిరాల సత్యనారాయణ, అచ్చ సత్యనారాయణ, శివసాని శంకర్, సల్మాన్ రాజు, వసంత కుమారి, చిందిరాల శ్రీదేవి, రాధిక, సోమిక ఉష, సోమిక సత్యనారాయణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో నూతిలో దూకి కూలీ ఆత్మహత్య

**పాడేరు,నవంబర్13, ప్రభాతవార్త**



ఆర్థిక ఇబ్బందులు.. జీవనోపాధి సమస్యలు కారణంగా జీవితంపై విరక్తి చెంది నూతిలో దూకి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి ఉదంతమిది. పాడేరు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ సూర్యనారాయణ స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.కాకినాడ జిల్లా పారుపాక గ్రామానికి చెందిన పారుపల్లి గంగరాజు(53) గత నాలుగు నెలలు క్రిందట నుంచి పాడేరు ప్రాంతానికి వచ్చి కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే కుటుంబ నేపథ్యం సక్రమంగా లేని గంగరాజు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నాడు.దీంతో ఆర్థిక ఇబ్బందులు,జీవనోపాధి పరిస్థితులు సక్రమంగా లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి పాడేరు పట్టణానికి సమీపంలో ఉన్న కొత్త పాడేరు గ్రామానికి సమీపం పొలాల్లో ఉన్న నూతిలో దూకి ఆత్మహత్యకు గంగరాజు పాల్పడినట్టు ఎస్ఐ సూర్యనారాయణ తెలిపారు.ఆత్మహత్యకు పాల్పడిన గంగరాజు మృతదేహం నూతిలో నుంచి బయట పడటంతో అటుగా వెళ్లిన వ్యక్తులు చూసి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తలించినట్టు ఎస్ఐ సూర్యనారాయణ తెలిపారు.

# టిడిపి సభ్యత్వం.. కుటుంబానికెంతో ధైర్యం : ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు

**కొయ్యూరు నవంబర్ 13 ప్రభాతవార్త**



కేవలం రూ. 100ల సభ్యత్వం కుటుంబానికి ఎంతో భరోసానిస్తుందని ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు అన్నారు.టిడిపి అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గత నెల 26వ తారీకు నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత నమో దు కార్యక్రమాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని గద పాలెం, చిట్టెంపాడు, మూలపేట పంచాయతీల్లో ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అధ్యర్యంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రూ"100 / కట్టి తీసుకున్న సభ్యత్వం ప్రతి కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చి, బాధ్యతను గుర్తు చేస్తూ భరోసనిస్తుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శోభ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు కొర్రు రామమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ స్వామి నాయుడు, యూనిట్ ఇన్చార్జ్ పోటుకూరి సన్యాసిరావు,నాగు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నేడు హుకుంపేట మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాడేరు,నవంబర్13, ప్రభాతవార్త**

ఈ నెల 14 వ తేదీ గురువారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2. గంటలు వరకు హుకుంపేట సబ్ స్టేషన్లో 11కేవీ బాకూరు ఫీడర్ ఖికు కొత్త బ్రేకర్ పెటుట నిమ్మితం హుకుంపేట మండలం లో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ఎం అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా ఈ ఈ అప్పారావు కోరారు.

# జిపిడిపిపై సర్పంచులు, ఎంపీటీసీలకు శిక్షణ

**కొయ్యూరు, నవంబర్ 13 ప్రభాతవార్త**

జిపిడిపి( గ్రామ పంచాయితీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్) పై బుధవారం మండలంలోని ఎంపీటీసీలకు, జడ్పిటిసిలకు సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో ప్రసాద్, ఎస్ఎంఐ జేఈ రామకృష్ణ, పిఆర్ జెఈ జ్యోతిబాబు ఆధ్వర్యంలో జడ్పిటిసి వారా నూకరాజు, సర్పంచ్లు దడాల రమేష్, బకులూరు, పొట్టిక శ్రీను, జంపా రాజకుమారి, పొట్టిక భవాని, జనమూరి వెంకటలక్ష్మి, పేట సింహాచలం, త్రినాధ్ మూర్తి పడాల్, రావుల వెంకటలక్ష్మి, నేమాని నూకాలమ్మ, నత్తూరు సోమన్న దొర, సాగిన సంజీవ్, చిన్న తల్లి, జంపా కన్నాయమ్మ, పెంటమ్మ, సెగ్గే రమాదేవి, పాటి రత్నం, ఎంపీటీసీలు అర్జమ్మ, వంతల కుమారి, పొట్టిక పోతురాజు, కోడా రాజు, ఆడాకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## బీసీ వెల్ఫేర్ మంత్రిని కలిసిన యశస్వీని వబ్బిన



శృంగవరపుకోట, నవంబరు 13 ప్రభాతవార్త

విజయవాడలోని బీసీ వెల్ఫేర్, ఈడబ్ల్యూఎస్. టెక్స్ అండ్ టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవితను వారి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్విని, ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చాజ్జ వబ్బిన సత్యనారాయణలు బుధవారం ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తూర్పు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన యశస్విని మొదటిసారిగా బీసీ వెల్ఫేర్ మంత్రిని కలిశారని వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మా డిమాండ్లను పరిష్కరించండి



చీపురుపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త

పరిష్కారానికి నోచుకోని తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ 104 ఉద్యోగులు బుధవారం మండలంలోని కర్లాం పిహెచ్‌సి వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకే నెల నెల సక్రమంగా జీతాలు రాకపోవడం వల్ల కుటుంబాలను పోషించడం చాలా కష్టం అవుతుందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజాదనం వృదా కాకుండా చూడాలన్నారు. 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓకు జివో ఏడు ద్వారా వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని 104 ఉద్యోగులు కోరారు. 74 మంది సీనియర్ డ్రైవర్లకు శ్లాబ్ అమలు చేసి డిఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్టులో పెట్టాలని కోరారు. ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు డ్రైవర్ ఎ.రామరాజు, డిఈఓ కె.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మ గడ్డితో సాగు రైతుకు అధిక లాభాలు

పాచిపెంట, నవంబరు 13 ప్రభాతవార్త



రైతులు సంప్రదాయ పంటలైన పత్తి వంటి పంటలను విస్మరించి నిమ్మగడ్డి లాంటి వాణిజ్య పంటలను సాగు చేస్తున్నట్లయితే రైతులకు అధిక లాభాలు సాధించవచ్చునని వ్యవసాయ అదికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో నీలంవలస గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నీటి సదుపాయం ఉంటే ఎలాంటి నెలలో అయినా నిమ్మగడ్డిని పెంచవచ్చని వంద ఎకరాల వరకు సాగు చేసినట్లయితే జిల్లా కలెక్టర్ నూనె తీసి యంత్రం కూడా ఉచితంగా అందజేస్తారని ఆయన అన్నారు. రైతులు అందరూ ఆలోచించుకుని ఒకే ప్రాంతంలో కమ్యూనిటీ బోర్వెల్స్ తీయించుకుని నిమ్మగడ్డిసాగు చేసుకునేటట్లు ప్రణాళిలు వేసుకోవాలని కోరారు. అంతేకాకుండా భూమిని పాడు చేసే ఎలాంటి కలుపు మందులు పంటలలో వాడరాదని దీనివలస దిగుబడి తగ్గుతుందని అంతేకాకుండా భూమి కూడా పాడవుతుందని కాబట్టి సాధ్యమైనంత వరకు అతర కృషి పవర్ ఫిడర్ లేదా కూలీల సహాయంతో చేయించుకోవాలని కోరార. ఏక పంటలను విడనాడి బహుళ పంటల విధానాన్ని అవలంబించాలని దీనివల్ల నేల, నీటి వినియోగం సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని గులి రాగి విధానంతో దిగుబడులు రెట్టింపు అవుతాయని ఏ ఇతర పంటల కంటే ఈ విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చనన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి గణేష్ ప్రకృతి సేద్య సిఆర్పీ సూర్యారావు, ఐసిఆర్‌పి సుకరమ్మ పాల్గొన్నారు.

## ఉల్లాస్‌తో అక్షరజ్ఞానం కల్పించాలి

గరివిడి, నవంబరు 13 ప్రభాతవార్త



అక్షర జ్ఞానం లేని బడిఈడు పిల్లలు, 15ఏళ్లు నిండిన వారికి ఉల్లాస్ కార్యక్రమంతో అక్షర జ్ఞానం కల్పించేందుకు వాలంటీర్ టీచర్లు కార్మోణ్యుఖులు కావాలని జడ్పీటీసీ సీఈఓ బి.సత్యనారా యణ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమం సమావేశం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత ముఖ్య కార్య నిర్వహణాదికారి సత్యనారాయణ మాట్లాడుతూ పలు కారణాలతో బడికి వెళ్ళే వయస్సుల్లో విద్యార్జన చేయలేక 15 ఏళ్ళు దాటిన వయస్సు వారిలో అక్షర సుమాలు పూయించేందుకు చేపట్టిన కార్యక్రమం విజయవంతానికి వాలంటీర్ ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని ఆయన కోరారు. 1830 మంది అభ్యాసకులకు 170 మంది వాలంటీర్ టీచర్లును గుర్తించినట్లు ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. తొలుత జడ్పీ సీఈఓ సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్మంలో డిఎల్‌డిఓ హేమసుందర్, ఎంఈఐలో పి.రామారావు అప్పన్న, ఏపీఎం పి.నారాయణరావు, ట్రైన్ లక్ష్మణ్, మండల సమాఖ్య ప్రతినిధులు వెంకటలక్ష్మి, రాజేశ్వరి, గీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఉల్లాస్ శిక్షణ


వేపాడ, నవంబరు 13 ప్రభాతవార్త



నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడా నికి వాలంటీర్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడివో సి.హెచ్.సూర్యనారాయణ, తహశీల్దార్ జి.రాములమ్మ కోరారు. బుధవారం వేపాడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ వాలంటీర్ టీచర్లకు రెండు రోజుల పాటు జరగనున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన నిరక్షరాస్య మహిళలకు అక్షరాలు నేర్పించి విద్యావంతులుగా తయారు చేయాలని కోరారు. ఫైనాన్స్ లిటర్సి, బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక లావాదేవీలు, డిజిట్ లిటరసీ, చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళకు ప్రవేశ పెట్టిన పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పది మంది మహిళలకు ఒక వాలంటీర్ టీచర్ వారికి అనువైన పబ్లిక్ ప్రదేశాల్లో శిక్షణ ఇస్తారని ఈ కార్యక్రమం మార్చి 25వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.

## మలేరియా కేసులను వెంటనే గుర్తించాలి

కురుపాం, నవంబరు 13 ప్రభాతవార్త



ప్రతీ మలేరియా కేసును ఒడిసిపెట్టి, గుర్తించి నమోదు చేయాలని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. బుధవారం కురుపాం మండలంలో నీలకంఠరాజపరం పిహెచ్‌సిలోని సాకి, తియ్యాలి, తియ్యాలిగూడ, వబ్బంగి, కాకిలి గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని, దోమల బ్రీడింగ్ పెరగకుండా తగిన విధంగా అవగాహన కల్పించాలని ఎ.ఎస్‌ఎంలకు సూచించారు. నీటి నిల్వలు లేకుండా ప్రతీ ఇంటికి ఒక ఇంకుడు గొయ్యిని నిర్మించుకునేలా ప్రజలకు సూచించాలన్నారు. పిదప పిహెచ్‌సిని సందర్శించి వార్డులను తనిఖీ చేశారు. జ్వరాల కేసులను గురించి వైద్యాదికారి డాక్టర్ అబినయ్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌లో జరుగుతున్న వివిధ పరీక్షలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సబ్ యూనిట్ అధికారి మోహన్, అప్పలనాయుడు, సూపర్‌వైజర్ శ్రీహరి, స్థానిక ఎఎన్ఎం ఎంఎల్‌హెచ్‌పి ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుని మృతికి దినసరి వేతనం కేటాయింపు



మెరకముడిదాం, నవంబరు 13 ప్రభాతవార్త

మండలంలో ఇటీవల గర్భాం మార్కెట్ యార్డ్ మలుపు వద్ద గర్భాం గ్రామానికి ఎస్ఎంఎస్ ప్యాక్టరీ కార్మికుడు తాడ్డి రాంబాబు వ్యాన్ ఢీ కొన్న సంఘటనలో మృతి చెందాడు. ఈ సంఘటనతో కలత చెంది తోటి కార్మికులంతా ఒకరోజు దినసరి వేతనాన్ని కేటాయించారు. దీనికి తోడు యాజమాన్యం కొంత లక్షా 27 వేలు యూనిట్ హెడ్ వాకాడ గోపి రాంబాబు భార్యకు అందజేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్మంలో సంస్థ వివిధ విభాగాల మేనేజర్లు పక్కి శ్రీనివాసరావు, ఉప్పు శ్రీనివాసరావు, శివకుమార్, సత్యనారాయణ సరిది రాంబాబు, కామేష్, బొత్స రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్‌పై వాలంటీరీ టీచర్లకు శిక్షణ

రామభద్రపురం, నవంబరు 13 ప్రభాతవార్త



సమాజంలో అందరూ అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని, అందరూ చైతన్యవంతులైతేనే సమాజం తద్వారా మన దేశం అభివృద్ధి చెందుతుందని మండల పరిషత అభివృద్ధి అధికారిణి ఎం.రతనం అన్నారు. బుధవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వాలంటరీ టీచర్ల రెండు రోజుల శిఓణ క్యాక్రమాఇన్న ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అందరికీ జీవిత కాలంపై విద్య ఉల్లాస్ అనే కార్యక్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, డ్వాక్రా మహిళా సంఘాల్లో నిరక్షరాస్యులను గుర్తించి వారికి వాలంటీర్లు దా ్వరా అక్షరాస్యులుగా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. వాలంటీర్లు ఈ రెండు రోజులు శిక్షణలో అన్ని విషయాలు నేర్చుకుని మనతోనే ఉన్న మన తోటి వారిని అక్షరాస్యులుగా చేయడమే కాకుండా సమాజ అభివృద్ధికి తమ తోడ్పాటు అందించాలని కోరారు. మండల విద్యాశాఖాధికారి ఎ.తిరుమల ప్రసాద్, వెలుగు ఏపిఎం కె.అన్నపూర్ణ, సిసిలు, మండల పరిషత్ సిబ్బంది వాలంటీర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇక నుంచి డోలీ మోతలు ఉండవు : మంత్రి



సాలూరు, నవంబరు 13 ప్రభాతవార్త

ఇకనుంచి గిరి శిఖరాల గ్రామాల గిరిజనులకు వైద్యం కోసం డోలిమోత కష్టాలు ఉండవని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలో జరుగుతున్న శాసనసబ బడ్జెట్ రెండవ రోజు సమావేశాలలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెండు వేల గిరిజన గ్రామాలలో సుమారు రెండు వేల ఐదువందల కోట్లతో రహదారులు నిర్మిస్తుందని సభాపతికి తెలియజేశారు. అంతేకాకుండా గతంలో పీడర్ అంబులెన్స్ పూర్తిగా తీసివేయడం వల్ల డోలీమోతలు ఉండేవని ఈ సందర్భంగా మంత్రి సంద్యారాణి క్లారిటీ ఇచ్చారు.

## ఉల్లాస్ కార్యక్రమం విజయవంం చేయాలి

గరుగుబిల్లి, నవంబరు 13 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పట్టిన ఉల్లాస్ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పార్వతీపురం మన్యం జిల్లా ఉల్సాస్ పొగ్రాం నోడల్ అధికారి, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర ఎం.ఈ రమాజ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బుధ వారం ఉల్లాస్ క్యాక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను, అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేసిన వాలంటీర్లుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నోడ అధికారి రమజ్యోతి మాట్లాడారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు మండల అధికారులు కృషి చేయాలని కోరారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది వాలంటీర్లకు ముందుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రచురించబడిన పుస్తకాలు, సరఫరా చేయడం జరుగుతుందని, అందులోని పాఠాలను నిరక్షరాస్యులకు బోదించి ప్రాథమిక అవగాహన పెంచాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఈవోపిఆర్‌డి ఎల .గోపాలరావు, మండల వలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సిసిలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ప్రత్యేక నిఘా : ఎస్పీ ఎస్.వి మాధవరెడ్డి



పాచిపెంట, నవంబరు 13 ప్రభాతవార్త

సరిహద్దు ప్రాంతాలలో అంతరాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా రౌండ్ క్లాక్ ఏర్పాటు చేసినట్లు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. పాచిపెంట మండలం పోలీస్టేషన్‌లో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ మత్తు పదార్థాలను కనిపెట్టేందుకు మ్యాక్‌డాగ్‌కు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సరిహద్దు ప్రాంతాల చెక్‌పోస్టుల వద్ద నిఘా పెట్టినట్లు తెలిపారు. మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు సంకల్ప పొగ్రాం ఏర్పాటు చేసి కాలేజి హాస్టల్ వద్ద అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంకల్పం పొగ్రాంలో మెడికల్ సిబ్బందితో పాటు హాస్టల్లో వార్డెన్‌లతో పాటు కళాశాల ప్రిన్సిపాల్‌తో సంయుక్త ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రైల్వే మార్గాలలో గంజాయి తరలి పోకుండా జాయింట్ ఆపరేషన్ చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి తరలింపుపై ఒడిశా పోలీసుటలతో కూడా మాట్లాడి డ్రోన్స్‌తో సర్వే లైన్స్ నిరన్వహించి మెగాపటిష్టంచ ఏస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలపై నార్కోటెక్ ట్రన్స్‌ఫోర్ట్ ఐజి అకె రవికృష్ణ విశాఖపట్నం రేంజ పరిధిలో మత్తు పదార్థాలపై నిఘా పెట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఫైబర్ నేకు గురైన వారు 193కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని కోరారు. ఈయన వెంట ఎ.ఎస్పీ అంకిత తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే

శృంగవరపుకోట, నవంబరు 13 ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గంలో గిరిజనులు పడుతున్న పలు సమస్యలపై ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి అసెంబ్లీలో గళమెత్తారు. బుదవారం అమరావతిలోని జరుగుతన్న అసెంబ్లీ సమావేశాలలో కోళ్ల మాట్లాడుతూ 2019నుంచి 2024వరకు గత అయిదేళ్ళ వైసిపి ప్రభుత్వ పాలన నిర్లక్ష్యం కారణంగా కొండ ప్రాంతాల్లో ఉన్న గిరిజన కుటుంబాలు సంక్షేమం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. విద్య వైద్య సౌకర్యాలను గిరిజనులు దూరమయా ్యరని డోలిమొతలతో గిరిజనులు నానా ఇబ్బందులు పడుతున్నారని మంచినీటి కోసం మహిళలు చాలా దూరం వెళ్ళాల్సి వస్తుందని గిరిజనాభివృద్ధి కోసం ఉనన సబ్‌ప్లాన్ నిధులను కూడా వైసిపి ్రభుత్వం దారి మళ్లించారని ఇలా పలు సమస్యలను ఆమె గిరిజన శాఖమంత్రి గుమ్మిడి సంద్యారాణి దృష్టికి తీసుకెళ్ళారు. ప్రభుఎత్వం తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.




## శాసనసభ విప్‌గా ఎమ్మెల్యే జగదీశ్వరి

కురుపాం, నవంబరు 13 ప్రభాతవార్త

కురపాం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరికి శాసనసభ విప్‌గా నియమించారు. మొదటిసారి కురుపాం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలుపొందిన తోయక జగదీశ్వరి ఈ పదవి దక్కడం పట్ల పలువురు తమ హర్షం వ్యక్తం చేశారు. కురుపాం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు ఆమెకు పోన్ ద్వారా అభినందనలు తెలిపారు. మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటికీ చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే జగదీశ్వరికి విప్ పదవి అప్పగించడంతో ఆమె మీద ఉన్న నమ్మకమే అని గిరిజన ప్రాంతానికి చెందిన గిరిజన యువతకి ఇవ్వడం పట్ల తెలుగుదేశంపార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## అనుమానస్పదంగా యువకుడు మృతి?



మక్కువ, నవంబరు 13 ప్రభాతవార్త

మండలంలోని లంకెన సాయి (21) మంగళవారం రాత్రి ప్రమాదానికి గురయ్యాడు. మక్కువ నుంచి దుగ్గేరు రోడ్డులో జోడి గడ్డలు సమీపాన మోటారు వెహికల్ ప్రమాదంలో గాయపడినట్లు తెలిసింది. అతనిని పార్వతీపురం ఆసుపత్రికి తరలించగా అక్కడనుంచి విజయనగరం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సాయిమృతి చెందినట్లు తెలిసింది. మృతునిది పాచిపెంట మండలం కొత్తవలస గ్రామం మక్కువ తమ బందువుల వద్ద ఉంటున్నాడు. ఇదిలా ఉండగా సాయి మృతి చెందిన విషయంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మోటారు వెహికల్ ప్రమాదంలో మృతి చెందాడా? లేక ఇంకె విధమైన మిస్టరీ దాగి ఉందోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## చదువుకున్న సమాజంతోనే అభివృద్ధి ఎంపిడిఓ

గజపతినగరం, నవంబరు 13 ప్రభాతవార్త



చదువుకున్న సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని స్థానిక ఎంపిడివో బి.కల్యాణి అన్నారు. బధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వాలంటీర్లకు ఏర్పాటు చేసిన ఉల్సాస్ రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతో వాటిని తద్వారా ఉన్నతంగా ఎదగాలన్నారు. సంపూర్ణ అక్షరాస్యత కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఉల్లాస్ కార్యక్రమం పేరిట నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎంఈఓలు ఎస్.విమలమ్మ, సాయి చక్రదర్, డిఎల్డిఓ కిరణ్, వెలుగు ఏపిఎం అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రభుత్వం విఫలం

దత్తిరాజేరు, నవంబరు 13 ప్రభాతవార్త :



ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎంపిపి సింహద్రప్పల నాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. మండల కేంద్రంలో ఒక ప్రైవేటు షాపులలోని బుధవారం సాయంత్రం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యను విమర్శించే హక్కు స్థాయి కూటమికి లేదని బొత్స అంటే జిల్లాలో మంచి పేరున్న నాయకులని అటువంటి నాయకులు విమర్శించే ముందు నీస్థాయి ఏటో తెలుసుకుని మాట్లాడాలని ఏ ప్రభుత్వంలో అవినీతి జరిగిందో నీకు తెలియదా అని సవాల్ విసిరారు. చిన్న ఉద్యోగాల నుంచి పెద్ద ఉద్యోగాల వరకు లంచాలు తీసుకుంటున్న ప్రభుత్వం తెలుగదేశం ప్రభుత్వమం కాదా అని ఆద్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఈ కార్యరకమంలో మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అద్యక్షుడు కృష్ణార్జున, సర్పంచ్ రంభ చంద్రశేఖర్, చుక్క మురళి మహదేవ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పెరిగి పిచ్చిమొక్కలు.. ఇబ్బంది పడుతున్న వాహనదారులు

లక్కవరపుకోట, నవంబరు 13 ప్రభాతవార్త



మండలంలోని ఎల .కోట మేజర్ పంచాయ తీలో గల దర్మ సాగరం చెరువు చెరువు గటు ్ట చుట్టూ పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ గట్టు వాహనాలు తిగిగే ప్రదాన రహదారిని అనుకుని ఉండటంతో రోడ్డు మీద వరకు పిచ్చి మొక్కలు కొమ్మలు పెరిగిపోయి వాహనదారులు ప్రయాణించేటప్పుడు మోహానికి తగులు తుండటం పెద్ద వాహానాలు వెళ్ళి తప్పుడు వాటిని గీసుకుని ఇబ్బంది కఠినంగా ఉండటంతో ఈ దారి గుండా ప్రయాణీంచడం ఈ పిచ్చి మొక్కల కారణంగా అందరికీ అటంకంగా ఉంది అధికారులు స్పందించి ఈ మొక్కలని వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎల్.కోట నుంచి ఖాసాపేట వరకు రోడ్డు పూర్తిగా పాడయి పోయింది. దీనికి తోడు ఈ పిచ్చిమొక్కలు కారణంగా ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయడానికి అందరూ భయపడుతున్నారు.

## ఉల్లాస్ సక్సెస్‌కు వెలుగు మహిళలే కీలకం : వయోజక విద్యాశాఖ ఎడి లక్ష్మి


నెల్లిమర్ల,నవంబరు 13 ప్రభాతవార్త



నిరక్షరాస్యులైన వయోజనులకు అక్షర జ్ఞానం కలిగించే ఉద్దేశంతో రూపొందించిన ఉల్లాస్ కార ్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వెలుగు గ్రామైఖ్య సంఘాల అధ్యక్షురాళ్లు,విఓఎలు, మహిళలు కృషిచేయాలని వయోజన విద్యాశాఖ ఎడి లక్ష్మి అన్నారు.ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి స్తానిక మండల పరిషత్ కార్యక్రమంలో రెండు రోజుల పాటుజరుగునున్న శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీఓ రామకృష్ణరాజు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ ఉల్లాస్ కార్యక్రమంలో మహిళ సేవలను ప్రధానంగా వెలుగు సంఘాల ప్రతినిధులను సేవలను వినియోగించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి మహిళ సహకరించాలని అన్నారు. శత శాతం అక్షరాస్యత సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఎంపీడీఓ రామకృష్ణరాజు మాట్లాడుతూ వెలుగు సంఘాల్లో ఉన్న అక్షరాస్యులైన మహిళలు స్వచ్ఛందంగా బోధనకు ముందుకు రావాలని సూచించారు.సాయంత్రం పూట కనీసం గంట కేటాయిస్తే కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మెటీరియల్ ను త్వరలో అందజేస్తామని, శిక్షణాంశాలపై పట్టు సాధించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిడి గీత,మండల విద్యాశాఖాధికారి 2 ఈపు విజయ్‌కుమార్ వెలుగు ఎపిఎం సురేష్, మండల లిటరసీ ఆర్గనైజర్ తిరుమరెడ్డి శ్రీనివాసరావు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆల్తి జ్యోతి , ఇఓపిఆర్‌డి జి.శంకర్ జగన్నాదం, కార్యాలయ సూపరింటెండెంట్ పప్పు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## జూట్ మిల్లును తక్షణమే తెరిపించాలి : సిఐటియు నాయకుడు రామారావు డిమాండ్

నెల్లిమర్ల,నవంబరు 13 ప్రభాతవార్త



మూత పడిన నెల్లిమర్ల జూట్‌మిల్లును తక్షణమే తెరిపించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని మిల్లు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. బుధవారంఆయన నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు.మిల్లు మూత పడి ఐదు నెలలు గడుస్తున్నా మిల్లును తెరిపించేందుకు అటు పాలకులు గాని, ఇటు అధికారులు గాని చర్యలు చేపట్టిన దాఖలాలు లేవని విమర్శించారు. కార్మికుల ఆకలిమంటలను ఎవరూ పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. తాము జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విశాఖపట ్నం జెసిఎల్ కార్యాలయంలో తమ యూనియన్‌కు, మిల్లు యాజమాన్యానికి చర్చలు ఏర్పాటుచేశారని, ఈ చర్చలకు మిల్లు యాజమాన్యం గైర్హాజరయిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యాన్ని రప్పించే బాధ్యత కార్మిక శాఖ అధికారులదేనని అన్నారు. మిల్లు కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ ను కూడా యాజమాన్యం బకాయి పడిందని ఆయన వివరించారు. మిల్లు సమస్యను కలెక్టర్ సీరియస్‌గా తీసుకోవాలని రామారావు డిమాండ్ చేశారు

## గిరిజన గ్రామాలకు పీడర్ అంబులెన్స్‌లు పునరుద్దరించాలి



విజయనగరం, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి

గత టీడీపీ పాలనలో దూర ప్రాంత గిరిజన గ్రామాలకు కీలకమైన వైద్యసేవలు అందించాలని విజయనగరం జిల్లా ఎమ్మెల్యే అదితిగజపతిరాజు బుధవారం శాసనసభలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పీడర్ అంబులెన్స్‌లు, వైసిపి పాలనలో నిలిపివేశారు. గిరిజనులకు వైద్యం అందుబాటులోకి ఉండేందుకు ఈ ముఖ్యమైన సేవను తిరిగి ప్రారంభించాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## జాతీయ స్థాయి పోటీలకు గిరిజన విద్యార్థులు

సీతంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త



జాతీయ స్థాయి పోటీలకు ఆశ్రమ పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పెద్దమడి బాలికల గురుకుల పాఠశాల నుంచి ఎం.కృపాసింధు ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్ విభాగంలో, పూతికవలస ఆశ్రమ పాఠశాల నుంచి ఎస్.నైమిష షాట్‌ఫుట్ విభాగంలో, సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి ఎస్.నైమిష షాట్ ఫుట్ విభాగంలో, సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి ఎస్.సమిత ట్రిపుల్ జంప్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఐటిడిఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి బుధవారం అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఒక్కొక్కరికి 2వేల రూపాయలు విలువ చేసే షూస్‌ను పీఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానందం తదితరులు పాల్గొన్నారు.

## ఇయర్ ఎండ్ సేల్ ప్రారంభించిన టయోటా కిర్లోస్కర్ మోటార్

టెక్కలి, నవంబర్ 13 ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) దాని ప్రసిద్ధ మోడల్ కార్లు గ్లాన్జా, అర్బన్ క్రూయిజర్ టైసర్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లలో ప్రత్యేకమైన లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ హెడ్ శబరి మనోహర్ తెలిపారు. ఇటీవల విడుదల చేసిన ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌లకు అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టీజీఏ) ప్యాకేజీలను అందించడం ద్వారా వినియోగదారుల కేంద్రీకృత పట్ల టొయోటా యొక్క నిబద్ధతను మరింత ముందుకు తీసుకు వెళ్లిందన్నారు. స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ కాకుండా టొయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ టైసర్ మరియు రూమియన్ (సీఎన్జీ మోడల్‌లు మినహా)లో రూ.1 లక్షపైన ప్రత్యేకమైన ఇయర్ ఎండ్ ఆఫర్‌లను అందిస్తోందన్నారు. ఈ ప్రయోజనాలు 31 డిసెంబర్ 2024 వరకు కొనసాగుతాయన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

కంచిలి, నవంబర్ 13 ప్రభాతవార్త



కంచిలి మండలం జలంత్రకోట కూడలి వద్ద జాతీయ రహదారిపైన మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సోంపేట మండలం పాలవలస పంచాయతీ కుమ్మరిపాడు గ్రామానికి చెందిన కాళ్ల శ్యామసుందర్ (35) అనే వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడు గొల్లపుట్టుగ గ్రామంలో ఉన్న భార్య కన్నవారింతికి వెళ్లి తిరిగి రాత్రి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. మృతుడు వ్యవసాయం చేస్తున్నాడు. మృతునికి భార్య త్రివేణి, ఐదేళ్ల కుమార్తె హన్సిత ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై జి.రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి సోంపేట సిహెచ్‌సిలో పోస్టుమార్టం నిర్వహించారు.

## గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన అమలు కాని కలెక్టర్ ఆదేశాలు

సీతంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త

దోను బాయ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెండో వైద్యాధికారిని నియమించాలని ఈ నెల 28న సీతంపేట ఐటిడిఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో దోనుబాయ్, తాడిఫాయి, పుబ్బడ, కిల్లాడ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో వినతిని అందజేశారు. 20 రోజులు కావస్తున్నా ఇంత వరకు రెండో వైద్యాధికారిని నియమించలేదని సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు. దీని వలన రోగులు ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో సీతంపేట ఆసుపత్రికి వెళ్లవల్సిన పరిస్థితి నెలకొందని సర్పంచ్‌లు స్పష్టం చేశారు. కలెక్టర్ ఆదేశించినప్పటికీ జిల్లా వైద్య అధికారులు స్పందించడం లేదని, ఇప్పటికైనా కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాలని సర్పంచ్‌లు కోరుతున్నారు.

## శరవేగంతో శివాలయం పనులు

ఆముదాలవలస, నవంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని కట్టాచార్యులపేట గ్రామంలో శివాలయం పనులు శరవేగంతో జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన శంకుస్థాపన చేసి రాత్రి పగలు తేడా లేకుండా శరవేగంగా శివాలయం పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు బుధవారం తెలిపారు. ఈ శివాలయాన్ని త్వరగా ప్రజలకు అందుబాటులో తేవడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. గ్రామ కమిటీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సహకారంతో శివాలయాన్ని ఆధునిక అంగుళాలతో తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ శివాలయానికి గ్రామస్తులతో పాటు ప్రజలందరి సహకారంతో ముందుకు పోతున్నట్లు వివరించారు.

## డీవీఈఓ మంజులా వీణకు రాష్ట్రస్థాయి అవార్డు

వీరఘట్టం, నవంబర్ 13 ప్రభాతవార్త




జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి (డివిఈఓ) డి.మంజులా వీణకు విశాఖపట్నంకు చెందిన మదర్ థెరిస్సా సేవా సంస్థ 'గురుబ్రహ్మ' రాష్ట్రస్థాయి అవార్డును ప్రధానోత్సవం చేశారు. ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కె.కృష్ణమూర్తి ద్వారా జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ చేతుల మీదుగా మంగళవారం ఈ అవార్డును అందుకున్నారు. మంజులా వీణ విద్యారంగంలో నూతన ఒరవడులతో ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే కాకుండా కార్పోరేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలను తీర్చిదిద్దడంతో పాటు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానోత్సవం చేసినట్లు కృష్ణమూర్తి ప్రకటించారు. ఈ సందర్భంగా డీవిఈఓ మంజులా వీణ మాట్లాడుతూ తనకు ఈ అవార్డును బహుకరించడం పట్ల తన వృత్తిలో మరింత బాధ్యతను పెంచినట్లు అయ్యిందని ఆమె చెబుతూ మదర్‌థెరిస్సా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ కళాశాలలు మరింత ధీటుగా రాణించడంతో పాటు ఉత్తమ ఫలితాలను సాధించి తమ సత్తాను నిరూపించుకుంటామని ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. మంజులా వీణ విద్యారంగంలో వికసించిన కుసుమంగా పలువురు వ్యాఖ్యానిస్తూ 2022లో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాల్‌గా 2023లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డులను పొందడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనమని వారు కొనియాడారు. ఈమెకు అవార్డు రావడం పట్ల పలువురు విద్యావేత్తలు, అభిమానులు అభినందనలతో ముంచెత్తారు.

## నాటుసారా తయారీపై దృష్టి పెట్టండి

సీతంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త



నాటుసారా తయారీ కేంద్రాలపై దృష్టి సారించాలని పాలకొండ డిఎస్పీ రాంబాబు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలో పని చేస్తున్న సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పోలీస్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏమైనా సంఘటన జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందజేయాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో కేసులు యొక్క వివరాలను ఎస్సై అమ్మనరావును అడిగి తెలుసుకున్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం చేయండి

ఇచ్ఛాపురం, నవంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక శాఖా గ్రంథాలయం ఆవరణలో ఈ నెల 14 నుంచి 26 వరకు నిర్వహించనున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా చెప్పారు. 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, దినపత్రిక పఠన పోటీ, 16న గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ చిత్రలేఖనం పోటీ, 17న విద్యార్థుల భవిష్యత్తుపై సెల్‌ఫోన్ ప్రభావంపై వకృత్వపోటీలు, 18న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రంథాలయ పాత్రపై వ్యాసరచన పోటీ, 19న ఇందిరా జయంతి మహిళా దినోత్సవం, ముగ్గులపోటీ, 20న గ్రంథాలయాల ముగింపు జరుగుతున్నట్లు చెప్పారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

వీరఘట్టం, నవంబర్ 13 ప్రభాతవార్త




మండలంలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఉల్లాస్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో 1430 మంది నిరక్షరాస్యులు ఉన్నట్లు ఐకెపి గుర్తించిందని ఆయన అన్నారు. ఇందుకోసం 143 మంది ఉల్లాస్ వలంటీర్లను నియమించడం కూడా జరిగిందన్నారు. 2030 సంవత్సరం నాటికి ఈ నిరక్షరాస్యులంతా అక్షరాస్యులుగా మారాలని ఆయన సూచించారు. స్వయం సహాయక సంఘాల్లో కొంత మంది సభ్యులు ఉల్లాస్ వలంటీర్లుగా పని చేస్తారని వీరికి ఎటువంటి గౌరవ వేతనం ఉండదని ఆయన అన్నారు. వీరంతా స్వచ్ఛందంగా సేవ చేస్తారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కె.రాము స్వయంశక్తి సంఘాల సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విప్ జగదీశ్వరిని అభినందించిన జనసేన నాయకులు

వీరఘట్టం, నవంబర్ 13 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రభుత్వ విప్‌గా నియమించిన సందర్భంగా బుధవారం జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానితో పాటు జనసేన నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఒక సాధారణ వ్యక్తి ఎంపీటీసీగా రాజకీయ ప్రస్థానం చేసిన జగదీశ్వరి కురుపాం నియోజకవర్గాన్నే శాసించే స్థాయికి ఎదిగారని ఇటువంటి సామాన్య వ్యక్తికి విప్ పదవిని ఇవ్వడం చాలా సంతోషదాయకమని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కొనియాడారు. కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉండి ఇది ప్రజా ప్రభుత్వం అనే విధంగా పాలన సాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం టౌన్ జనసేన ఫైర్ బ్రాండ్ యంగ్ అండ్ డైనమిక్ కర్నేన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

సంతబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయాధికారి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారోత్సవాలను పాఠకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యుత్ ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కృషి

ఇచ్ఛాపురం, నవంబర్ 13 ప్రభాతవార్త




విద్యుత్‌పై ఫిర్యాదుల కోసం సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సిజిఆర్ఎస్ చైర్మన్ రిటైర్డ్ జిల్లా జడ్జి బి.సత్యనారాయణ చెప్పారు. ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ వినియోగదారులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యుత్‌పై ఫిర్యాదులకు 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. గ్రీవెన్స్ సెల్‌లో 11 ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8222 ఫిర్యాదులు రాగా 8100 ఫిర్యాదులు పరిష్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సభ్యులు షేక్ బాబర్, ఇఇ విశ్వేశ్వరరావు, ఏఈ కిల్లి గోవిందరావు, ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి, తదితరులు పాల్గొన్నారు.

## రాజాంలో దొంగ నోట్లు కలకలం

రాజాం, నవంబర్ 13 ప్రభాతవార్త




రాజాం పట్టణంలో నకిలీ కరెన్సీ 500నోట్లు కలవరం రేపుతున్నాయి. ఈ కరెన్సీ నోట్లు ఓ బ్యాంకు నుంచి వచ్చినట్లు స్థానికులు చెప్పుకొస్తున్నారు. ఈ నోట్లపై క్రింద వరుస క్రమంలో ఉండే సీరియల్ నెంబర్‌లో (స్టార్) నక్షత్రపు గుర్తుతో వస్తున్నాయి. అలాగే ఇలాంటి గుర్తులు ఉన్న కరెన్సీ నోట్లు స్థానిక మాధవ్ బజార్, ఇతరత్రా ప్రాంతాల్లో చలామణి అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నకిలీ కరెన్సీ నోట్లు ఈ విధంగా చెలామణి కావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి నకిలీ కరెన్సీ నోట్లుపై పోలీసులు గట్టి నిఘా పెట్టవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## ఏడిఏ రాజ్‌గోపాల్ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది'



కొత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కారిగూడ గిరిజన గ్రామంలో ఏడిఏ రాజగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి త్రినాధరావు మరియు ఏడిఏ భవాని శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఏపీసిఎన్ఎఫ్ డివిజన్ మాస్టర్ ట్రైనర్ సూర్యనారాయణ, ప్రకృతి వ్యవసాయంలో అమలు చేస్తున్న ఏ గ్రేడ్ మోడల్, పొటాష్ నివారణకు జిల్లేడు ద్రావణం, ఘన, ద్రవ పదార్థాలు గురించి జెడిఎ తెలియజేశారు. అలాగే ఏడిఏ రాజగోపాల్ ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత గురించి, రాబోయే కాలంలో ప్రకృతి వ్యవసాయం అవసరం గురించి, పంటల సబ్సిడీపైన ఏవైనా రైతులకు అవసరమైన పనిముట్లు కావాలనుకుంటే ముందుగా మండల వ్యవసాయాధికారి ద్వారా తెలియజేయాలని రైతులకు తెలిపారు. అనంతరం జేడి ఏక పంట వద్దు అంతర పంటలు ముద్దు అని రైతులకు తెలియజేశారు. వీటితో పాటు పంట బీమా పాలసీ గురించి రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి త్రినాధరావు, ఏడిఎ బొడ్డేపల్లి రాజగోపాల్, భవాని శంకర్, కొత్తూరు వ్యవసాయాధికారిణి స్వర్ణలత, ఏహెచ్‌ఓ అయంతి, వైస్ సర్పంచ్‌లు సింహాద్రి, గ్రామపెద్దలు, వరాలయ్య, సింహాచలం, కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## రైతుస్థాయిలో విత్తనోత్పత్తి చేసుకోవాలి




సంతబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త

రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేసుకోవడం సర్వత్రా శ్రేయస్కరమని తద్వారా అధిక దిగుబడులు సాధించుకోవచ్చని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు రైతులకు పిలుపునిచ్చారు. మండలంలోని మలగాం మరియు పాలతలగాం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు ప్రతీ ఏటా వారి వారి కమతాలలో 33 శాతం వరకు తాము సాగు చేస్తున్న రకాల్లో నూతన ధృవీకరించిన విత్తనంతో భర్తీ చేసుకోవాలని ఆ విధంగా ఉత్పత్తి చేసుకున్న విత్తనాన్ని సంగ్రహించుకుని రానున్న పంట కాలంలో వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించుకోవచ్చన్నారు. నాణ్యమైన విత్తన సేకరణలో మెళకువలు ఎలా పాటించాలో వివరించారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు బుచ్చ మురళీకృష్ణ, కొర్రాయి అప్పన్న, ఈగల అప్పన్న, ముద్ద కృష్ణారావు, సనపల నరసింహ, దేపల్ల మోహనరావు, ఇప్పిలి శ్రీనివాసరావు, పిల్లల ప్రసాద్, తోనంగి రవిక, గంగరాపు గడ్డయ్య, కొన్ని లచ్చు, కొన్ని రాజబాబు, కొన్ని వీరస్వామి, పిల్లల మల్లేసు, కర్రి హరిబాబు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు ఐక మోహిని, పూడి శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## హెటిరో క్యాంపస్ ఇంటర్వ్యూలలో 55 మంది కాకినాడ ఆదిత్య డిగ్రీ విద్యార్థులు ఎంపిక



శ్రీకాకుళం, నవంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో గల కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రముఖ ఫార్మా కంపెనీ హెటిరో డ్రగ్స్ క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ విద్యార్థులు 55 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీతో పాటు ఉద్యోగం సాధించే లక్ష్యంతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 5వ సెమిస్టర్‌లో ఉండగానే ప్రముఖ బహుళ జాతి సంస్థ అయిన హెటిరోలో ఉద్యోగం సాధించడం అభినందనీయమని తెలిపారు. వీరికి సంవత్సరానికి 3లక్షల వార్షిక వేతనం లభిస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల సెక్రటరీ సుగుణారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీ మొదట సంవత్సరం నుంచే క్యాంపస్ ఇంటర్వ్యూలకు తగిన శిక్షణ అందిస్తున్నామని, తద్వారా వారు వివిధ కంపెనీల క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపిక కాగలుగుతున్నారని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ జి.జి.వి.సుబ్రహ్మణ్యం, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఆర్.రాజు, అధ్యాపక బృందం ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## కందిసలో అగ్నిప్రమాదం

రేగిడి, నవంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని కందిస గ్రామంలో బుధవారం వేకువజామున అగ్నిప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి చెందిన కర్రీ సంఘం నాయుడుకు చెందిన వెల్డింగ్ షెడ్ బుధవారం వేకువ జామున అగ్నిప్రమాదంలో కాలి బూడిదయ్యింది. ఈ అగ్నిప్రమాదంలో లక్షలు విలువ చేసేఇన వెల్డింగ్‌రాడ్స్, గన్స్, మిషన్లు పలు విలువైన సామాన్లు కాలి బూడిదయ్యాయి. ఈ అగ్ని ప్రమాదం ఏ విధంగా జరిగిందో పూర్తి వివరాలు తెలియ రాలేదు. ఎఎస్సై రాజారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

కంచిలి, నవంబర్ 13 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను ప్రభుత్వ విప్‌గా నియమించిన సందర్భంగా కంచిలి మండలం పెద్దకొజ్జిరియా గ్రామంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ బొడ్డ రాంకుమార్, పాశలా తిరుమలరావు, బొడ్డ హరిబాబు, బొడ్డ పృద్వీబాబు, విజయ్‌కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



14-11pg10.qxd:14-11pg10.qxd 1/1/02 6:09 AM Page 1



## టెన్నిస్ ప్రొఫెషనల్స్ టోర్నీలో..
# బోపన్న, ఎబ్డెన్ ఓటమి



**హైదరాబాద్:** భారత్ సీనియర్ టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న, ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్ ద్వయం అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) ఫైనల్స్‌ను ఓటమితో ఆరంభించింది. ఇటలీలోని టూరినలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ గ్రూప్ దశలో భాగంగా జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో బోపన్న-ఎబ్డెన్ జోడీ 2-6, 3-6తో ఇటలీకి చెందిన సిమోన్ బొలెల్లి-ఆండ్రియా వవసురి చేతిలో పరాభవం ఎదుర్కొంది. మ్యాచ్‌లో ఇండో ఆస్ట్రేలియా జంట చేసిన 2 డబుల్ ఫాల్ట్స్‌కు మూల్యం చెల్లించుకోక తప్ప లేదు. ఈ టోర్నీ తర్వాతి మ్యాచ్‌లో వాళిద్దరూ ఎల్ సాల్వెడర్‌కు చెందిన మార్సెలో అరెవలో- క్రొయెషియాకు చెందిన మేట్ పావిస్‌తో అమీతుమీ తేల్చుకోనున్నారు.

## జపాన్ మాస్టర్స్ నుండి ట్రీసా, గాయత్రి నిష్క్రమణ



**ఢిల్లీ:** కుమామోటో మాస్టర్స్ జపాన్ సూపర్-500 టోర్నీ ప్రారంభ రౌండ్‌లోనే భారత్ జోడీ ఓటమి పాలై తొలిదశలోనే నిష్క్రమించింది. భారత్‌కుచెందిన ట్రీసాజాలీ,గాయత్రి గోపీచంద్‌లను చైనీస్ తైపీ జోడీ యిన్ హుయ్-లిన్ జిహ్ యన్ ఓడించింది. ప్రపంచ నంబర్ 20 భారత్ ద్వయం వరుస గేమ్‌లలో 16-21, 16-21తో 24వ ర్యాంక్‌లో ఉన్న యిన్ హుయ్, జిహ్ యన్ చేతిలో పరాజయం చెందింది. దీంతో కేవలం 36 నిముషాల్లోనూ మ్యాచ్ ముగిసింది. తొలుతభారత్ ద్వయం ఓపెనింగ్ గేమ్‌లో జిహ్ యన్, యిన్ హుయ్‌లను 7-4తో వెనుకంజలో ఉంచింది. ఈ సమయంలో 8-8 సమయం చేసేందుకు పోరాడారు. అయితే చైనీస్ తైపీజోడీ వరుసగా ఆరు పాయింట్లతో పట్టు సాధించి 21-16తో తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండోగేమ్‌లో చైనీస్ తైపీ జోడీ 12-7తో ఐదుపాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. ఐదు వరుస పాయింట్లతో సమం చేసేందుకు భారత్ జంట ట్రీసా జాలీ, గాయత్రీ గోపీచంద్ మరోసారి పోరాడింది. అయితే యిన్ హుయ్, జిహ్ యన్‌లు బలమైన ముగింపును సాధించి మ్యాచ్‌ను ముగించి రెండో రౌండ్‌లో స్థానం సంపాదించింది.



## హోరా హోరీ పోరులో..
# దక్షిణ కొరియాపై భారత్ విజయం
### మహిళా ఛాంపియన్స్‌లో దూసుకుపోతున్న అమ్మాయిలు

**ఢిల్లీ:** ఆసియా మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జట్టు జోరు కనబరుస్తూ దూసుకుపోతోంది. తొలి రౌండ్ లీగ్ మ్యాచ్‌లో మలేషియాను చిత్తుగా ఓడించిన భారత్ జట్టు, రెండో మ్యాచ్‌లో దక్షిణ కొరియాను బోల్తా కొట్టించింది. హోరాహోరీగా సాగిన పోరులో సలీమా టెటె నాయకత్వంలోని భారత్ జట్టు 3-2 గోల్స్ తేడాతో దక్షిణ కొరియాపై గెలుపొందింది. మ్యాచ్ ముగియడానికి 3 నిముషాల ముందు స్ట్రయికర్ దీపిక కుమారి పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మలచడంతో భారత్ ఈ టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయం ఖాతాలో వేసుకుంది. భారత్ జటుటన తరపున దీపికి 20వ, 57వ నిముషాల్లో డబుల్ గోల్స్‌తో మెరవగా, సంగీత కుమారి 3వ నిముషంలో మరో గోల్ చేసింది. కొరియా తరపున యూరీ లీ 34వ నిముషంలో, కెప్టెన్ ఇన్బి చియోన్ 38వ నిముషంలో ఒక్కో గోల్ చొప్పున మొత్తం 2 గోల్స్ చేశారు. ఈ మ్యాచ్ ఆరంభం నుండి పూర్తి ఆధిపత్యం కనపరుస్తూ దూకుడైన ఆటతో ముందుకు సాగిన భారత్, 3వ నిముషంలోనే సంగీత కుమారి ఫీల్డ్ గోల్‌తో ఖాతా తెరిచింది. ఆ తర్వాత రెండో క్వార్టర్‌లో దీపిక మరో ఫీల్డ్ గోల్ చేయడంతో భారత్ 2-0తో సంపూర్ణ ఆధిక్యం కనపర్చింది. అప్పటి వరకూ భారత్ గోల్ పోస్ట్‌పై ఒక్కసారి కూడా దాడి చేయలేకపోయిన దక్షిణ కొరియా ప్లేయర్లు మూడో క్వార్టర్స్‌లో 4 నిముషాల వ్యవధిలో 2 గోల్స్ చేసి స్కోరు సమం చేశారు. ఇక అక్కడ నుండి ఆధిక్యం కోసం ఇరు జట్లు హోరాహోరీగా ప్రయత్నించగా, చివరకు దీపికి గోల్‌తోభారత్ విజయపతాక ఎగురవేసింది. మరోవైపు థాయ్‌లాండ్, జపాన్ మధ్య జరిగిన మ్యాచ్ 1-1తో డ్రా కాగా, చైనా 5-0తో మలేసియాపై విజయం సాధించింది. తమ తదుపరి మ్యాచ్ ఈ నెల14న థాయ్‌లాండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటి వరకూ ఆడిన రెండ మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన భారత్ జట్టు 6 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది.

## గవాస్కర్ ట్రోఫీ కోసం..
# రోహిత్ కెప్టెన్సీపై అందరి లుక్

### ఆస్ట్రేలియాలో గర్జించిన భారత్ కెప్టెన్లు
### అద్భుతమైన సక్సెస్ రేటు ఉన్న టాపర్లు



**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక బోర్డర్ గావస్కర్ ట్రోఫీ కోసం భారత్, ఆస్ట్రేలియా జట్లు సన్నాహాలు ప్రారంభించాయి. ఈ నెల 22న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో తొలి టెస్టు మొదలుకానుంది. ఆసీస్ గడ్డపై టీమిండియా తొలిసారి రోహిత్ శర్మ కెప్టెన్సీలో టెస్టు సిరీస్ ఆడబోతోంది. ఇటీవలే స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో భారత్ సిరీస్ కోల్పోయిన రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా ఘోర పరాభవాన్ని చవిచూసింది. దీంతో ఇప్పుడు ఆస్ట్రేలియాలో రోహిత్ జట్టును ఎలా నడిపిస్తాడనేది సర్వత్రా ఆసక్తికరమైంది. ఇక ఇప్పటి వరకూ ఆస్ట్రేలియా గడ్డపై ఎక్కువ టెస్టు విజయాలు అందుకున్న భారత్ కెప్టెన్ల గురించి చర్చ ప్రారంభమైంది. ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్‌లు ఆడిన టీమిండియా కెప్టెన్లలో ఇంత వరకూ అద్భుతమైన సక్సెస్ రేటు ఉన్న వారు ఎవరనేది చర్చనీయాంశమైంది. వారిని రోహిత్ శర్మ అధిగమిస్తాడా లేదా అన్నదానిపై అందరి దృష్టి పడింది. ఆస్ట్రేలియాలో టీమిండియా కెప్టెన్లలో ఎక్కువ టెస్టు విజయాలను అజింక్య రహానే అందుకున్నాడు. అతడు 4 టెస్టులకే కెప్టెన్‌గా వ్యవహరించిన, విజయాల శాతం 66.67గా ఉంది. అతడి కెప్టెన్సీలో భారత్ ఒక మ్యాచ్ డ్రా చేసుకోగా, 3 విజయాలు అందుకుంది. 2020-21 సిరీస్‌లో రహానే కెప్టెన్సీలో భారత్ చారిత్రాత్మక సిరీస్ విజయాన్ని అందుకుంది. అలాగే స్పిన్ బౌలర్‌గా పాపులర్ అయిన బిషన్ సింగ్ బేడీ ఆస్ట్రేలియాలో 5 టెస్టులకు భారత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతడి కెప్టెన్సీలో భారత్ 2 మ్యాచ్‌లు గెలవగా, 3 మ్యాచ్‌లు ఓడిపోయింది. ఆసీస్ గడ్డపై బిషన్ సింగ్ బేడీ సక్సెస్ రేటు 40 శాతంగా ఉంది. ఇక లెజెండరీ ప్లేయర్ సునీల్ గావస్కర్ ఆస్ట్రేలియాలో 3 టెస్టుల్లో టీమిండియాకు నాయకత్వం వహించాడు. ఇందులో ఒక విజయం, ఒక డ్రా, ఒక ఓటమి ఉన్నాయి. కెప్టెన్‌గా అతడి సెక్సెస్ రేటు 33.33 శాతంగా ఉంది. ఆస్ట్రేలియాలో విరాట్ కోహ్లీ కెప్టెన్సీ ఢీ అంటే ఢీ అనే రీతిలో కొనసాగింది. అయితే దురదృష్టవశాత్తూ కెప్టెన్‌గా విజయాల శాతం 28.57 గా ఉంది. కోహ్లీ ఆస్ట్రేలియాలో అత్యధికంగ మొత్తం 7 టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇందులో 2 విజయాలు, 3 డ్రాలు, 2 ఓటములు ఉన్నాయి. ఇక అగ్రెస్సివ్ కెప్టెన్సీగా గుర్తింపు పొందిన సౌరవ్ గంగూలీ ఆస్ట్రేలియా గడ్డపై 4 టెస్టుల్లో భారత్ జట్టుకు నాయకత్వం వహించాడు. ఇందులో ఒక 1 టెస్టులో విజయం సాధించగా, 2 డ్రాగా ముగిశాయి. మరో 1 టెస్టులో ఓటమి చెందాడు. ఆసీస్‌లో టీమిండియా కెప్టెన్‌గా గంగూలీ సక్సెస్ రేటు 25 శాతంగా ఉంది.



## వరల్డ్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్‌కు 5 పతకాలు

**ఢిల్లీ:** ప్రపంచ యూనివర్సిటీ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షూటర్ భవ్‌తగ్ సింగ్ గిల్ పసిడి పతకంతో మెరిశాడు. పురుషుల స్కీట్ విభాగంలో 21 ఏళ్ల భవ్‌తేగ్ సింగ్ 58 పాయింట్లు స్కోరు చేసి అగ్ర స్థానంలో నిలిచాడు. వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో అదిరే గురితో ఆకట్టుకోగా, సిప్రస్‌కు చెందిన పెట్రోస్ ఎంగ్లెజోడిస్‌కు రజతం, భారత్ షూటర్ అభయ్ సింగ్‌కు కాంస్య పతకాలు లభించాయి. అంతకు ముందుకు క్వాలిఫయింగ్ రౌండ్‌లో 125 పాయింట్లకు గాను 122 పాయింట్లు సాధించిన అభయ్ అగ్రస్థానంలో నిలవగా, 119 పాయింట్లు సాధించి నాలుగో స్థానంతో భవ్‌తేగ్ ఫైనల్‌కు అర్హత సాధించాడు. జూనియర్ స్థాయిలో నిలకడైన ప్రదర్శన కనపరుస్తున్న భవ్‌తేగ్ ఇప్పటి వరకూ అంతర్జాతీయంగా 4 పతకాలు సాధించాడు. దీంతో పాటు భారత్ ఖాతాలో మరో మూడు కాంస్య పతకాలు కూడా చేరాయి. అదేవిధంగా మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో సిమ్రన్ కౌర్ బ్రార్, మహిళల స్కీట్ విభాగంలో యశస్వి రాథోడ్, పురుషుల స్కీట్ ఈవెంట్‌లో అభయ్ సింగ్ షెఖాన్ కాంస్యా గెలుచుకున్నారు. మహిళల స్కీట్‌లో యశస్వి 38 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. ఇటలీకి చెందిన గియాడా లోంఘీ, స్లోవకియాకు చెందిన అడెలా సుపెకోవా వరుసగా స్వర్ణ, రజతాలు దక్కించుకున్నారు. దీని కంటే ముందు క్వాలిఫైయింగ్ ఈవెంట్‌లో యశస్వీ 114 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తుది పోరుకు చేరింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో సిక్రమన్ ప్రీత్ 30 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచి కాంస్యం గెలుచుకుంది. ఈ పోటీల్లో 23 దేశాలకు చెందిన 220 మంది షూటర్లు పాల్గొంటున్నారు.

# నష్టాలను వీడని సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై, నవంబరు 13:** దేశీయ ఈక్విటీ మార్కెట్ సూచీలు (స్టాక్ మార్కెట్) భారీ నష్టాల్లో ముగిశాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలతో గత కొన్ని రోజులుగా పతనమవుతున్న మార్కెట్ సూచీలకు రిటైల్ ద్రవ్యోల్బణం ఆజ్యంపోసింది. అక్టోబర్ నెలలో 14నెలల గరిష్ఠానికి చేరడంతో ఇప్పుడు ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గించకపోవచ్చన్న అంచనాలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీనికితోడు అంతర్జాతీయమార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, రూపాయి జీవనకాల కనిష్ఠానికి చేరడంతో సూచీలు వరుసగా ఐదోరోజు నష్టపోయాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. హెచ్‌డీఎఫ్‌సీ, రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ సూచీల పతనానికి కారణ మయ్యాయి. సెన్సెక్స్ ఓ దశలో 1100 పాయింట్ల మేర పతనమైంది. నిఫ్టీ సైతం 23,600 దిగువకు చేరింది. ఇన్వె స్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.8 లక్షల కోట్లు క్షీణించి రూ.438 లక్షల కోట్ల నుంచి రూ.430 లక్షల కోట్లకు చేరింది. ఇంట్రాడేలో 77,533,30 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి, తర్వాత కాస్త కోలుకుని 984 పాయింట్ల నష్టంతో 77,690.95 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 324 పాయింట్ల నష్టంతో 23,559.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.38గా ఉంది.ఎన్టీపీసీ, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి.టాటా స్టీల్, మహీంద్రాఅండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ప్రధా నంగా నష్టపోయా యి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.30 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2613 డాలర్ల వద్ద ట్రేడయింది. ఆసియా మార్కెట్లు అయిన సియోల్, టోక్యో, హాంకాంగ్ నష్టాల్లో ముగి యగా, షాంఘై లాభాల్లో స్థిరపడింది. యూరోపి యన్ మార్కెట్లు లాభాల్లో మొదల య్యాయి.








## ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపిఒ

**ముంబై, నవంబరు 13:** నేషనల్ థర్మల్ పవర్ కార్పొ రేషన్ (ఎన్‌టిపిసి) లిమిటెడ్ యాజమాన్యంలో ఉన్న ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓకు వచ్చేందుకు సిద్ధమైంది. మార్కెట్ నుంచి రూ.10,000కోట్లు సమీకరించ నుంది. సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 19న ప్రారం భమై 22న ముగుస్తుంది. యాంకర్ ఇన్వె స్టర్లకు నవంబర్ 18నే బిడ్డింగ్ విండో తెరు చుకోనుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా, స్విగ్గీ తర్వాత ఈ ఏడాదిలో రానున్న మూడో అతి పెద్ద ఐపీఓ ఇదే కావడం గమనార్హం. ఐపీఓ ధరల శ్రేణిని రూ.102 రూ.108గా కంపెనీ నిర్ణయించింది. 138 షేర్లను ఒక లాట్గా నిర్ణయించారు. అంటే రిటైల్ మదుపర్లు ఒక్కో లాట్ కొనుగోలుకు రూ.14,904 వెచ్చిం చాల్సి ఉంటుంది. రిటైల్ ఇన్వెస్టర్లు గరిష్ఠంగా 13 లాట్లను కొనుగోలు చేయొచ్చు. ఐపీఓ ద్వారా మొత్తం తాజా షేర్లను జారీ చేయను న్నారు. క్యూఐబీలకు 75శాతం, నాన్ ఇనిస్టి ట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 10 శాతం చొప్పున రిజర్వ్ చేశారు. ఉద్యోగుల కోసం రూ.200 కోట్ల విలువైన షేర్లను రిజర్వ్ చేసింది. అర్హులైన ఉద్యోగులకు రూ.5 డిస్కౌంట్‌తో ఈషేర్లు ఆఫర్‌లు ప్రకటిం చాయి. ఇక రూ.1,000కోట్ల విలువైన షేర్లను షేర్ హోల్డర్ల కోసం కేటాయించింది. 2022 ఏప్రిల్‌లో స్థాపించిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ప్రభుత్వ రంగ సంస్థ. ఐడీబీఐ కేపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




## 7.37 కోట్ల మందికి పిఎఫ్

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ)లో సభ్యత్వం పెరిగింది. ఉద్యోగులకు చందా కట్టే కంపెనీల సంఖ్య 6.5 శాతం మేర పెరిగింది. దీనితో మొత్తం సంఖ్య 7.55 లక్షలకు చేరింది. అలాగే ఉద్యోగుల చేరికలు సైతం 7.5 శాతం పెరిగి ఇపిఎఫ్ఒ మొత్తం సభ్యుల సంఖ్య 7.37 కోట్లకు చేరినట్లు కేంద్ర కార్మిక శాఖ విడుదల చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను ఈ నెల 8న జరిగిన తాత్విక సెంట్రల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 109వ సమావేశం తీసుకున్నట్లు కేంద్ర కార్మిక శాఖ తెలిపింది. పిఎఫ్ఒ కింద చందాలు జమ చేసే సంస్థలు 6.6 శాతం పెరిగి 7.66 లక్షలకు చేరాయి. చందాలు జమ చేసే సభ్యులు 7.6 శాతం పెరిగి 7.37 కోట్లుగా ఉన్నారు. మొత్తం 4.45 కోట్ల క్లెయిమ్‌లకు పరిష్కారం లభించింది. 2022-23లో ఇవి 4.13 కోట్లుగా ఉన్నాయి. కారుణ్య నియామక ముసాయిదా విధానం, 2024ను సైతం ఎగ్జిక్యూటివ్ కమిటీ తీసుకున్న కొత్త కార్మిక శాఖ ప్రకటించింది. ఐటి, మెరుగైన పరిపాలనా, ఆర్థిక సంస్కరణ లపై చర్చించిన ట్లు, వచ్చే కొన్ని నెలల పాటు ప్రతి నెలా సమావేశమైన సంస్కరణల నివేదికను సమీక్షించాలని నిర్ణయించినట్లు తెలిపింది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.